# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఇరవై రెండవ రోజు)

శుక్రవారము, 18 మార్చి, 1994.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న 9313.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చాం.

మిస్టర్ స్పీకర్:- నేను దానిని డిస్ ఎలో చేశాను.... You can say anything after the Question Hour....

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ***

Mr. Speaker:- I have disallowed it ... I am not allowing anything now.. After Zero Hour you can ask for this.. I am not allowing this now.

(అంతరాయం)

It is not good on your part..

*An asterisk before the name indicates confirmation by the Member.

*** Expunged as ordered by the Chair.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ***

Sri K. Vidyadhara Rao:- ***

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ తరువాత - అందరూ మైక్ కావాలంటే - ఇపుడు ఎవ్వరికి నేను ఇవ్వను. అడ్జర్న్‌మెంటు మోషన్ డిస్ అలో చేశాను. I have disallowed it. I will allow it after the Zero Hour.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ***

మిస్టర్ స్పీకర్:- ఆఫ్టర్ జీరో అవర్ అన్నా వినరా? నేను అలో చేయను I am not allowing it..

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:- మైక్ ఇవ్వండి సార్...

శ్రీ కె. రోశయ్య:- ***

మిస్టర్ స్పీకర్:- నేను మైక్ ఇవ్వదలచుకోలేదు. మొన్న ఎవరో అన్నారు ముద్దుకృష్ణమ నాయుడు ఇంటిలో ఏదో ఉంది అంటే నేను నమ్ముతానా?

శ్రీ కె. రోశయ్య:- ***

మిస్టర్ స్పీకర్:- ఏదీ రికార్డులలోకి పోదు.

శ్రీ కె. రోశయ్య:- ఈ రకమైన ఆగడం, సభా కార్యక్రమాలకు భంగం కల్గించడం పద్ధతి కాదు. సభనడిపించాలి, తమరిని నడిపించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- యూ నేమ్ ఇట్. జీరో అవర్ తరువాత తీసుకొందాం అని అన్న తరువాత కూర్చోవాలి.

(అంతరాయం)

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. రోశయ్య:- తమరు నేమ్ చేయమని అనుమతి ఇస్తే-సభా కార్యక్రమాలు సజావుగా జరగడానికి కావలసిన వాతావరణం కల్పించాలి. ఇది మాకు ఉత్సాహం కాదు, సంతోషం కాదు, ప్రతిరోజు సర్దుకొంటున్నాము ఎంతో ఓపికగా ఎలాంటి ఆగడాలు జరుగుతున్నా కూడా ఏరకమైన కార్యక్రమాలు సాగనీయకుండా పోతున్నా కూడా నోరు మూసుకొని కూర్చొంటున్నాము అందువల్ల తమరు సభా కార్యక్రమాలు సాఫీగా సాగడానికి కావలసిన వాతావరణం కల్పించండి, మీరు ఎవరినైతే నేమ్ చేస్తారో నాకు పర్మిషన్ ఇవ్వండి I will move a resolution. There is no alternative left..

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్య గారి నుంచి ఈమాట..

శ్రీ కె. రోశయ్య:- మీరు పెద్దమనిషిగా చెప్పండి, మీరు రైజ్ చేశారు, మీరు కూర్చొన్నారు, మేమంతా మాట్లాడతామంటే ఎట్లా? 20 మంది లేచి క్వశ్చన్ అవర్ బేకప్ చేయకుండా చైర్‌ని పట్టుకొని మైక్ ఇవ్వండి. మైక్ ఇవ్వండి. అంటే ఏమిటి ఈ కేకలండీ.

(ఇంటరప్షన్)

Mr. Speaker:- If you persist on the same demand even after I said that I would allow after Zero Hour, it is not good on your part. నేను జీరో అవర్ తరువాత అడగడానికి అలో చేస్తున్నాను, అని చెప్పినా కూడా మీరు వినక పోతే నేను ఏమీ చేయలేను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారు సీనియర్ మంత్రి మేము అడ్జర్న్‌మెంటు మోషన్ మూవు చేయడం అనేది మాకు హక్కు ఉంది.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- మీరు మూవు చేశారు, మేము మూవ్ చేశామని అడిగారు, వారు జవాబు చెప్పాలి, జీరో అవరు తరువాత రైజ్ చేయమన్నారు మేము మాట్లాడామా మేము అడ్డు రాలేదే, అది పద్ధతి కాకపోయినా నిబంధనలకు అనుగుణంగా లేకపోయినా సభా కార్యక్రమాలు-క్వశ్చన్ అవర్ సాగాలి? అక్కర లేదా? 8.40 నిమిషములు కావస్తున్నది. ఏమిటండీ ఇది. దేర్ ఈజ్ ఎ ప్రొసీజర్. పత్రికలలో వచ్చిన వాటిని ఆధారంగా చేసుకొని ఏ మోషన్ ఇస్తారో ఇవ్వమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, లెజిస్లేటివు అఫైర్ మంత్రి గారు 20 నిమిషాలు అయ్యింది అంటున్నారు 8.39 నిమిషాలే, అయితే ఏమిటండి. విషయం యొక్క

ప్రాముఖ్యతను బట్టి మాకు పదహారవ తేదీ ఉదయానే ఇన్‌ఫర్‌మేషన్ వచ్చింది, ఆ ఇన్‌ఫర్‌మేషన్ కన్‌ఫాం చేసుకోకముందే ఈ ఇస్యూ లేవనెత్తకూడదని ఇంత వరకు లేవ నెత్త లేదు. ఇది జరిగి నాలుగు రోజులౌతున్నా ప్రభుత్వం వారు ఎటువంటి స్టేట్‌మెంటు చేయలేదు అందుకని మేము అడ్జర్న్‌మెంటు మోషన్ ఇవ్వడం జరిగింది.

Mr. Speaker:- I am not allowing... Now I have disallowed it.. I will allow it after Zero Hour..

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

### దేవాలయాలనుండి ఆదాయం

180—

*9313– శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-2):- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో 'ఎ' కేటగిరీ దేవస్థానములు ఎన్ని;

(ఆ) ప్రస్తుతం సదరు దేవస్థానములు ఆర్జిస్తున్న వార్షిక ఆదాయమెంత;

(ఇ) గుంటూరులోని శారదా నికేతన్‌కు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఏదైనా సహాయము అందజేయ బడినదా; అయినచో ఎంత?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీకె. యానాది రెడ్డి):- (అ) 62.

(ఆ) రూ. 20.42 కోట్లు.

(ఇ) 1993–94 సంవత్సరానికి సర్వశ్రేయోనిధి నుండి శారదా నికేతన్ పేరిట ఎటువంటి మొత్తాన్ని మంజూరు చేయలేదు.

శ్రీ సి.హెచ్. జయరాం బాబు:- అధ్యక్షా:- అధ్యక్షా, రాష్ట్రంలో "ఎ" కేటగిరీకి చెందిన దేవాలయాలు 62 వున్నాయని మంత్రివర్యులు తెలిపారు. వాటికి ఇంతవరకూ
8.40 ట్రస్టుబోర్డులు ఏర్పాటు చేశారా? వాటి వివరాలు మంత్రిగారు తెలియజేస్తారా? అలాగే
ఉ. గుంటూరులో వుండే శారదా నికేతన్‌ను పెద్దలు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు స్థాపించారు. గిరిజనోద్ధరణ దాని ముఖ్యోద్దేశం. 1922లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రస్తుతం ఆర్థిక పరమైన యిబ్బందులను ఎదుర్కొంటోంది. మరి అది ప్రభుత్వపరంగా ఏవిధమైన సహాయాన్ని పొందుతోందో వాటి వివరాలను తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. యానాది రెడ్డి:– అధ్యక్షా, 1922లో గుంటూరులో శ్రీశారదా నికేతన్ ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు, ఆయన సతీమణి లక్ష్మీబాయమ్మగార్లచేత స్థాపించబడింది. అందులో సంస్కృత భాషాబోధన, స్త్రీ విద్య, అనాథల పరిరక్షణ, హరిజన, గిరిజన పిల్లల ఉద్ధరణ, నిరుపేదల ఉద్ధరణ కొరకు ప్రాధాన్యత యిచ్చారు. వారి పురోభివృద్ధికి పాటుబడ్డారు. ప్రస్తుతం దాని నిర్వహణాధికారాలు గుంటూరు డిప్యూటీ కమీషనరు కలిగి వున్నారు. చాలా కాలం క్రితం సర్వశ్రేయోనిధినుండి దీనికి సహాయ నిధులు మంజూరు చేయడం జరిగింది. 1976లో నిర్వహణాధికారాలను గుంటూరు డిప్యూటీ కమీషనరుకు యివ్వబడ్డాయి. అయితే ఈ శారదానికేతన్ ఎ.సి.రూఫ్ షెడ్ నిమిత్తం 5 వేల రూపాయలు సర్వశ్రేయోనిధినుండి డబ్బు మంజూరు చేశారు. అయితే సంస్థకు చెందిన పాఠశాలలకొరకు, శాశ్వత భవనాల నిర్మాణాల నిమిత్తం, తదితర అవసరాలకొరకు నిధుల కొరతతో సంస్థ నిర్వహణాధికారులు ఇబ్బందులు పడుతున్నారు. కనుక ఈ పనులు చేపట్టే నిమిత్తం ప్రభుత్వం యితర నిధులను దీనికి మళ్లించవలసిందిగా కోరుతూ డిప్యూటీ కమీషనరు గుంటూరుకు కొన్ని ప్రతిపాదనలు పంపడం జరిగింది. వాటిని వీలైనంత త్వరలో పరిశీలించి సంస్థకు ఆర్థిక సహాయాన్ని చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు:– అధ్యక్షా, తమరు ఒకమారు ఈ సంస్థకు గుంటూరులో సందర్శించారు. కనుక అక్కడి స్థితిగతులు మీకు తెలుసు. కనుక మంత్రి వర్యులు దానికి సహాయం చేయడానికి పరిశీలిస్తాం అంటున్నారు, కానీ అలాకాకుండా తప్పకుండా సహాయం చేస్తామని ఒక హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. యానాది రెడ్డి:– ఆ సంస్థకు సహాయం చేయడమే మా వుద్దేశ్యం. కనుక వీలైనంత త్వరలో దానికి సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ పి. నాగేశ్వర రావు (ఖమ్మం):– అధ్యక్షా, "ఎ" కేటగిరీకి చెందిన దేవస్థానాలు 62 వున్నాయని, వాటి వార్షికాదాయం 20.42 కోట్ల రూపాయలనీ మంత్రిగారు అన్నారు. అయితే ఇందులో తిరుపతిలో వున్న కన్యకాపరమేశ్వరీ దేవాలయానికి చెందిన 30 ఎకరాల ల్యాండు, దాదాపు 6 కోట్ల రూపాయల విలువగలది వుంది. మరి అది ఈ "ఎ" కేటగిరీలోకి వస్తుందా లేదా? అలాగే యడవల్లి సత్రం 3 కోట్ల రూపాయల ప్రాపర్టీ కలిగి వుంది అది కూడా ఈ 62 దేవస్థానాలలోకి వస్తుందా? అలాగే యతిరాజు మఠ్ పేరు 125 ఎకరాల భూమి తిరుపతిలో వుంది, మరి కొన్ని యితర ప్రాంతాలలో కూడా వున్నాయి. అంటే ఈ యతిరాజమఠాలు బొంబాయి తదితర ప్రాంతాలలో వున్నాయి. వాటి పేర కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. మరి అవి కూడా ఈ 62 దేవస్థానాలలో వున్నాయా? అలాగే బుగ్గమఠ్, ఇది తిరుపతి రైల్వేస్టేషను ప్రక్కన వుంది. దానికి కొన్ని కోట్ల రూపాయల విలువగల ఆస్తులున్నాయి. అది కూడా ఈ 62 దేవస్థానాలలో వస్తుందా? అలాగే కపిలేశ్వరాలయం తిరుపతికి సంబంధించింది, లక్ష్మీనారాయణ స్వామి టెంపుల్ మంగళగిరి కూడా గుంటూరు సెంటర్లో కొన్ని కోట్ల రూపాయల విలువైన ఆస్తులు

వున్నాయి. మరి అవి కూడా ఈ 62 దేవస్థానాలలో "ఎ" కేటగిరీకి చెందుతాయా లేదాఅన్నది మంత్రిగారు చెప్పాలి. ఎందుకంటే కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే ఈ దేవస్థానాల ఆస్తులను అమ్మడానికి, దుర్వినియోగం చేయడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే వీటికి సంబంధించిన ఆస్తులపై ఆదాయం 20 కోట్లని మీరు అన్నారు కానీ అది 200 కోట్ల రూపాయలు మేము ప్రూవ్ చేయగలము. దయచేసి ఈ దుర్వినియోగానికి సంబంధించిన విషయాలను గూర్చి మంత్రిగారు సమాధానం చెపితే తరువాత ఉప ప్రశ్న వేస్తాము. ఈ సంస్థలకు చెందిన ఆస్తులను అమ్మే ప్రతిపాదనల టెనెన్సీ యాక్టు ప్రకారం ఉందా లేదా అన్నది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. యానాది రెడ్డి:– నాగేశ్వరరావుగారు విషయాలు చాలా చెప్పారు. వీటి గూర్చిన వివరాలు లిఖిత పూర్వకంగా అడిగి తెలుసుకుని సంస్థల అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తాము. వారు నన్ను యిరుకున పెట్టాలని ప్రయత్నిస్తున్నట్లున్నారు గానీ అలా ఏం కాదు. కావాలంటే ఆ 62 దేవస్థానాల పేర్లు చదవమంటే చదువుతాను. తరువాత ప్రత్యేక ప్రశ్న వేస్తే డీటేల్డ్‌గా సమాధానం చెపుతాను. యడవల్లికి సంబంధించిన ఆస్థుల వివరాలు మాత్రం ఈ 62 దేవస్థానాలలో లేదు.

శ్రీ పి. నాగేశ్వర రావు:– ఈ 62 దేవస్థానాల ఆస్థులపై 20 కోట్ల రూపాయల ఆదాయంగా చెపుతున్నారు. వారు చెప్పింది తప్పు. 200 కోట్ల రూపాయలు. ఈ విషయమై మేము రికార్డులు ప్లేస్ చేస్తాము. టెనెన్సీ యాక్టు ప్రకారం ఆస్థుల అమ్మకం, దుర్వినియోగాన్ని వారు రక్షించవలసి వుంది, కనుక మీముందు వుంచడం జరుగుతోంది. అసలే ఆరు దేవస్థానాలూ 62 దేవస్థానాలలో వున్నాయా లేదా? తరువాత టెనెన్సీ యాక్టు యొక్క ప్రొసీజరు చెప్పండి. మంత్రిగారు ఈ 62 దేవస్థానాల గూర్చిన వివరాలన్నీ స్టడీ చేసి రావాలి. ఈ 6 అందులో వున్నాయా లేదా?

మిస్టర్ స్పీకర్:– నాకు వినిపించింది. మీరు అడిగింది టెంపుల్స్ గూర్చిన ప్రశ్న. అంతేగానీ ప్రాపర్టీ గూర్చి...

శ్రీ పి. నాగేశ్వర రావు:– యాన్యుయల్ ఇన్‌కం గూర్చి ఎంత అన్న వివరాలు చెప్పండి. ఎండోమెంట్ యాక్టు క్రింద ఈ టెంపుల్స్ ఆదాయం వుంటుంది. అది వారికి
3.50 తెలియదా? ఆదాయం 20 కోట్లు అంటున్నారు. కానీ నేను 200 కోట్ల రూపాయలని
ఉ. ప్రూవ్ చేస్తాను. యానాది రెడ్డిగారికి యిబ్బందిగా వుంది. వారికి రోశయ్యగారుగానీ, దుర్వినియోగం గూర్చి పంతం పద్మనాభానికి రోశయ్యగారు సహాయం చేసినట్లుగా, వీరికి కూడా ధర్మారావుగారుగానీ, రోశయ్యగారు గానీ సహాయం చేసినా నాకు అభ్యంతరం లేదు. అసలు ఈ టెంపుల్స్‌కు సంబంధించినవి వున్నాయా లేదా? వివరాలు తెలుపండి. సంస్థలు ఉన్నాయి, వీటినిటెనెన్సీ యక్టు క్రింద అమేస్తారా?

శ్రీ కె· యానాదిరెడ్డి:- అధ్యక్షా! నా రిక్వెస్టు, దీంట్లో శ్రీ రోశయ్యగారి సహాయం, శ్రీ ధర్మారావుగారి సహాయం అక్కరలేదు· కాని దయచేసి మిమ్ములను కోరేది నా దగ్గర 62 టెంపుల్సు ఉన్నాయి· వాటి ఆదాయం చదవమంటే చదువుతాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా! 62 టెంపుల్సులో ఈ 6 టెంపుల్సు ఉన్నాయా లేవా చెప్పమనండి· 62 టెంపుల్సుగురించి చదివితే మాకు అభ్యంతరము లేదు కాని టైము వేస్టు ఈ 6 ఉంటే ఆరు ఉన్నాయని చెప్పమనండి·

శ్రీ కె· యానాదిరెడ్డి:- అధ్యక్షా! ఆరు విషయం పరిశీలించాలి టైముపడుతుంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా! శ్రీ రోశయ్యగారు సమాధానం చెప్పాలి· ఎండోమెంటు మినిష్టర్సు ప్రత్యేకంగా ఉంటున్నారు మన దురదృష్టం· వారికి వారు చెప్పే పరిస్థితిలో లేరు· గౌరవనీయులైన రోశయ్యగారు చెబితే బాగుంటుంది·

శ్రీ కె· యానాదిరెడ్డి:- అధ్యక్షా! గౌరవనీయులైన శాసన సభ్యులను కోరేది ఏమిటంటే నన్ను దేవాదాయ మంత్రిగా అపఖ్యాతిపాలు చేయవద్దు, ఇతర మంత్రుల కన్నా నాకు తెలియదని ఎవరో చెప్పాలని ప్రయత్నం మీకు కోరడం మంచిది కాదు· మీకు కావాలసిన వివరాలు మాత్రం ఇప్పుడు ఇవ్వలేకపోయాను· మీ దగ్గర నేను తీసుకొని 2, 3 రోజులలో ఓపెన్‌గానే జీరో అవర్‌లో సమాధానం చెబుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా! ప్రశ్న ఇవాళ్ళ వచ్చింది· రేపో ఎల్లుండో రాదు·

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా! మంత్రిగారు 2, 3 రోజుల తరువాత పూర్తి వివరాలు ఇస్తామన్నారు· స్పష్టంగా చెబుతున్నారు·

Mr. Speaker:- Alright, it is postponed.

శ్రీ కె· యానాదిరెడ్డి:- అధ్యక్షా! క్వొశ్చన్ పోస్టుపోను చేయమని చెప్పలేదు· 2, 3 రోజులలో సమాధానము పంపిస్తాను·

మిస్టర్ స్పీకర్:- ఎండోమెంట్సు ప్రాపర్టీ కూడా భాగమైన క్వొశ్చన్ అవర్ పోస్టుపోను చేయమన్నారు చేసినాను·

శ్రీ కె· యానాదిరెడ్డి:- అధ్యక్షా ! శ్రీ నాగేశ్వరరావు దగ్గర వివరాలు తీసుకొని సమాధానము వారికి ఇస్తాను·

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా! మంత్రిగారి మీద నమ్మకం ఉంది. సమాధానం ఇస్తారు. ఏమైతే ఎండోమెంట్సు ల్యాండ్సు ఉన్నాయో అవి అన్నీ టెనెన్సీటెనెన్సి క్రింద అమ్మేస్తున్నారు. అర్బన్ ప్రాపర్టీ అతి చౌకగా అమ్ముతున్నారు. భారీ ఎత్తున కుంభకోణాలు జరుగుతున్నాయి. అర్బన్ ఏరియాలో టెనెన్సీ యాక్టు క్రింద ఇవ్వడానికి మీకు గైడులైన్సు ఏమైనా ఉన్నాయా? ప్రాపర్టీ అమ్మితే ఎంత ఆదాయం వచ్చింది. ఈ విధంగా ఉంటే ఎంత ఆదాయం వస్తుంది. లేకపోతే ల్యాండ్సు ఉంటే ఆదాయం వస్తుందా? చాలా ముఖ్యమైన ప్రశ్న ఇది. మీరు దేవుడు ప్రాపర్టీ కాపాడాలని కోరుకొంటున్నాము.

మిస్టర్ స్పీకర్:- 2, 3 రోజులలో సమాచారం ఇస్తామన్నారు కదా? 3 రోజుల తరువాత క్వొశ్చన్ వేసుకొందాము.

శ్రీ కె. యానాదిరెడ్డి:- అధ్యక్షా! సమాచారం ఇస్తాను. ప్రశ్న కాదు.

మిస్టర్ స్పీకర్:- సమాచారం కూడా అంతే,

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా! రాష్ట్రంలో 'ఎ' కేటగిరి దేవస్థానములు ఎన్ని, ప్రస్తుతం ఆ దేవస్థానములు ఆర్జిస్తున్న వార్షిక ఆదాయంమెంత అది క్వొశ్చన్. మరి ప్రాపర్టీస్ చదవడం కాదు హామి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- 2, 3 రోజులు తరువాత సరైన సమాచారం పంపండి. దీనికి సంబంధించి అది మూడు రోజుల తరువాత క్వొశ్చన్ వస్తుంది. Postponed..

## నెల్లూరు జిల్లాలో వికలాంగులకు పింఛనులు

181—

*9293- శ్రీ డి. చినమల్లయ్య:- స్త్రీ సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లాలో వికలాంగులకు గత ఒక సంవత్సరం నుంచి పింఛనులు చెల్లించబడని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణము లేవి; జాప్యానికి బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమి?

మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం. వరలక్ష్మి):-(అ) కాదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. చినమలయ్య:– నెల్లూరు జిల్లాలో ప్రత్యేకంగా మహిళాభ్యుదయం శిశు సంక్షేమశాఖ మంత్రిగారికి ఈ కార్యక్రమం మీద ఒక అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. అయితే క్వొశ్చన్ వచ్చినందువల్ల సమాచారం లేదు. ఇది అనేక జిల్లాలో ఉంది. అనేక జిల్లాలో కూడా వికలాంగులకు, విధవరాండ్రకు, వృద్యాప్యం పెనషన్లు ఇవి అన్ని కలిపి 3 నెలలు అయినా 6 నెలలు అయినా పెన్షన్ అందడంలేదు. త్వరగా అటువంటి పెన్షన్ అందించడం కొరకు ఏర్పాటు చేయమని కోరుతున్నాను. దీని మీద ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకొంటుంది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎం. వరలక్ష్మి:– అధ్యక్షా! గౌరవనీయులైన సభ్యులకు నేను మనవిచేసేది అలాంటిది వారు నా దృష్టికి తీసుకొస్తే స్వయంగా తప్పకుండా చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– అధ్యక్షా! వికలాంగులకు పెన్షన్ రావడంలేదు. మీరు ఎన్ని అప్లికేషన్సు శాంక్షన్ చేశారు. ఈ సంవత్సరం ఎంత బడ్జెట్టు కేటాయించారు.

ఎం. వరలక్ష్మి:– అధ్యక్షా! వికలాంగులకు పెన్షన్ సంబంధించిన సమస్య కాదు. వికలాంగులకు నిరుద్యోగ భృతి నెలకు 50 రూపాయలు చొప్పున వారికి అందచేయడం జరుగుతుంది. వికలాంగులకు పెన్షన్ సమస్య కాదు.

## ఎ.పి. కార్మిక సంక్షేమ మండలి

182–

*9377– సర్వశ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి (నాక్రికల్), పి. రామయ్య (నిడుమోలు), డి. రాజగోపాల్:– కార్మిక,. ఉపాధి కల్పనశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ చట్టంలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి ఏర్పాటు చేయబడి, పని చేయుచున్నదా;

(ఆ) అయినచో, సదరు మండలి ద్వారా ఇప్పటి వరకు ప్రయోజనం పొందిన పనివారు ఎందరు;

(ఇ) పైన పేర్కొన్న ప్రయోజనాలను పొందుటకు లారీ పనివారు అర్హులేనా;

(ఈ) లేనిచో, లారీ పనివారికి కూడా సదరు ప్రయోజనాలను విస్తరింప చేయడానికి తీసుకోదలచిన చర్య లేమి?

కార్మిక, ఉపాధికల్పనశాఖ మాత్యులు (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:-అ) అవునండీ.

(ఆ) 31.1.94 తేదీ నాటికి ఈ మండలి ద్వారా 6,600 మంది కార్మికులు లబ్ధిపొందారు.

(ఇ) పై ప్రయోజనాలు పొందడానికి లారీ కార్మికులు కూడా అర్హులేనండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా! నేను అడిగిన ప్రశ్న ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలిని ఏర్పాటుచేశారా అంటే అవునండీ అన్నారు. 6,600 మంది కార్మికులు లబ్ధిపొందారు అన్నారు. లారీ కార్మికులను మినహాయించడం జరిగింది. ఎందువల్ల మినహాయించడం జరిగింది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, లారీ కార్మికులను మినహాయించామని చెప్పలేదు. వారి సంక్షేమము కూడా చూడడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, సంక్షేమ మండలిని నియమించడంలో ఆలస్యము జరిగిపోయింది. 6,600 మంది లబ్ధిపొందారని చెబుతున్నారు. మిగతా కేటగిరీసుకు కూడా ప్రయోజనం చేకూర్చడానికి నివేదిక సమర్పించారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నివేదిక ఏమీ లేదండి. అప్లికేషన్స్ మండలికి వస్తాయి. మండలి అప్లికేషన్స్ పరిశీలించి వారికి కావలసినటువంటి ఫెసిలిటీస్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎన్ని అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి. ఎన్ని పరిశీలించారు అద్నైనా చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లకు పెన్షన్ను అవి ఇవ్వడం జరుగుతుంది.

9.00 ఉ. శ్రీ జి. వెంకటేశ్వరరావు:- కార్మిక సంక్షేమ మండలిలో గతంలో కార్మిక ప్రతినిధులు ఎవర్నైనా వున్నారా? కార్మిక ప్రతినిధులు ఉంటే వారెవరు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- బోర్డు యాక్టు ప్రకారం కార్మిక రిప్రజంటేటివ్స్ ఐదుగురు, ఎంప్లాయర్సు రిప్రజంటేటివ్స్ ఐదుగురు ఉంటారు·

శ్రీ డి· రాజగోపాల్:- ఈ కార్మిక సంక్షేమ మండలిని ఏ సంవత్సరంలో ప్రారంభించారు? ఎలక్ట్రిసిటీ బోర్డులో రెగ్యులర్ వర్కర్సుకు ఈ వెల్ఫేర్ ఫండు నుంచి ఇస్తున్నారు, నాన్‌రెగ్యులర్ వర్కర్సుకు ఇవ్వడం లేదు· అది వాస్తవమేనా? మహానగర్ పత్రికకు ఈ మండలినుంచి 50 వేల రూపాయలు ఇచ్చినట్లు మాకు తెలిసింది· అసలు దాని యాక్టివిటీసు ఏమిటి? 50 వేల రూపాయలకు అది అర్హత కలిగి ఉందా? రాష్ట్ర మొత్తం మీద ఈ మండలికి ఎంతమంది అర్హులైన కార్మికులు ఉన్నారు అని మీరు అంచనా వేయించారా? వేయకపోతే ఎప్పటిలోగా అంచనా వేయించి మొత్తం అందరికి ఇస్తారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఈ మండలి 1988లో స్థాపించబడింది· కాని 1990-91 నుంచి పని చేయడం ప్రారంభించింది·

**APPOINTMENT OF CRIME INSPECTORS**

183--

*9165-Q.- Sri C. Narsi Reddy (Makthal):- Will the MINISTER FOR HOME be pleased to state:

(a) whether it is a fact that seperate Crime Inspectors are not posted in Hyderabad Police Stations as was done in Metropolitan Cities in India like Madras, Calcutta, Delhi, Bangalore and Bombay; and

(b) if so, the measures taken to post them?

Minister for Home (Sri A. Dharma Rao):-(a) No Sir.

b) In the City Police, there is Detective Department (Central Crime Station) exclusively to deal with Crimes with the strength of Dy. Commissioner of Police (1), Additional Dy. Commissioner of Police (1), Assistant Commissioners of Police (7), Inspectors (17), Sub-Inspectors (47), Head Constables (60), and Police Constables (104) and supervised by a Joint Commissioner of Police.

41

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ వ్యవస్థ కేంద్రీకృతం అయినందువల్ల సామాన్య జనానికి అందుబాటులో లేదు. అందువల్ల ఇది సరిగా పని చేయడం లేదనే భావం కూడా ఉంది. ఇప్పుడు బొంబేలో కాని, మద్రాసులో కాని, కలకత్తాలో కాని, క్రైయిం ఇనస్పెక్టర్లు అనేవారు ఏ పోలీసు స్టేషనుకు సంబంధించినవారు ఆ పోలీసు స్టేషనులో ఉండటంవల్ల అక్కడికక్కడ ఆ క్రైయిం రిజిస్టరు అవుతుంది. దానికి డిటెక్షను కూడా అక్కడికక్కడ జరిగే అవకాశం ఉంది. ఇది ఒకేచోట ఉండటంవల్ల చాలా ఇబ్బందికరంగా ఉంది. అందుచేత వేరే మెట్రోపాలిటన్ సిటీలలో ఉండే వ్యవస్థను పాటించడానికి ఆలోచిస్తారా? కేంద్రీకృత పోలీసు వ్యవస్థలో ఈ సంవత్సరం ఎన్ని క్రైయిం కేసులు రిజిస్టరు చేసారు? అందులో ఎన్ని డిటెక్టు అయినాయి?

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, తక్కిన మెట్రోపాలిటన్ సిటీస్‌లో ఇవి వేరేవేరే స్టేషన్సులాగ పెట్టారు, ఇక్కడ కేంద్రీకృతం అయానాయి అనేది కరెక్టు కాదు. మద్రాసు మరియు బొంబేలలో తప్ప బెంగులూరు, కలకత్తా, ఢిల్లీ - వీటన్నింటిలో మన ఈ సిస్టమే ఉంది. ఈ సిస్టంలో కూడా కేంద్రీకృతం ఏమీ లేదు. సెంట్రల్ క్రైయిం స్టేషను ఒకటి ఉంటుంది. దానిలో ఎక్కువ స్ట్రెంగ్తు అట్టిపెట్టి హయ్యర్ ఆఫీషియల్సును అట్టిపెడతాము. అదేసమయంలో సిటీలో ఉన్నటువంటి 70 పోలీసు స్టేషన్సులో కూడా ప్రతి పోలీసు స్టేషనలో ఒక డిటెక్టివ్ సబ్‌ఇనస్పెక్టరు వారితోబాటు ఎటాచ్ అయి ఉంటారు. చిన్నచిన్న క్రైయిమ్సు వారు చూస్తారు. లక్ష రూపాయలకు మించిన ప్రోపర్టీ కేసులు ఉంటే సెంట్రల్ స్టేషనుకు రేఫర్ చేస్తారు జనరరల్‌గా. ఈ సిస్టం ఎక్కువ ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నదని భావిస్తాను. అయినా మద్రాసు సిస్టం కూడా ఎగ్జామిన్ చేస్తాము. మద్రాస్ మరియు బాంబేలో వేరువేరు టైప్స్ ఉన్నాయి. We are following the pattern of other cities and we are feeling that it is yielding good results. క్రైయిం గురించి అడిగారు. 1993లో ప్రోపర్టీకి సంబంధించి 8426 కేసులు జరిగాయి. దానిలో ప్రోపర్టీ లాస్ అయినది 1,16,51,880 రూపాయలు. అందులో రికవరీ అయినది 56 43,430 రూపాయలు. అంటే 48.43% రికవరీ అయింది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఎన్ని క్రైయిమ్సు రిజిస్టరు అయినాయి, అందులో ఎన్ని డిటెక్టు అయినాయి అనేదానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, 8426 క్రైయిమ్సు రిజిస్టరు అయినాయని చెప్పాను. అందులో డిటెక్టు అయినవి కరెక్టు నంబరు లేదు నా దగ్గర.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఆ ఇన్ఫర్మేషను పాస్ ఆన్ చేయండి.

శ్రీ ఎ. ధర్మారావు:- డిటెక్టు అయిన కేసులు 60%, ప్రోపర్టీ రికవరీ అయినది 48.43%.

శ్రీ కె· విద్యాధర రావు (చింతలపూడి):- శ్రీ నర్సిరెడ్డిగారు క్వశ్చన్‌లో అడిగితే - క్రైయిం ఇనస్పెక్టర్సును పోస్టు చేస్తారా అంటే లేదు డిటెక్టివ్ సబ్‌ఇనస్పెక్టర్సు ఉన్నారని మంత్రి గారు చెబుతున్నారు· This is only to increase the morale of the police staff. మద్రాసులో కాని, బొంబేలో కాని, ఢిల్లీలో కాని, ప్రతి స్టేషనుకు It is a regular Station House Officer attending to that. మనకు ఉంది· అదేవిధంగా క్రైయింకు At present we have got S.Is. దానిని ఇనస్పెక్టరు క్యాడరు అని పిలిచినంతమాత్రాన ఫైనాన్షియల్ బర్డెన్ అంతగా ఉండదు· But you are giving scope for promotions, an incentive to the officers to discharge their duties to the best of their ability. అది ప్రభుత్వం యోచన చేస్తుందా? మద్రాసు, బొంబే, కలకత్తా లాగ ఇక్కడ కూడా ఇనస్పెక్టరు క్యాడరుకు వారి డిజిగ్నేషను అప్‌గ్రేడ్ చేసి ఆ అవకాశం కలుగజేయడానికి ప్రభుత్వం యోచన చేస్తుందా? I have already written a letter to the D.G.P. and I think copies were also marked to you.

Sri A. Dharma Rao:- Yes, Yes.. It is there. అధ్యక్షా, మనం సెంట్రల్ స్టేషనులో హెవీ ఎస్టాబ్లిష్‌మెంటు పెట్టాము· సిట్ అని చెప్పి కొన్ని ప్రత్యేకమైన ఇన్వెస్టిగేషన్సు చేయడానికి ఏర్పాటు చేసాము· అలాగే టాస్క్‌ఫోర్సు అని హెవీ ఎక్విప్‌మెంట్ కూడా సెంట్రల్ స్టేషనులో ఉంది· అదిగాక ప్రతి స్టేషనులో ఇనస్పెక్టర్సు గ్రేడ్‌కు పెంచాలని అంటే మొత్తం మీద ఎస్టాబ్లిష్‌మెంటు పెరుగుతుంది, కాస్టు కూడా పెరుగుతుంది· ఏమైనా వారి సలహాను పరిశీలిస్తాము·

Sri K. Vidyadhara Rao:- It will be an incentive to the police. It is already existing in all the metropolitan cities. అంతకన్నా ఏమీ లేదు· హైదరాబాద్ సిటీని మెగాసిటీగా రూపు మార్చుటకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు· మెగాసిటీ క్రింద గుర్తింపు వచ్చింది· We are getting assistance. పోలీసు ఫోర్సు కూడా పెంచితే క్రైయిం డిటెక్షనుకు ఉపయోగపడుతుంది· అది పరిశీలన చేస్తామని అన్నారు, సంతోషం· దానిని పరిశీలించడమే కాకుండా దానికి రూపం కూడా ఇస్తారని ఆశిస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, అదిలాబాద్‌లో ఒక మహిళను సబ్‌ఇనస్పెక్టరు అన్యాయంగా కొట్టాడనేదానిమీద అతనిని ముఖ్యమంత్రిగారు సస్పెండు చేసినట్లు వార్తలలో చూసాము· మీద్వారా ముఖ్యమంత్రిగారికి ఈ విషయంలో అభినందనములు తెలియజేస్తున్నాను·

మిస్టరు స్పీకరు:- అది ఏ ప్రశ్నలో ఉంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగర రావు:- అధ్యక్షా, ఇందులోనే, ముఖ్యమంత్రి గారికి అభినందనములు తెలియజేసే అంశాన్ని కూడా డిస్టర్బ్ చేస్తే ఎలాగ?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి:- నోటీసు ఇవ్వలేదు కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అభివందనములు తెలియజేయడానికి నోటీసు ఎందుకు సార్.

(నవ్వులు)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అభివందనములు అని మొదలుపెట్టి మళ్ళీ ఎక్కడికి వెళతాడో తెలుసు. మీ అభివందనలు వద్దు, అభిసంశలు వద్దు - మాకు రెండూ సమానమే, రెండూ వద్దు అని చెబుతున్నాము.

(నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, క్రయిమ్స్‌కు స్పెషల్ ఇనస్పెక్టర్సు అనే అంశం వచ్చినప్పుడు - రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాలవారీగా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటికి ప్రత్యేకమైన విభాగాలు లేకపోతే పోలీసు పోస్టుల నియామకాలు చేయాలనే ఆలోచన ఉండేది. ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా కాలినగాయాలతో హాస్పిటల్సులో ఎడ్మిట్ అయ్యే స్త్రీల సంఖ్య వేలకు పెరుగుతున్నాయి. క్రయిమ్స్ రిజిస్టరు కావడం లేదు, ఇన్వెస్టిగేషను కావడం లేదు. కనుక ప్రత్యేకంగా మహిళలపై జరిగే అత్యాచారాలను అరికట్టడం కోసం ఇన్‌టెలిజెన్సు సబ్‌ఇనస్పెక్టర్సును కాని ఇంకొక విధంగా జిల్లాలవారీగా విభాగాలను కాని, ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

శ్రీ ఎ. ధర్మారావు:- ఈ ప్రశ్న ట్విన్ సిటీస్‌కు సంబంధించింది, క్రయింకు
9.10 సంబంధించింది. ఈ ట్విన్ సిటీస్‌లో ఉమెన్ ప్రొటెక్షను సెల్ ఉండటమే కాకుండా
ఉ. ఎక్స్‌క్లూజివ్‌గా ఒక ఉమెన్ పోలీసు స్టేషను కూడా ఇక్కడ ఉంది. ట్విన్ సిటీస్‌కు సంబంధించి వుమెన్స్ వెల్‌ఫేర్ ప్రొటెక్షన్ సెల్ వుండడమే కాకుండా, ఎక్స్‌క్లూజివ్‌లీ ప్రత్యేకంగా ఒక వుమెన్ ప్రొటెక్షన్ పోలీసు స్టేషన్ కూడా వుంది. జిల్లాలకు సంబంధించిన సోషల్ అడ్వయిజరీ బోర్డు వారు ఒక ఏజెన్సీని ఏర్పాటు చేశారు. పోలీసుకు అసిస్టెన్స్ ఇవ్వడానికి. వుమెన్‌కు సంబంధించిన అఫెన్సెస్ ఎక్కడయినా జరిగితే వారి అసిస్టెన్స్ కూడా తీసుకోవడం జరుగుతుంది, డీల్ చేయడం జరుగుతుంది. పోలీసులుగా లేడీస్‌ను కూడా రిక్రూట్ చేయడం జరుగుచున్నది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- పెట్టుబడిదారీ ఆర్థిక విధానము అభివృద్ధి ఫలితంగా నేరాలు కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా, గ్రామ స్థాయిలో కూడా తీవ్ర స్థాయిలో జరుగుచున్నాయి. ఇది ప్రభుత్వ దృష్టిలో వుందా? క్రైమ్ ప్రివెన్షన్ గురించి గానీ, దాని డిటెన్షన్ విషయంలో గానీ, పనిష్‌మెంట్ విషయంలో గానీ ప్రజలతో నిత్య సంబంధాలు - పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు వున్నప్పుడే ఏదయినా సాఫల్య

చేయటానికి సులువవుతుంది· ఒక లయాజన్‌ఆఫీసరుగా ప్రతి పోలీసు స్టేషన్‌కు, ఏరియాకు వుంచి, ప్రజల యొక్క హక్కుల గురించి, బాధ్యతల గురించి, వారి కష్టసుఖాలలో పాలుపంచుకొనే విధంగా ఎప్రోచ్‌మెంట్ ఇచ్చే ఒక ఏజెన్సీని ఏర్పాటు చేస్తారా? ముఖ్య మంత్రి గారు వున్నారు· వెంటనే ఇవ్వండని నేను కోరడం లేదు· చాలా తీవ్రంగా ఆలోచన చేయవలసిన విషయం ఇది· దీనిపై మీరు ఏవిధంగా స్పందిస్తారు?

శ్రీ ఏ· ధర్మారావు:- మనది వెల్‌ఫేర్ స్టేట్‌గా దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ రిలేషన్‌లో కార్డియల్‌గా మెయింటెయిన్ చేయాలని, కర్టిసియస్‌గా డీల్ చేయాలనేది పోలీసు ఆఫీసర్లకు ట్రయినింగులో అది ఒక భాగమే· చాలా వివరంగా సుదీరంగా ట్రయినింగ్ ఇవ్వడం జరుగుచున్నది· అంతేకానీ, వేరే ఏజెన్సీ విషయం గురించి ఏమీ లేదు·

శ్రీ ఎం· ఓంకార్:- పోలీసుకు వెల్‌ఫేర్ విషయంలో ట్రయినింగ్ ఇస్తున్న మాట వాస్తవమే· కానీ ···

శ్రీ ఏ· ధర్మారావు:- మనది వెల్‌ఫేర్ స్టేట్‌గా దృష్టిలో పెట్టుకొని పోలీసులు కార్డియల్ రిలేషన్ మెయింటెయిన్ చేయాలని, కర్టిసియస్‌గా బిహేవ్ చేయాలనేది వారి ట్రయినింగ్‌లో మేజర్ పార్టు, ముఖ్యమైన భాగము అది·

శ్రీ ఎం· ఓంకార్:- గౌరవనీయ ముఖ్య మంత్రి గారు దయచేసి వినండి· మనది వెల్‌ఫేర్ స్టేట్ వెల్‌ఫేర్ స్కీముల గురించి గానీ, స్టేట్ లక్ష్యముగురించి గాని, పోలీసు ఆఫీసర్లకు చెబుతున్న మాట వాస్తవమే· కానీ మన పోలీసు వ్యవస్థ ఎలా తయారయిందంటే, ప్రజా భక్షక వ్యవస్థగా తయారైంది, రక్షక వ్యవస్థగా కాకుండా, ప్రభుత్వము చేస్తున్న మిగిలిన కార్యక్రమాలు ఒక ఎత్తు అవుతున్నవి· వందలు కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి వెల్‌ఫేర్ స్కీములు ప్రభుత్వము అమలు పెట్టినా, పోలీసుల ఒక లాఠీ దెబ్బతో హరహరా అయిపోతున్నది· కనుక, ప్రజలకు, పోలీసులకు మధ్య సఖ్యత అత్యంత కీలకమైన విషయం· అది సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు గాని, ఎస్·ఐ·లు గానీ ఆ లెవెల్‌లో వారు చేయలేరు·

మిస్టర్ స్పీకర్:- సెపరేట్ క్వశ్చన్ వేయండి·

శ్రీ ఎం· ఓంకార్:- ప్రివెన్షన్, క్రయిమ్, డిటెన్షన్‌కు సంబంధించింది అధ్యక్షా, ప్రజలకు వారి భూముల విషయంలో వారికున్న హక్కుల గురించి, వారి కూలీల గురించి, పౌరసత్వం విషయంలో హక్కుల గురించి అదేవిధంగా వారి బాధ్యతల గురించి ప్రజలకు తెలియజేయడం అవసరం· లేకపోతే పోలీసు స్టేషన్‌కు తీసుకొని వచ్చిహెరాస్‌మెంట్ చేయడం లాంటిది లేకుండా చేయటానికి ఒక పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు వంటి వారిని పెట్టడం చాలా కీలకమైన విషయం· ముఖ్యమంత్రిగారు దీన్ని విని ఏమైనా చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను· ముఖ్యమంత్రిగారూ· ఇది చాలా కీలకమైన విషయం· ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను· ముఖ్యమంత్రిగారు చాలా కీలకమైన పాలసీ నిర్ణయం పైన తమరు స్పందిస్తే మాకు కాస్త ఆశ వుంటుంది·

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– ఒక నాటి విషయం కాదు. పోలీసు ఆధునీకరణ, ఇది ఒక భాగమే. మీరు చెప్పిన సలహాప్పై చర్యలు తీసుకోవలెనో ఆలోచిస్తాను.

## జాతీయ సేవా కార్యక్రమం క్రింద నిధుల వినియోగం

184—

*9446— సర్వశ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు, ఆర్. రవీంద్రనాథ రెడ్డి (అలంపూర్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట్), ఏ. నరేంద్ర (హిమాయత్‌నగర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలలో జాతీయ సేవా పథకం కార్యక్రమాలకోసం కేటాయించిన కేంద్ర నిధులను రాష్ట్రప్రభుత్వం వినియోగించుటలేదను విషయం వాస్తవమేనా;

(ఆ) లేనిచో, గత మూడు ఆర్థిక సంవత్సరాలలో రాష్ట్రంలో జాతీయ సేవా పథకం కార్యక్రమాల క్రింద బట్వాడాచేసి, వినియోగించిన నిధుల పరిమాణమెంత;

(ఇ) ప్రస్తుతం, రాష్ట్రంలో రెగ్యులర్ జాతీయ సేవా పథకానికిగాను, సదరు పథకం క్రింద ప్రత్యేక క్యాంపింగు కార్యక్రమాలకుగాను ఒక్కొక్క స్వయం సేవకునకు సంవత్సరానికి కేటాయింప బడుతున్న మొత్తమెంత, వాస్తవంగా వెచ్చించుచున్న మొత్తమెంత?

ముఖ్యమంత్రి తరపున, విద్యాశాఖ మంత్రి (డా. పి.వి. రంగారావు):– (అ) కాదండీ.

(ఆ) గతమూడు ఆర్థిక సంత్సరాలలో రాష్ట్రంలో జాతీయ సేవా కార్యక్రమాల క్రింద పంపిణీచేసి, వినియోగించిన నిధుల మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:–

| వరుస సంఖ్య | ఆర్థిక సంవత్సరం | పంపిణీచేసిన మొత్తం | వినియోగించిన మొత్తం |
|---|---|---|---|
| 1. | 1990–91 | రూ. 43,20,000/– | రూ. 43,20,000/– |
| 2. | 1991–92 | రూ. 43,20,000/– | 43,20,000/– |
| 3. | 1992–93 | రూ. 93,20,000/– | వినియోగ ధృవపత్రాలు ఇంతవరకు అందలేదు. |

(ఇ) రెగ్యులరు జాతీయ సేవా పథకం క్రింద ఒక్కొక్క వాలంటీరుకు, ఏడాదికి రూ· 120 లను, స్పెషల్ క్యాంపింగ్ కార్యక్రమాల క్రింద ఒక్కొక్క క్యాంపరుకు ఏడాదికి రూ· 200 లను ప్రస్తుతం ఖర్చు చేస్తున్నారు·

శ్రీ సి.హెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారి సమాధానములో 'బి' లో ఐటం, 3 లో 92–93లో 93 లక్షల 20 వేలకు ఖర్చులకు సంబంధించిన రశీదులు అందలేదని ఒక వైపు అన్నారు· 'బి' లో ఒప్పుకుంటూనే 'ఎ' లో నిధులను రాష్ట్ర ప్రభుత్వము ఉపయోగించడం లేదా అని అంటే కాదని సమాధానము ఇచ్చారు· సత్యానికి ఈ సమాధానము బహు దూరం కాదా? ఇది మంత్రి గారికి మొదటి ఉప ప్రశ్న· నేషనల్ సర్వీసు స్కీము క్రింద రాష్ట్రములో కేంద్ర, రాష్ట్ర వాటా 7:5 గా ఖర్చు చేస్తున్న మాట వాస్తవమేనా? రెగులర్ ఎన్·ఎస్·ఎస్ స్కీము స్పెషల్ కాటొగరీ కాంపెయిన్ స్కీము ఈ రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న మాట వాస్తవమేనా? ఈ సంవత్సరం 1993–94 సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వము రెగులర్ స్కీము క్రింద 36 లక్షల 50 వేల రూపాయలు, స్పెషల్ ప్రోగ్రాము క్రింద 38 లక్షలు 9 వేలు· ఫస్టు ఇన్‌స్టాల్‌మెంట్‌తోపాటు గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వము ఖర్చు చేయని 180 లక్షలు వున్నప్పటికీ కూడా, రాష్ట్ర ప్రభుత్వము ఈ సంవత్సరానికి 18 లక్షల మాత్రమే శాంక్షన్ చేసిన మాట వాస్తవమేనా, దీన్ని బట్టి, కేవలం 18 శాతం మాత్రమే మీరు ఇవ్వడంవల్ల, కేంద్ర ప్రభుత్వము నుండి వచ్చిన నిధులు కోట్ల రూపాయలు ఖర్చు చేయకుండా ఇతర కార్యక్రమాల కోసము వీటిని మళ్లించడం వాస్తవము కాదా?

డా· పి·వి· రంగారావు:– నా సమాధానము బహుదూరపు బాటసారి విద్యాసాగరరావు గారికి అర్థమయి వుండదు· ఆయన, బహుదూరపు సమాధానము అని అన్నారు కదా? బహుదూరపు బాటసారి కనుక ఆ సమాధానము వినిపించి వుండదు·

మిస్టర్ స్పీకర్:– 'బహుదూరపు బాటసారీ రావోయీ ఒకసారి' అని కనుక సమాధానముంటే···

డా· పి·వి· రంగారావు:– అయన్ను రావోయీ అని ఎట్లా అంటాను అధ్యక్షా? అడగవోయి ఒక సారి, అడగవోయి వంద సారులు అని అంటాను·

శ్రీ ఎం· ఓంకార్:– ఆయన బహు దూరపు సమాధానమని అన్నారు· ఇటురావు ఒకసారి అని అనండి·

డా· పి·వి· రంగారావు:– నాకేమీ అభ్యంతరం లేదు కాంగ్రెసు పార్టీలో చేరితే·

మిస్టర్ స్పీకర్:– పోనీ అక్కడికి విడిచిపెడదాం బాగుంటుంది· కానీ అర్ధ రాత్రి ప్రయాణానికి వాళ్లను పిలిస్తే ఇబ్బందిలో పడతాం·

డా. పి.వి. రంగారావు:– ఆయనకు అర్ధరాత్రి ప్రయాణం చేయడం అలవాటే అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

ఇష్టపడ్డప్పుడు కాస్త హాస్యం కూడా అవసరమేనయ్యా 'చౌహాన్'.

మిస్టర్ స్పీకర్:– ఒకరిద్దరు హాస్యం అవసరము లేని వారు కూడా వున్నారు.

డా. పి.వి. రంగారావు:– మీరే చెప్పండి, ఎప్పుడూ విమర్శలు, ప్రతి విమర్శలేనా? కాస్త అభినందనలు అభిశంశలు అవసరమే. మొదటి ప్రశ్నకు సమాధానము అయిపోయింది. రాష్ట్రములో రెండు కాటొగరీస్ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ వున్న మాట వాస్తవమే. ఒక్కొక్క వాలంటీర్‌కు రు. 120 ల చొప్పున, క్యాంపింగ్ వాలంటీర్‌కు రు.
9.20 ఉ. 200 ల చొప్పున క్యాంపింగ్ చేసినప్పుడు ప్రతి విద్యార్థికి ఖర్చు చేస్తున్నాము. ఇది రెండవ ఉపప్రశ్నకు సమాధానం. మూడవ ఉపప్రశ్నకు సమాధానం – 7:5 నిష్పత్తిలో ఖర్చు పెట్టడం అనేది కేంద్ర ప్రభుత్వం ఏడు రూపాయలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం అయిదు రూపాయలు ఖర్చు పెట్టడం వాస్తవం. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం మరో రంగానికి మళ్లిస్తున్నది అన్నది మాత్రం వాస్తవం కాదు. రెండు మధ్య ఒప్పందము జరిగినప్పుడు కొన్ని సార్లు డబ్బు ఆలస్యంగా వస్తే రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా ఖర్చు పెట్టే అవకాశం ఉంది. ఉదహారణకు 92–93 లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా రాలేదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం రు. 54,36,667 ఖర్చు పెట్టింది. అదే విధంగా 91–92లో రు. 39,78,333 వస్తే రు. 25,20,000 రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగింది. అంటే ఇంకా రు. 14,58,333 మన దగ్గర ఉన్నాయి. అదే విధంగా 92–93లో అసలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా రాలేదు. రాకపోయినా కూడా రు. 54,36,667 రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఒక పథకం క్రింద 93–94లో ఇంకా పూర్తి వివరాలు మాకు రాలేదు. ఈ వివరాలు మేము తెప్పిస్తున్నాము. దానికి కారణం ఏమిటంటే మన రాష్ట్రములో 1.10 లక్షల వాలంటీర్స్ 91–92 లోను, 93–94లో 1.10 లక్షల మంది ఉన్నారు. 55 వేల మంది స్పెషల్ వాలంటీర్స్ పనిచేస్తున్నారు. వీరు అన్ని విశ్వవిద్యాలయాలలోను ఉన్నారు. ఉదాహరణకు ఆంధ్ర యూనివర్శిటీలో 24 వేల మంది ఈ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్, స్పెషల్ వాలంటీర్స్ దాదాపు 12 వేల మంది ఉన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో 11,500 మంది ఉన్నారు. స్పెషల్ వాలంటీర్స్ 5,750 మంది ఉన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయములో 24 వేల మంది వాలంటీర్స్ ఉన్నారు. స్పెషల్ వాలంటీర్స్ 12,000 మంది ఉన్నారు. అదే విధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 24 వేల మంది ఉన్నారు.

(ఇంటరప్షన్స్)

నాలుగు ఉప ప్రశ్నలు వచ్చినప్పుడు నాకు సరిఅయిన సమాధానం చెప్పడానికి సమయం కావాలి. నా హక్కులను మీరు రక్షించాలి. వివరాలు ప్రజలు తెలుసుకోడానికి వారికి కూడా హక్కు ఉంది. నా హక్కును కూడా మీరు పరిరక్షించాలి.

మిస్టర్ స్పీకర్:– 4 సప్లిమెంటరీస్ ఇచ్చారు కనుక మీరు 40 నిముషాలు తీసుకోండి.

డాక్టర్ పి.వి. రంగారావు:– కృతజ్ఞుడిని. ఎంత అవసరమో అంతమాత్రమే తీసుకుంటాను. ఉస్మానియా విశ్వవిద్యాలయములో 24 వేల మంది వాలంటీర్స్ ఉన్నారు. అయితే రు. 93 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే దానికి వివరాలు సేకరించవలసిన బాధ్యత ఉన్నది. It is a stupendous task. వివరాలు రావడానికి కొంత ఆలస్యం అవుతుంది. వచ్చిన తరువాత వివరాలు గౌరవనీయులు విద్యాసాగరరావు గారికి పంపించడానికి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– 1993–94 లో ఎంతమంది వాలంటీర్స్ కావాలని చెప్పారు. 93–94 కోసం రు. 141.20 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది. రు. 100.80 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. పోయిన సంవత్సరం రు. 180 లక్షలు ఉన్నప్పటికి కూడా 93–94లో కేవలం రు. 18 లక్షలు మాత్రమే కేటాయించారు. దీనినిబట్టి చూస్తే గతములో ఉన్నటువంటి ఎక్యూములేటెడ్ సెంట్రల్ గవర్నమెంటు ఎమౌంట్ డైవర్ట్ చేస్తున్నారు. 93–94 ప్రోగ్రాము అసలు మీకు తెలియదు. వాలంటీర్స్ ఉన్నారని చెపుతున్నారు కాని రాష్ట్రవ్యాప్తంగా కాలేజీలలో సోషల్ వర్క్ కల్పించడం కోసం ఉన్న బృహత్తర కార్యక్రమం నీళ్ళు కారిపోతోంది. మీరు డైవర్ట్ చేస్తున్నారు. 93–94 పొజిషన్ చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– డైవర్షన్ కాదు. యుటిలైజేషన్ వివరాలు రాక...

డాక్టర్ పి.వి. రంగారావు:– డైవర్షన్ అనే సమస్య లేనే లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– 93–94 సంవత్సరానికి నా దగ్గర సమాచారం ఉంది. మంత్రిగారి దగ్గర లేదు.

డాక్టర్:– పి.వి. రంగారావు:– నాదగ్గర పరిపూర్తిగా ఉంది. ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు డైవర్ట్ చేయడానికి అవకాశం లేదు. డైవర్ట్ చేసే ఆలోచన లేదు, అవసరం లేదు రాష్ట్ర ప్రభుత్వానికి, కాకపోతే కొన్ని సార్లు వారు ముందు ఖర్చుపెడతారు, కొన్ని సార్లు మేము ముందు ఖర్చు పెడతాము. తేడా అంతే తప్ప రెండు ప్రభుత్వాల మధ్య కొన్ని ఒప్పందాలు ఏర్పాటు చేసుకున్నప్పుడు కొన్ని సార్లు వారు డబ్బు పంపించడములో ఆలస్యం, కొన్ని సార్లు డబ్బు ఖర్చు పెట్టడములో మేము విడుదల చేయడములో ఆలస్యం కాని ఒక రూపాయి కూడా డైవర్ట్ చేసే ప్రశ్న ఇంతకుముందు జరగలేదు. ఇక ముందు జరగదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– 1993–94కి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంక్షన్ చేసిన ఫిగర్స్‌ని స్పష్టంగా మీరు చెప్పలేదు. వంశధార ప్రశ్న ఉంది, దానిలో సప్లిమెంటరీస్ ఉన్నాయి కాబట్టి నేను నిరసనగా కూర్చుంటాను. ఇందులో సప్లిమెంటరీస్ వద్దు.

డాక్టర్ పి.వి. రంగారావు:– నిరసనగా మౌనవ్రతం పాటిస్తాను అంటే నాకు అబ్జెక్షన్ ఏమీ లేదు. 93–94లో రు. 74,59,000 మాత్రమే సెంట్రల్ గవర్నమెంటు రిలీజ్ చేసింది.

మిస్టర్ స్పీకర్:– నిరసన అనకూడదు, తప్పు.

డాక్టర్ పి.వి. రంగారావు:– విద్యాసాగరరావుగారు కాకుల లెక్కలు చెప్పి ఇంకో కోటి రూపాయలు ఏడ్ చేస్తే నేను చెప్పలేదు. కాని సెంట్రల్ గవర్నమెంటు షేర్ మాత్రం 93–94లో రు. 74,59,000. మరి కోటి డబ్బయి లక్షలు, కోటి నలభై లక్షలు ఆ కాకుల లెక్కలు ఏమిటో మాకు అర్థం కాలేదు. స్టేట్ గవర్నమెంటు షేర్ ఇప్పటిదాకా మేము రిలీజ్ చేసినది రు. 43.20 లక్షలు. విద్యాసాగరరావుగారి ప్రశ్న చాలా సముచితంగా ఉంది కాని ఆయన కాస్త బహుదూరముగా అవగాహన చేసుకున్నట్లు కనపడుతోంది. ఒక్క రూపాయి కూడా ఏవిధంగాను డైవర్ట్ చేయలేదు. పాస్ట్‌లో చేయలేదు, ఫ్యూచర్‌లో చేయబోము. We are going to use every rupee only for this National Service Scheme Programmes. ఇంకా ఏమైనా ఉప ప్రశ్నలు అడిగితే నేను చెప్పడానికి సిద్ధముగా ఉన్నాను.

## వంశధార ప్రాజెక్టు ప్రథమ దశ

185—

*9165–(ఓ)– శ్రీమతి డి. నాగావళి (టెక్కలి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వంశధార ప్రాజెక్టు ప్రథమదశ నిర్మాణం ప్రస్తుతం ఏ స్థితిలోనున్నది;

(ఆ) సదరు ప్రాజెక్టుకోసం వర్తమాన సంవత్సరంలో కేటాయించిన మొత్తము ఎంత; దానిని పూర్తి చేయుటకు కావలసిన మొత్తమెంత?

ముఖ్యమంత్రిగారి తరఫున, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకర రావు):–(అ) గొట్ట గ్రామంవద్ద వంశధార నది మీద బ్యారేజి, ఎడమ ప్రధాన కాలువ యొక్క హెడ్ రెగ్యులేటరు నిర్మాణపు పనులను 1969 సంవత్సరంలో చేపట్టి, 1977లో పూర్తి చేయడమయింది.

మొత్తం 104·24 కి·మీ· పొడవుగల ఎడమ ప్రధాన కాలువలో నుంచి, 89·80 కి·మీ· వరకు కాలువ త్రవ్వకం పని పూర్తి అయింది· 89·00 కి·మీ· నుంచి 100·12 కి·మీ· వరకు కాలువ త్రవ్వకం పని కొనసాగుతున్నది·

68 పంపిణీ కాలువలలో 60 - ఆర్ మినహా 1-ఆర్ నుంచి 62-ఆర్ వరకు గల పంపిణీ కాలువలు పూర్తి అయ్యాయి· 60 - ఆర్ మరియు 63 - ఆర్ నుండి 66 - ఆర్ కాలువల పని కొనసాగుతున్నది· 67 - ఆర్ మరియు 68 టిఇ పంపిణీ కాలువల పని చేపట్టవలసియున్నది·

59,990 హెక్టార్ల ఉద్దేశించిన ఆయకట్టులో నుంచి, 50,285 హెక్టార్లకు సాగునీటి సౌకర్యాలను సమకూర్చడమయింది

ఆ) 1993-94 వర్తమాన సంవత్సరంలో, వంశధార ప్రాజెక్టు 1వ దశ కోసం రూ 300 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది· 1993-94 ఎస్·ఎస్·ఆర్·లో తయారుచేసిన తాజా ప్రాజెక్టు అంచనా ప్రకారం, దీనిని పూర్తి చేసేందుకు, కావలసిన మిగిలిన మొత్తం రూ· 1992 లక్షలు·

శ్రీమతి డి· నాగావళి:- అధ్యక్షా, ఈ ఆన్సర్‌లోనే క్లియర్‌గా చెప్పడం జరిగింది· 59,990 హెక్టార్లకు ఉద్దేశించిన అయకట్టులో నుంచి 50,285 హెక్టార్లకు మాత్రమే నీరు ఇవ్వడం జరిగింది· అసలు ఈ వంశధార మొదటి దశ 93-94 ఏక్షన్ ప్లాన్‌లో పూర్తి కావలని ఉంది· దీనికి గత మూడు సంవత్సరాలుగా నిధుల కేటాయింపులు జరిగినా చాలా తక్కువ నిధులు కేటాయించడం వల్లనే ఈ ప్రాజక్టు పనులు కాంటి నడకతో నడిచి ఇంతవరకు పూర్తి కావడం జరగలేదు· అసలు రిజర్వాయర్ మరి సెకండ్ ఫేజ్‌లో పెట్టారు· ఉన్నది ఒక్కటే గొట్టా బారేజ్· దాని నుంచి వచ్చినప్పుడు లెఫ్ట్, రైట్ మెయిన్ కెనాల్స్ వర్క్ పూర్తి కావలని ఉంది ఈ ఫస్ట్ ఫేజ్‌లో· దానికి క్రింది సంవత్సరం 3 కోట్లు మాత్రం కేటాయించారు· ఈ సంవత్సరం ఎంత మొత్తం కేటాయిస్తున్నారు? లెఫ్ట్ మెయిన్ కెనాల్‌కు ఎంత కేటాయిస్తారు? రైట్ మెయిన్ కెనాల్‌కు ఎంత కేటాయిస్తారు? లింక్ కెనాల్‌కు ఎంత కేటాయిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను· 9·30 ఉ·

శ్రీ కుడిపూడి ప్రభాకర్‌రావు:- అధ్యక్షా, ఉన్నటువంటి వనరులను పెట్టుకోని వీల్లైనంత హెచ్చు మొత్తంలోనే ఎలొకేషన్స్ చేయడం జరిగింది· గతంలో 1983 సంవత్సరం నుంచి 1989 దాకా - అంటే ఆరు సంవత్సరాలలో 16 కోట్లు 16 లక్షలు ఎలొకేషన్ చేయడం జరిగింది· అయితే 1990 నుంచి 1994 దాకా అంటే 4 సంవత్సరాల కాలంలో 14 కోట్లు 77 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది· ఇక ఇప్పుడు లెఫ్ట్ కెనాల్‌కు, రైట్ కెనాల్‌కు, లింక్ కెనాల్‌కు ఎంతెంత మొత్తం కేటాయించారని గౌరవ సభ్యురాలు అడిగారు· 1994-95 సంవత్సరానికిగాను 5 కోట్లు 30 లక్షల రూపాయలు

కేటాయించడం జరిగింది. లెఫ్ట్ మెయిన్ కెనాల్‌కు మరియు డిస్ట్రిబ్యూటరీస్‌కు ఈ సంవత్సరం సుమారుగా 3 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం; అంటే 300 లక్షలు ఖర్చుపెడుతున్నాం. అట్లాగే రైట్ కెనాల్ అవుట 12.70 కిలోమీటర్‌వరకు కోటి రూపాయలు ఖర్చు పెడుతున్నాం; ఎక్స్కవేషన్ వర్క్స్ మొదలైన వాటికి ఖర్చుపెడుతున్నాం. అట్లాగే బ్రిడ్జెస్ అండర్ టనల్స్, మేసనరీ వర్క్స్ మొదలైన వాటన్నింటికి. 60 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నాం. ఇక లింక్ కెనాల్ విషయం అడిగారు. లింక్ కెనాల్‌ను ఇంకా టేకప్ చేయవలసి ఉంది, నవంబర్ 1994 తరువాత దాని పనికూడా ప్రారంభించేందుకు ప్రయత్నం జరుగుతుంది.

శ్రీమతి డి. నాగావళి:– అధ్యక్షా, ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి 1992 లక్షలు అవసరమని ముఖ్యమంత్రిగారు జవాబులో చెప్పారు. మొదటి దశ పనులు పూర్తి కావడానికి, మీరు చెప్పిన గడువులోగా పూర్తి కావడానికి సుమారు 20 కోట్లు అవసరమని చెప్పడం జరిగింది. అయితే ఇంతకుముందు మీరు చెప్పిన ప్రకారం అక్షన్ ప్లాన్ ప్రకారంగా 1993–94 లోనే అది పూర్తి కావలసి ఉండింది. అందువల్ల దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను? మీరు ఈ ప్రకారంగా బడ్జెట్ ఎలోకేట్ చేస్తుంటే ఇంకా ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేయగలుగుతారు?, మీరు చెప్పిన సమాధానంలోనే సుమారు రెండు కోట్లప్పైచిలుకు సిబ్బంది మెయింటెనెన్స్ కోసమే సరిపోతుంది. అలాంటప్పుడు అన్నీ కలిపి లెక్కలు చెపుతున్నారు. ఈ పరిస్థితులలో ఎప్పటిలోగా దానిని పూర్తిచేస్తారో చెప్పండి అదేవిధంగా బడ్జెట్ ఎలొకేషన్‌ను కూడా పెంచాలని కోరుతున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకర్‌రావు:– అధ్యక్షా, ఇప్పుడే మనవిచేశాను; మనకు ఉన్న వనరులను ఆధారం చేసుకోని వేరియస్ ప్రాజెక్టులకు, వేరియస్ ఐటమ్స్‌కు బడ్జెట్‌ను కేటాయించడం జరుగుతుంది. ఫస్ట్ స్టేజ్ అనేది 1996–97కు కంప్లీట్ అవుతుంది. అయితే ఈ 19 కోట్లూ ఒకేసారి ఖర్చుపెట్టి ఎందుకు పనిని పూర్తిచేయడంలేదని గౌరవసభ్యులు అడిగారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నందువల్ల ఒకే సంవత్సరంలో ఇంత డబ్బు ఖర్చు పెట్టలేకపోతున్నామని మనవిచేస్తున్నాను. నేను ఇంతకుముందు చెప్పాను, కాని వివరణకోసం తిరిగి మనవిచేస్తున్నాను, 1983 నుంచి 1989 దాకా – అంటే ఆరు సంవత్సరాలలో 16 కోట్ల 16 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుపెడితే ఈ ప్రభుత్వం వచ్చాక 1990 నుంచి 1994 వరకు – అంటే నాలుగు సంవత్సరాలలో 14 కోట్ల 77 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. ఈ సంవత్సరం...

(అంతరాయము)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– ఎస్కలేషన్‌ను కూడా పరిగణనలోకి తీసుకొని చెప్పండి.

Sri Kudupudi Prabhakar Rao:- You being a teacher can you standup without permission of the Chair? Is it the way you teach in the Class?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ఇది హైస్కూల్‌కాదు, అసెంబ్లీ...

శ్రీ కుడిపూడి ప్రభాకర్‌రావు:- తమరు ఉపాధ్యాయులు కూడా, పిల్లలకు చదువు చెప్పేవారు, తమరే క్రమశిక్షణ పాటించకపోతే ఎట్లా? నేను చెప్పేది ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్. ఈ సంవత్సరం బడ్జెట్‌లో మాగ్జిమం పాసిబుల్ 6.30 కోట్లు పెట్టడం జరిగింది. 1996-97 లో ఫస్ట్ పనిని పూర్తిచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, మీకు తెలుసు, శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా. ఈవేళ ప్రాజెక్టుకు 3 కోట్లు అలాట్‌మెంట్ ఇచ్చామన్నారు కాని అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్, ఆఫీస్ మెయింటెనెన్స్‌కు - అంటే సిబ్బందికే 2 కోట్ల 25 లక్షలు అవుతుంది, మొత్తం మూడు కోట్లలో 2 కోట్ల 25 లక్షలు ఈ ఖర్చులకేపోతే ఇక పనులకోసం మిగిలేది కేవలం 75 లక్షలు. బడ్జెటింగ్ విధానం ఈ రకంగా ఉందని ఇంతకుముందు నేను ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తెచ్చానుకూడా. ఈ విధమైన పరిస్థితిలో ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి అవుతుంది? అదేవిధంగా గతంలో చెన్నారెడ్డిగారి టైంలో మీ డిస్ట్రిక్ట్ ప్రాబ్లమ్స్ ఏమిటని అడిగితే మేము లింక్ కెనాల్‌ను ఫస్ట్ ఫేజ్‌లో పెట్టమన్నాం, ఆవిధంగా ఫస్ట్ ఫేజ్‌లో పెట్టారు. ఇక ఆ తరువాత జనార్ధన్‌రెడ్డిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు మా జిల్లాకు కోటి రూపాయలు ఇస్తామన్నారు. ఆయనకూడా ముఖ్యమంత్రి పదవినుంచి తొలగిపోయారు. కానీ ఇప్పటికీ లింక్ కెనాల్‌కొరకు కోటి రూపాయలు ఇవ్వలేదు. మొన్న మా జిల్లాకు విజయభాస్కర్‌రెడ్డి గారు వచ్చినప్పుడు మేము చెప్పాం, లింక్ కెనాల్ చాలా ఇంపార్టెంట్, ఎందువల్లనంటే రైపేరియన్ రైట్స్ ఎఫెక్టు అవుతున్నాయి, లెఫ్టు కెనాల్‌వల్ల రైట్ కెనాల్‌లో నీరు తేకపోవడంవల్ల ఆ ప్రాంతంలోనే రైతాంగం, ముఖ్యంగా బైదేశిగడ్డ, ఎరగాం, పురుషోత్తపురం మొదలైన ప్రాంతాలలోని రైతులు దెబ్బతింటున్నారు అని చెపితే ఛీఫ్ మినిస్టరుగారు మానుంచి రిప్రజెంటేషన్ తీసుకొని ఎలాట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. కాని ఇప్పుడు మంత్రిగారు ఏమంటున్నారంటే లింక్ కెనాల్‌గురించి స్పెసిఫిక్‌గా చెప్పలేమని అంటున్నారు. అక్కడ లోతట్టు ప్రాంతాలు దెబ్బతినే ప్రమాదం ఉంది కాబట్టి లింక్ కెనాల్‌గురించి అడుగుతున్నాను. ఇకపోతే ప్రాజెక్టుల కొరకు 3 కోట్లు సాంక్షన్‌చేస్తే అందులో 2 కోట్లు 25 లక్షలు అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌కోసమే ఖర్చయి, అసలు పనికోసం 75 లక్షలే కేటాయిస్తే ప్రాజెక్టులు ఎలా పూర్తి అయితాయని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకర్‌రావు:- అధ్యక్షా, టోటల్ బడ్జెట్ ఎలొకేషన్ 6 కోట్ల 30 లక్షలు అని మనవిచేశాను. ఏ ప్రభుత్వం ఏ పనులు చేపట్టినా అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెన్సెస్ ఇట్లాగే ఉంటాయి, దటీజ్ ఇనెవిటబుల్. ఇక లింక్ కెనాల్ పని ప్రారంభించాలనే ఉద్దేశం ఉంది. 1994 నవంబరు తరువాత ప్రారంభించడానికి సిన్సియర్‌గా ప్రయత్నంచేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:– అధ్యక్షా, ఛీఫ్ మినిస్టరు జనార్ధన్‌రెడ్డిగారు ప్రామిస్‌చేశారు, నార్మల్‌గా ఇచ్చే డబ్బుకాక ఎక్స్‌క్లూజివ్‌గా ఒక కోటి రూపాయలు ఇస్తామన్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకర్‌రావు:– అధ్యక్షా, ఆ ప్రామిస్‌నుగురించి నేను పరిశీలన చేయిస్తాను. ఇమిడియట్‌గా సమాధానం చెప్పలేను. డిఫినెట్‌గా 1994 నవంబరు తరువాత ఈ కార్యక్రమం తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, గౌరవ మంత్రిగారిని స్పెసిఫిక్ క్వశ్చన్ అడుగుతున్నాను, వారు నోట్ చేసుకొని సమాధానం చెప్పాలి. శ్రీకాకుళం జిల్లా బేక్‌వర్డ్ డిస్ట్రిక్ట్ అని నేను చెప్పాను, అది నెగ్లెక్టెడ్ డిస్ట్రిక్ట్. గత సారి చెన్నారెడ్డిగారు శాసనసభలో గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇచ్చిన సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో ఇరిగేషన్‌కొరకు చాలా తక్కువ పర్సెంటేజ్ ఖర్చుపెట్టాం, అందువల్ల అక్కడి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయలేకపోయాం, ఇప్పుడు పూర్తిచేస్తామని చెప్పారు. కాని ఇప్పుడు మంత్రిగారు ఏమన్నారంటే 1996–97కు మొదటి దశ పూర్తి అవుతుంది అన్నారు. దానిక్కెనాసరే మీరు కట్టుబడి ఉంటారా? ఇదే నా మొదటి ప్రశ్న. ఇక తెలుగుదేశం ప్రభుత్వ హయాములో 16 కోట్లు ఖర్చుపెడితే మేము నాలుగు సంవత్సరాలలో 14 కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు. అయితే నేను అడిగేది ఆరోజు ప్లానింగ్ ఎంత? ఈ రోజు ప్లానింగ్ ఎంత? ఆ రోజు కాస్ట్ ఎంత? ఈ రోజు కాస్ట్ ఎంత? ఆరోజు రుపీ వాల్యూ ఎంత? ఈరోజు వున్న వాల్యూ ఎంత? ఇలాంటివన్నీ ఉన్నాయి కాబట్టి దయచేసి ఫిగర్స్‌మీద సమాధానం చెప్పవద్దని
9.40 ఉ. కోరుతున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా, యీరోజు వంశధార ఫస్టు స్టేజిలోనే మీరు లింక్ కెనాల్ ఇన్‌క్లూడ్ చేసినది వాస్తవం కాదా? వంశధార లింకు కెనాల్ రెండవ స్టేజిలో వున్నదాన్ని చెన్నారెడ్డి, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, జిల్లా శాసనసభ్యులతో మీటింగు పెట్టి దాన్ని రెండవ స్టేజి నుంచి ఫస్టు స్టేజిలో కలిపిన విషయం వాస్తవం కాదా? మొదటి స్టేజిలో కలిపినా రైపేరియన్ రైట్స్‌కు అడ్డంకి కలుగుతుంది అని 1994లో మొదలు పెడతామని ముఖ్యమంత్రులు యిచ్చిన ఎస్యూరెన్సులకు భిన్నంగా యీరోజు సమాధానం యిస్తున్నారు మంత్రిగారు. అల్‌రెడి వంశధార ఫస్టు స్టేజిలో లింకు కెనాల్ పెట్టినప్పుడు దానికి కూడా ఫస్టు ఫేజ్ కింద పనులు ఎందుకు ప్రారంభించలేరు? 1993–94లో 3 కొట్లు ఎలోకేట్‌చేశారన్నారు. మొదటి సంవత్సరంలో అడ్మినిస్ట్రేషన్ చార్జెస్ వున్నాయి. లాండు ఎక్విజిషన్‌కు ఎంత యిచ్చారు? ఎక్చ్యువల్‌గా మీరు పనులు ఎంత చేశారు? ముఖ్యంగా స్ట్రెస్ చేసేది ఏమిటంటె, అల్‌రెడి లింకు కెనాల్, వంశధార మొదటి దశలో జీవో యిచ్చి కలిపారు. వంశధార లింకు కెనాల్ అనేది మొదటి స్టేజిలో వున్నది. దేర్‌యీజ్ నొ లింకు కెనాల్. యిప్పటి నుంచి మొదలు పెట్టకపోతే రైపేరియన్ రైట్స్ కొన్ని వందల సంవత్సరాల నుండి వున్నది – మీరు ఏమి సమాధానం చెప్పుతారు అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ ఎన్. రాఘవరెడ్డి:**– సార్, యిప్పుడు మంత్రిగారు ఒక విషయం గమనించవలసి వుంటుంది. మొదలు, అసెంబ్లీకి నేను వచ్చినప్పుడు మొదలు పెట్టారు. మనం ముసలోళ్లము అయిలేవలేకుండా అయ్యాము కాని యిప్పటికి పూర్తి కాలేదు. 20 కోట్లు అయితే పూర్తి అవుతుందని అన్నారు. మీ దగ్గర లేకపోతే బాండ్ల రూపంలో అయినా తీసుకొని రండి. యీ సంవత్సరంలో పూర్తికావడానికి అవకాశం వున్నది. 3 కోట్లు, ఆరు కోట్లు యిస్తే జీతాలకు యిచ్చినట్లు అవుతుంది. పనులు ఏమీ యిచ్చినట్లు అవుతుంది. యిది అన్యాయంగా వున్నది. 20 కోట్లు కావాలి. మంచి సారవంతమైన భూములు, చక్కగా పంటలు పండే భూములు ఎండబెట్టె పని తగునా? ఇంతకాలం నుంచి ఎందుకు జరుగుతుంది? 20 కోట్లు బాండ్ల రూపంలో సేకరించినా వస్తుంది. మనసు వుంటె మార్గం వుంటుంది – అయిది, మనసు లేదని తెలుస్తున్నది. 3 కోట్లు, 6 కోట్లు యిస్తే, తిరుపతి మంగాళయన లాగా అక్కడింత అక్కడింత కొరిగిపెట్టినట్లు ఆ పద్ధతి అనవసరం – 20 కోట్లు యీ సంవత్సరం పెట్టండి పూర్తి అవుతుంది. బడ్జెట్ కేటాయించడానికి ప్రభుత్వం ఏదైనా ప్రయత్నం చేస్తుందా? సవరించిన అంచనాలలో అది చేర్చవాచ్చు.

**శ్రీ కుడిపూరి ప్రభాకరరావు:**– అధ్యక్షా, యీ కార్యక్రమం వీలైనంత త్వరలో...

**మిస్టర్ స్పీకర్:**– శ్రీ కె. యర్రన్నాయుడు నోట్ చేసుకోమన్నారు. సమాధానం అవసరం లేదన్నారు.

**శ్రీ కె. ఎర్రన్నాయుడు:**– నోటు చేసుకుని అన్సర్‌చెప్పాలని అడిగాను.

**శ్రీ కడిపూడి ప్రభాకర రావు:**– వారికి డీటేల్డు ఇన్‌ఫర్‌మేషన్ కావాలంటే, ఆఫీసర్స్ దగ్గర నుంచి తెప్పించి యిస్తాను. అన్ని వివరాలు నా దగ్గర లేవు. కావలసిన పాయింట్సు రాని యిస్తే ఐ విల్ గెట్ ఫ్రంది ఆఫీసర్స్ విత్ ఆల్ సిన్సియారిటీ.

**మిస్టర్ స్పీకర్:**– మోర్ బెటర్ – యీ విధంగా అడిగి జవాబులు రాలేదు అనడం కంటె మీరు వ్రాసి యిస్తే యీ రోజు సాయంత్రం వరకు తెప్పించవచ్చు.

**శ్రీ కె. ఎర్రనాయుడు:**– యిది సి.డబ్ల్యు.సి అప్రూవల్‌కు పంపించారు. ఇంకా రాలేదు. 90 పర్సెంటు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షాన్ యిస్తే తప్ప యీ సంవత్సరం బడ్జెట్‌లో ఖర్చుచేయలేరు. సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు యివ్వకపోయినా స్టేట్ గవర్నమెంటుకు రైట్‌వున్నది. మీన్‌వయిల్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వండి? బడ్జెట్‌లో ఖర్చు కానిది ఎంత పెడితె ఏమి లాభం? గొ ఆహెడ్ అని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యివ్వండి రివైజ్ రేట్స్‌తో ఆదేశాలు యింతవరకు రాలేదు.

మిస్టర్ స్పీకర్:– ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌లో లాండు ఎక్విజిషన్ కూడా వున్నది. లింకు కెనాల్ కూడా వున్నది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అవన్నీ కూడా చూసుకునే ప్రొవిజన్ పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– 1993–94 ఎస్.ఎస్.ఆర్ తయారు చేసినా వచ్చే ప్రాజెక్టు అంచనాలలోనే దీన్ని పూర్తిచేయడానికి కావలసిన మొత్తం 19 కోట్ల 92 లక్షలు అని యిచ్చారు. అసలు లింకు కెనాల్ కలిపి 70 లక్షలు అంటున్నారు. 19 కోట్లు 92 లక్షలు అసలు యీ సంవత్సరమే కేటాయించి పూర్తిచేస్తారా? డిబెంచర్సు గాని, బాండ్సు గాని లేసుకుని అయినా యీ సంవత్సరంలో పూర్తి చేస్తారా?

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు:– యీ సంవత్సరంలో పూర్తిచేయడానికి వీలు పడదు. వున్నఫాక్ట్సు చెప్తున్నాను. ఇంపాసిబిలిటీస్ చెప్పితే ఎట్లా? ఒక రోజు జరగదు. మనకు వుండె రిసోర్సెస్‌నుబట్టి వుంటుంది. రాఘవరెడ్డి గారు సీనియర్ సభ్యులు వారికి తెలుసు. వేరియస్‌ప్రాజెక్టులు స్టేట్‌లో ఉన్నాయి. ప్రతి రోజు ఒకటి వస్తుంది; యీసంవత్సరమే కంప్లీట్‌చేయాలంటె ఎట్లా? చేస్తే జరిగే పనా యిది? నెత్తి కొట్టు కుంటె కూడా కాదు. నేను అక్కడ వున్నప్పుడు కూడా నెత్తికొట్టు కున్నాను. ఎక్కడ ఏ ఎస్యూరెన్సు అయినా రిసోర్సెస్ కావాలి.

శ్రీ కె. కళా వెంకటరావు (ఉనుకూరు):– 1993లో ఒరిస్సా ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగారు కూర్చుని యీ వంశధార కోసం 106 ఎకరాల క్లియరెన్సు కోసం కూర్చోవడం జరిగింది. 1987 జనవరి 14వ తేదిన అప్పుడు వున్న ఎన్.టి.రామారావుగారు, అదే విధంగా జె.బి. పట్నాయక్ కూర్చుని ఒప్పందాన్ని సిడబ్ల్యుసిలో యిచ్చినా, పర్మిషన్ యిస్తామని చెప్పి రాజీవ్ గాంధి 'డన్' అని చెప్పడం జరిగింది. ఇవాళ, 1994 నడుస్తున్నప్పటికీ కూడా అది క్లియరెన్సు రాలేదు. ముఖ్యమంత్రిగారు అనేకమైన ప్రాజెక్టులు తీసికొచ్చాము, క్లియరెన్సులు తేసుకువచ్చామంటున్నారు. సి.డబ్ల్యు.సి క్లియరెన్సు సెకండ్ స్టేజికి ఎప్పటిలోగా తేసుకువస్తారు? అదేవిధంగా మంత్రిగారు ఏమో లెక్కలు చెప్పారు – ప్రభుత్వం 6 మాసాలవరకే వుంటుంది. నాలుగున్నర సంవత్సరాలు అయినప్పటికే కూడా 6 కోట్లు ఖర్చు పెట్టలేదు. 1986 నుంచి 6 కోట్లు ఖర్చుచేయలేదు కాని 14 కోట్లు పెట్టామని లెక్కలు చెప్పారు. 1987లో రాజీవ్‌గాంధిగారు 'డాన్' అన్న తరువాత 57 కోట్ల రూపాయలు అప్పుడు వున్న ప్రభుత్వము ఎన్.టి. రామారావు దీనికోసం స్పెసిఫిక్‌గా బడ్జెట్‌లో డిమార్కెట్ చేశారని తమద్వారా సభాదృష్టికి తెస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ వుంది, డన్ అనే పరిస్థితిలో ఇప్పటికి కూడా జరిగేటటువంటి స్థితిలో లేకుంటే, ఆమూడు జిల్లాలలో ఉత్తరాంధ్రలో ఇప్పటికి, 30 సంవత్సరాలు పెండింగు ప్రాజెక్టులు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు లన్నిటికి కూడా 57 కోట్లు ఖర్చుపెట్టడం జరిగిందా? స్పెసిఫిక్‌గా మంత్రిగారిని

రెండు ఎష్యూరెన్సులు అడుగుతున్నాను. యీ సి.డబ్ల్యు.సి క్లియరెన్సు ఎప్పటిలోగా ముఖ్యమంత్రిగారు తమ పలుకుబడి వుపయోగించి తీసుకువస్తారు? రెండవది–ఒరిస్సా ముఖ్యమంత్రిగారు, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి హైదరాబాదులో అయ్యా మీరు మేము కూర్చుందాము; వంశధారకు క్లియరెన్సు యిస్తారు; ఎప్పుడు వస్తారు; రండి అని ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పినా యిప్పటికి కూడా 8 మాసాల నుంచి యీ ప్రభుత్వం చలించడం లేదు. ఎప్పటిలోగా వెళతారు? స్పెసిఫిక్‌గా ఆన్సర్ లేకపోతే పోడియం దగ్గర కూర్చుంటామని తమకు మనవి చేస్తున్నాను. యీ రెండు స్పెసిఫిక్ ఆన్సర్స్‌రావాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– అయితే ఆన్సర్ లేదు – ప్రతి ఆన్సర్ మీద పోడియంలో కూర్చుంటామంటారు. కళా వెంకటరావుగారు అటువంటి మాటలు అంటారు అనుకోలేదు. వాపసు తీసుకోవాలి.

శ్రీ కె. కళా వెంకటరావు:– రాఘవరెడ్డిగారు సభలో 30 సంవత్సరాల నుంచి వున్నారు. మొత్తం ఆన్సర్ తెప్పించండి? తమరు అనుమతి యిస్తే మేముచేస్తాం. స్పెసిఫిక్‌గా అన్సర్ యిప్పించండి?

శ్రీ కె. మోహన్ రావు (పాతపట్నం):– అధ్యక్షా, తమద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. గొట్టా బారేజి నిర్మాణంలో పైభాగం ముంపుకు గురి అవుతున్నది. మంత్రిగారు గత సమావేశంలో ఫ్లడ్ బాంకు విషయంలో ఒక ఎష్యూరెన్సు యివ్వడం జరిగింది. యిప్పటివరకు కూడా ఆ ఫ్లడ్ బాంకు నిర్మాణం కాలేదు. అసలుప్రారంభంకూడా కాలేదు. తమద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. ఎప్పటిలోగా చేపడతారు?

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు:– గౌరవసభ్యులు, వెంకటరావుగారు సీనియర్ మెంబరు, మినిష్టరు పదవి చేసినటువంటి వారు. నేను వారికి గౌరవపూర్వకంగా మనవి 9.50
శ్రీ కె. రోశయ్య:- సార్ తమరి అనుమతితో మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేయడం జరుగుతున్నదండీ...

మిస్టర్ స్పీకర్:- చిన్న స్టేట్‌మెంట్ అని చెప్పారు.

శ్రీ కె. రోశయ్య:- మంత్రిగారు స్టేట్‌మెంట్ చేసిన తరువాత ఇక్కడ చర్చ చేయడానికి వీల్లేదు. నాగేశ్వరరావుగారు, విద్యాధరరావుగారు గాని ఎవరైనా సరే, ఆరోపణలు చేసేందుకు వారికి సంపూర్ణమైన హక్కు ఉంది. వారు జ్యుడీషియల్ ఎంక్వయిరీ అడగవచ్చు. సిట్టింగ్ జడ్జి ఆఫ్ హైకోర్టు అని అడగవచ్చు. లేదూ సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జి అని అడగవచ్చు. ఏది పడితే అది అడగటానికి వారికి సంపూర్ణమైనటు వంటి హక్కు ఉంది, వారికున్న సమాచారాన్ని బట్టి, కాని ఇక్కడ ... దయచేసి గుర్తు పెట్టుకోవాలి .. వారికి ఎటువంటి హక్కు ఉందో, అంతకంటే అన్‌ఫెట్టర్డ్ రైట్ గవర్నమెంట్‌కు ఉందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. దోషులను శిక్షించడానికి ప్రభుత్వం కూడ సిద్ధంగా ఉందని సభకు తెలియచేయడానికి సభ ద్వారా ప్రజలకు తెలియచేయడానికి సంపూర్ణమైన హక్కు మాకు కూడ ఉంది. మీ హక్కును మీరు ఉపయోగించుకొన్నప్పుడు, మంత్రిగారు కూడ, తమరి అనుమతితో స్టేట్‌మెంట్ చేస్తే,

దాని మీద చర్చ చేయడానికి వీల్లేదు. రెండవది ఈవేళ మొట్టమొదట్లోనే ఒక న్యూస్ ఐటెమ్ గురించి మాట్లాడారు. కాబట్టి హోంమినిస్టరు ఆ న్యూస్ ఐటెమ్ గురించి విచారణ చేయించి, స్టేట్మెంట్ చేయడానికి సంపూర్ణమైన హక్కు ఉన్నది – తమరి అనుమతితో.

మిస్టర్ స్పీకర్:– (శ్రీ కె. విద్యాధరరావునుద్దేశించి) మీకు అడ్జర్న్మెంట్ మోషన్ కావాలి కదా!

శ్రీ కె. విద్యాధరరావు:– ఎస్ సార్....

శ్రీ ఎ. ధర్మారావు:– నేను ప్రత్యేకమైన విషయాన్ని చెప్పాలి.

2.40 ఉ. మిస్టర్ స్పీకర్:– అడ్జర్నుమెంటు మోషను అంటే, Let them say that you can give a statement. Afterwards also you can make a statement.

శ్రీ ఎ. ధర్మారావు:– ఒక్క విషయం. తమరు వారికి ఎష్యూరెన్సు యిచ్చి వుండవచ్చు. స్టేట్మెంటు చేసే హక్కు గవర్నమెంటుకి వుంది. నేను స్టేటుమెంటు చేశాక వారికి అడ్జర్నుమెంటు మోషను కావాలంటే, లేకపోతే 304 గాని జీరో అవర్ గాని కావాలంటే యివ్వండి. But if still they like to have a discussion, I am not coming in their way. But let them not come in my way while making a statement.

మిస్టర్ స్పీకర్:- స్టేటుమెంట్ యిస్తే డిస్కషన్ వుండదు.

(అంతరాయం)

No, No, please - one thing అడ్జర్నుమెంటుమోషను మీద నేను మాట్లాడేక స్టేట్మెంటు. ఈ స్టేట్మెంటు మీద డిస్కషన్ వుండదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అవసరం అనుకుంటే, వారు మాట్లాడేక అవసరాన్ని బట్టి నేను రిప్లై యిస్తాను. Voluntarily I want to give a statement. But if they feel any necessity they may discuss. My statement cannot be distrubed. My right cannot be curtailed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పాయింటాఫ్ క్లారిఫికేషన్ సార్.

శ్రీ ఎ. ధర్మారావు:- డిస్కషన్ ఆ తర్వాత అనుమతించవచ్చును.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- జీరో అవర్లో మీరు ప్రస్తావించమన్నారు. We would like to raise in the Zero Hour. If you want us to raise - we will do so...

మిస్టర్ స్పీకర్:- మళ్లీ జీరో అవర్ యుటిలైజు చేయకండి. అది రాదు. If you want again, it will not be given.

Sri K. Vidyadhara Rao:- Sir, you said; After you go for Adjournment Motion" - So, do you want us to raise the Adjournment Motion immediately?

Mr. Speaker:- That is disallowed. మీరు ఎందుకు అలో చేశారో చెప్పాలి

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ఆదేశిస్తే దానికి కట్టుబడి వుంటాం.

శ్రీ కె. విద్యాధరరావు:- చాలా యింపార్టెంటు యిష్యూస్ రైయిజ్ చేస్తున్నాం

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్కన్నా ముందు మెన్షన్ చేస్తే చేయండి.

Sri K. Vidyadhara Rao:- Sir, do you want us to raise the Adjournment Motion?

మిస్టర్ స్పీకర్:- అడ్జర్నుమెంటు మోషనా, జీరోఅవరా?

శ్రీ ఎ. ధర్మారావు:- ఇదెలాగ వుందంటే కాఫీ తీసుకుంటారా? టీ తీసుకుంటారా, పాలు తీసుకుంటారా అంటే మూడూ తీసుకుంటాం అన్నట్టుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము కాఫీ తీసుకుంటామో, టీ తీసుకుంటామో గాని, ఎవరు ఏం తీసుకుంటారో, ఎవర్ని నీళ్ళు తాగించాలో ప్రజలే నిర్ణయిస్తారు.

Sri A. Dharma Rao:- Sir, when I am trying to make a statement on behalf of the Government, why are you not allowing it?

Mr. Speaker:- I have disallowed the Adjournment Motion.

శ్రీమతి ఎన్. రాజకుమారి:- (తెలుగుదేశం పార్టీ సభ్యుల వైపు చూపిస్తూ) ***

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు అంతా గట్టిగా తమ తీవ్ర అభ్యంతరాలు తెలియజేశారు.)

(అంతరాయం)

Mr. Speaker:- It does not go into the records.

శ్రీ కె. రోశయ్య:- మీరు సరైన రూలింగు యిచ్చారు. ఇచ్చేక హుందాగా వ్యవహరించడం పోయి...

శ్రీ కె. విద్యాధరరావు:- మీ హుందాతనం యిదా? ఇష్టం వచ్చినట్లు హద్దు లేకుండా మాట్లాడి....

శ్రీ కె. రోశయ్య:- వెనక్కి తిరిగి చూడండి. ఎంతమంది చేతులెత్తి మాట్లాడు తున్నారో.***

*** Epunged as ordered by the Chair.

Sri K. Vidyadhara Rao:- Sir, ***

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ***

శ్రీ కె. రోశయ్య:- *** ఇది సబబుగా వుందా? అలా మాట్లాడటం మీ రైటా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

శ్రీ కె. విద్యాధరరావు:- ***

Mr. Speaker:- Accusations from both sides will be expunged from the records.

(అంతరాయం)

శ్రీ కె. విధ్యాధరరావు:- ***

శ్రీ కె. రోశయ్య:- ***

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ యిష్టం లేకుండా మైకులు ఎట్లా వస్తున్నాయండి?

Sri K. Vidyadhara Rao:- ***

శ్రీ కె. రోశయ్య:- నిబంధనల ప్రకారం, Let them come with a motion. We will also move a Motion. Let the House deside.

శ్రీ కె. విద్యధరరావు ఉదేశించి):- *** The house has to decide.

శ్రీ కె. విద్యాధరరావు:- ***

శ్రీ కె. రోశయ్య:- ***

శ్రీ కె. విద్యాధరరావు:- *** 10.50 ఉ.

శ్రీ కె. రోశయ్య:- ***

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు రూలింగ్ ఇవ్వండి సార్. ***

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మీరు మౌనంగా వుంటే ఎట్లాసార్? ఏదోచేయండి. You must speak.

---

***Expunged as ordered by the Chair.

Sri P. Nageshwar Rao:- You are not helpless. We will strengthen your hands.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- ఈ టైం జీరో అవర్‌కు కేటాయించారు గానీ, మౌనముద్రకు కేటాయించలేదు సార్.

Sri P. Nageshwar Rao:- Will you permit me?

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు:- మీరు స్పందించాలి సార్. It can't go on like this. సభ ఈవిధంగా ఉండడానికి వీలులేదు. You have to react.

శ్రీ ఎం. ఓంకార్:- వాన పడింది. వెలిసింది.

Mr. Speaker:- I am very sorry to note all these things in this Assembly. మౌనంగా కూర్చోక ఏమి చేయమంటారు? చెప్పండి. మర్యాద అతిక్రమించి ఈ సభలో అన్ వారంటెడ్, అన్‌వాంటెడ్ విషయాలు రెండు వైపులా మాట్లాడారు. రాజకుమారి మాట్లాడింది పొరబాటు అని చెబుతున్నాను. రెండు వైపులా మాట్లాడింది ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. దయచేసి భవిష్యత్తులో ఇటువంటివి రాకుండా చూడండి. ఇదీ మంచిది కాదు. రెండు వైపులా మంచిది కాదు. ఆ మాట తియ్యాలి, ఈ మాటతియ్యాలి అని ఒకళ్ళమీద ఒకళ్ళు మాట్లాడకుండా ఏమీ జరగనట్లు మర్చిపోయి ఇటువంటివి ఇక రావద్దు అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు వార్నింగ్ ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్:- నా వార్నింగ్ మీ మీద పనిచేస్తే ఇంత ఎందుకు జరుగుతుంది? ఏది మాట్లాడాలో కూడా తెలియకుండా మాట్లాడుతుంటే, ఏ రూల్ క్రింద వార్నింగ్ ఇవ్వాలి? నర్సింహులూ, మళ్ళీ మీరెందుకు లేచారు?

శ్రీ ఎం. నర్సింహులు:- మీరు మాలాంటి వాళ్లకు వార్నింగ్ ఇస్తారు గానీ, వాళ్ళకు ఇవ్వలేరు సార్ మీరు.

మిస్టర్ స్పీకర్:- శాసనసభ 40 రోజులు ఎందుకు పెట్టుకున్నాము? బడ్జెట్ చదివి వెళ్ళిపోకుండా. రోజూ ఇటువంటి ఇస్యూలు వస్తుంటే నేను మీ సలహా తీసుకోడానికి అందరినీ లోపలకు పిలిచి మాట్లాడుతాను గానీ ఇది బాగాలేదు. ఇది ఏమిటి? ఎట్లా మాట్లాడాలో, ఎంతదూరం రానివ్వాలో తెలియకుండా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము మీ రూలింగ్‌ను ఆమోదిస్తాము సార్.

మిస్టర్ స్పీకర్:- సౌమ్యంగా మనం ఏమి యాక్షన్ తీసుకోవాలని మాట్లాడాలి గానీ, నాకయితే ఏమీ బాగాలేదు, ఈ విధంగా ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవడం ఏమీ

బాగాలేదు. Shall I go to matters under Rule 304 or do you want to start Zero Hour.? ఇక జీరో అవర్ తీసుకుందాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీకు బాధ కలిగించినందుకు విచారం వ్యక్తం చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు కుడా ఫ్లోర్ లీడర్స్. మీరంతా ఉండగా నాకేమి బాధ? ఎవరన్నా వింటే నవ్వుతారు. Let us go to the Zero Hour.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సభ హుందాతనం కాపాడుకోవడం కోసం సలహా ఇద్దాము. వింటే వింటారు లేకపోతే లేదు. నేను చెప్పేది ఏమిటంటే, మావైపు నుండి ఏమన్నావుంటే ఎక్స్‌పంజ్ చేసే అధికారం వుంది. మీ వైపు నుండి ఏ మన్నావుంటే క్షమాపణ అడుగుతున్నాము. మావైపు నుండి చూడండి.

Mr. Speaker:- I have already removed. ఎవరూ 304 కు రావడంలేదు. ఏదన్నా వుంటే ఎడ్జర్న్ అవుతోంది లేకపోతే పోస్ట్‌పోన్ అవుతోంది.

శ్రీ పి. నాగేశ్వర రావు:- పరస్పరం విమర్శలు చేసుకున్నాము కానీ ఆ ఆవేదనతో నయినా వినండి సార్.

మిస్టర్ స్పీకర్:- ఎవరు పొరబాటు చేసినా దానినిమీద మాట్లాడినా ఎబ్బైడ్ అయి ఉంటాము అన్నారు. Why should I allow the Adjournment Motion?

శ్రీ కె. విద్యాధరరావు:- మీ అధ్యక్షతలో మీరు ఈవిధంగా హుందాతనంగా నడుపుతున్నారన్న మాట.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు వినకపోతే....

మిస్టర్ స్పీకర్:- నా అధ్యక్షతన అంతా మంచే జరుగుతుంది. కానీ మీరు నడపనివ్వరు. నేను రూలింగ్ చెప్పాను. నేను హుందాగా రెండు వైపులా ఎక్స్‌పంజ్ చేశాను. రాజకుమారి మాట్లాడింది పొరబాటు అని చెప్పాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము ఓవర్‌టైం వర్క్ చేస్తున్నాము సార్. ఈవినింగ్ కూడా...

మిస్టర్ స్పీకర్:- అన్‌కండిషనల్‌గా అపాలజీ చెబితే వద్దనను మంచిది కూడా. మీరు ఏదన్నా చెప్పండి అని విద్యాసాగరరావు అంటే మౌనం మానాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము సమరసింహా రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ మాటలు ఎవరికి వారు విత్‌డ్రా చేసుకొంటే మంచిది. వెనుకటికి రామారావుగారు ఒక మాట అంటే విత్‌డ్రా చేసుకోమని చెప్పాను. నేను రిక్వెస్టు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- హుందాతనంగా నేను చెప్పాను. హుందాతనంగా మీరు మెలగాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారిని రిక్వెస్టు చేస్తున్నాను. రాజకుమారి గారిని రిక్వెస్టు చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- అడగనివ్వండి. అపోజిషన్ అడిగితే ఏమవుతది?

శ్రీ పి నాగేశ్వరరావు:- ఈ మాట బాగాలేదు సార్. *** ఇది అందరికీ వస్తుంది. ఎవరు మాట్లాడినా క్షమాపణ చెప్పిస్తాము.

శ్రీ కె. రోశయ్య:- మీరు చెప్పిన సలహా ప్రకారం, అవసరమయిన చోట...

మిస్టర్ స్పీకర్:- హుందాతనం వుండాలి. ఆ పదాలు వాపసు తీసుకోవాలి.

శ్రీ కె. రోశయ్య:- అనుచితం అయిన మాటలు ప్రయోగం చేసినప్పుడు సభలో ఓపెన్ అపాలజీ చెప్పడానికి నాకేమీ అభ్యంతరం లేదు. ఆమె తరఫున చెబుతాను, నా తరఫున చెబుతాను. మీరు పెద్ద మనుషులు. పెద్ద మనసుతో చెప్పండి. సభ మొదలు కాగానే *** అనడం మీరు విన్నారా లేదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- *** వున్నారు అన్నారు.

శ్రీ కె. రోశయ్య:- ఆరోపణ చేయగానే సరిపోయిందా? ఏమండీ, ఏమి కొంప మునిగిపోయింది?

శ్రీ పి. నాగేశ్వరరావు:- టైమ్ వచ్చినప్పుడు చెబుతాను. కొంచెంసేపు ఆగండి.

శ్రీ కె. రోశయ్య:- ఆరోపణ చేసే అదును అది? సభ ప్రారంభం కాకుండానే క్వశ్చన్ అవర్ ప్రారంభం కాకుండానే *** అంటే అది ఉపసంహరించండి. హుందాగా వుంటుంది. మేము కూడా తయారుగా వున్నాము.. అది రికార్డులోకి పోయింది.

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీ వలన జరిగినా, వారు ఎవరు మాట్లాడినా, అది అన్‌పార్లమెంటరీ మాత్రమే కాదు. ఏ ప్రొస్తావన వచ్చినా పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ, ఒక్కమాట, నేను ఎక్స్‌పంజ్ చేసిన తరువాత చెబుతున్నాను. హుందాతనం అనేది సభ్యుల మీద ఆధారపడి ఉంటుంది. *** విత్‌డ్రా చేసుకోవడం మంచిది. అది ఎవరు అన్నా విత్‌డ్రా చేసుకోవడం మంచిది.

శ్రీ కె. రోశయ్య:– ఆ మాట విత్‌డ్రా చేసుకోమనండి. వెంటనే లెజిస్లేచర్ ఎఫయిర్స్ మినిస్టరుగా మావైపు నుండి మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్:– ఎవరయినా ఇక్కడ నాకు హుందాతనం అవసరం లేదు అంటే నేనేమీ చేయలేను.

(అంతరాయం)

శ్రీ టి. వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, అందరమూ శ్రీవైష్ణవులమే, కాని బుట్టలో 11.00
రొయ్యలు మాత్రం మిగలడంలేదు. నేను మనవి చేసేది ఒకటే. హుందాతనం, హుందాతనం ఉ
అనుకుంటూ, ఈ హుందాతనం ఎవరెవరం ఎలా కాపాడుతున్నామో ప్రజలందరకూ తెలుసు. రోశయ్యగారు అంటున్నారు, రాజకుమారి గురించి ఒక్కమాట అన్నందుకు ఇక్కడ సభ వాయిదా వేసి .... ఇటు ప్రతిపక్షం వైపు నుంచి చెప్పారు, అటువైపు నుంచి కూడా చెప్పారు. మేము కావాలని కోరుతున్నామా? *** అన్నమాటకు .... *** అన్న మాట ఉంటే మీరు తియ్యండి, రికార్డులలో ఉంచుమని అనడంలేదు.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి అంతరాయం)

నేను సమర్థిస్తే వారు ఆమాట అనాలి. నేనుసమర్థించడం లేదు. నేను సమర్థించను. నేను సమర్థిస్తే మీరు ఆమాట అనండి. మీరు విప్‌ను ప్రభుత్వ పక్షం కొంచం అదుపులో ఉంచుకోకపోతే కష్టం. నేను అన్నానా? వారు తప్పు చేయలేదని, మీరే తప్పు చేశారని నేను అన్నానా? నేనేమి అంటున్నానో మీరు వినకుండా మీరు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అంటే నేనేమీ చెయ్యలేను. మేము ప్రేక్షక పాత్ర వహించడానికి రాలేదు. మీరు ఎవరు తప్పు చేసినా ఖండించడానికి వచ్చాము కాబట్టిమాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. దయచేసి సభా గౌరవం, సభా గౌరవం అనకుండా ఎవరం తప్పుతున్నామో మీరే చెప్పాలి

మిస్టర్ స్పీకర్:– *** నేను ఏమి చేయ్యాలి మీరు రికార్డు వినండి. నేను అక్కడకే ఎక్స్‌పంజ్ చేస్తే విద్యాధర్ లేచి మీదానిలో ఇలానే నడుస్తుందా అన్నారు. మీరు అడిగితే

Expunged as ordered by the Chair.

ఇటువైపు *** అన్నారన్ అన్నారు. రెండూ నేను ఎక్స్‌పంజ్ చేసి నడుపుదాము అంటే, మీరేమన్నారు, ఇది హుందాతనం కాదు...

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారు వారిని *** అన్నారని అన్నారు. రైట్. వారు చెబుతారా? లేదా? వారు వీరిని *** అంటే ....

Mr. Speaker:- I have expunged every thing. It doesn't look nice.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావు గారూ, మిమ్మల్ని మేము అనలేదు, ఎవరైతే అన్నారో, వారినే అన్నాము.

Sri P. Nageshwar Rao:- O.K. Agreed.

మిస్టర్ స్పీకర్:- ఎవరైతే అన్నారో వారిని విత్‌డ్రా చేసుకోమన్నారు. విత్‌డ్రా చేసుకుంటే తప్పేమీ లేదు కాని హుందాతనం కాపాడేందుకు నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. మీరు విత్‌డ్రా చేసుకుంటే చేసుకుంటే చేసుకోండి, లేకపోతే లేదు. బయట ప్రజలు నవ్వుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, మీరు రికార్డులలోంచి తీసివెయ్యండి. ఇది ముగిసిపోయింది, ఇంక జీరో అవర్ ప్రారంభించండి.

Mr. Speaker:- They have come again. Unless both sides withdraw***అనే మాట వారు కూడా చెబుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆ తిట్లు అన్ని రికార్డులలోంచి పోయాయి.

మిస్టర్ స్పీకర్:- అటువంటివి అనడం బాగోలేదు. మీరు కూడా చెప్పండి, *** అనడం, లేక మిమ్మలను *** అనడం బాగోలేదు. నేను ఎక్స్‌పంజ్ చేస్తే, మీరు లేచి ఎక్స్‌పంజ్ చేస్తారా? విత్‌డ్రా ఇవ్వరా అంటే? ఇట్లామీకు పబ్లిక్‌లో పడదామని ఉన్నపుడు, బోత్‌సైడ్స్ విత్‌డ్రా చేసుకోండి. నేను విత్‌డ్రాచేసుకోమన్న దానికి మీరు ఇద్దరూ కలిసి విత్‌డ్రా చేసుకోకుంటే, నేను ఇద్దరిదీ ఎక్స్‌పంజ్ చేశాను అంటే, మీరు ఒప్పుకోలేదు.

Sri N. Chandrababu Naidu:- No, Sir. I am not insisting.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఇది అంతా తీసివేసి శాసన సభ్యులకు ఇది మంచిది కాదు అంటే, మీరు విత్‌డ్రా చేయకుండా ఈ మాట అనడం మంచిది కాదు ఇది హుందాతనం కాదు అన్నారు. మీరైనా వాపసు తీసుకోలేదు. Is it the way for any Member to say anything to the Speaker and other Members? When I said the matter is expunged, whatever is said will not form part of the record. మీరు ఏమైనా అనుకున్నారో నేను ఎక్స్‌ప్యాంజెస్ తీసిపారేస్తే.... భవిష్యత్తులో దీని హుందాతనం కాపాడండి. ఇది మంచిది కాదు. మీరే చెప్పారు. భవిష్యత్తులో ఎప్పుడైనా కాపాడండి.

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ ایکسپنج کرنے کے بعد پھر یہ کیا ہے۔
مسٹر اسپیکر :۔ آپ لوگ کیوں نہیں بولتے ان لوگوں کو۔
شری ابراہیم بن عبداللہ مسقطی :۔ آپ ڈائرکشن دے کر دبا سکتے ہیں۔ آپ کو پورا پورا حق حاصل ہے کیا یہ چیز چیف وہپ کو نہیں معلوم۔

Mr. Speaker:- I have already expunged the matter. Not to talk on the subject. Nothing will be published like that.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈనాడు మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఇది చాలా ప్రాముఖ్యమైన విషయం. ఎందుకంటే కంచర్ల రామారావు విజయవాడకు చెందిన వ్యక్తి.

Mr. Speaker:- I have disallowed it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రాముఖ్యతనుబట్టి చెబుతున్నాం. మేము అప్పీల్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- ప్రాముఖ్యత అన్నది యు ఎక్స్‌ప్లెయిన్ మీ ఫస్టు? మీరు మెల్లగా మాట్లాడండి. మైకులు పగల కొట్టేటట్లు గొంతులు రానీయకండి అని చెబుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు మైకులు యివ్వక మా గొంతులు పోయాయి.

మిస్టర్ స్పీకర్:- మైకులు ఇచ్చినా, ఇవ్వకపోయినా సభా మర్యాదలు అందరూ కాపాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సభా మర్యాదలు మేము కాపాడుతున్నాం.

మిస్టర్ స్పీకర్:- నేను అనేది ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అదిమీరు పేపర్లో వచ్చినందుకే మీరు తీసుకుంటే.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము రిక్వస్టు చేయాలి కదా? రిక్వస్టు చేస్తున్నాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మొదలు పెట్టకముందే పాయింట్ ఆఫ్ ఆర్డరా?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. మీరు విజ్ఞప్తి చేశారు. కాని రూల్ 67 సబ్ క్లాజు క్రింద మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఎందుకు ఇచ్చామో చెప్పుకునే అవకాశం ఇవ్వండి. తరువాత కూడా if you feel that it has to be disallowed, you disallow it. ఎందుకు ఇచ్చామో రూల్ 67 సబ్ క్లాజ్ క్రింద చెప్పుకునే అవకాశం ఇవ్వండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am on a point of order. My point of order is very simple. శాశ్వతంగా ఈ ఎడ్జర్నమెంట్ మోషన్స్ విషయంలో తమరు ఒక రూలింగు ఇచ్చి ఈ సభలో దీనిని రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది అనేది మనకు రోజూ జరుగుతున్న అంశాలు చూస్తే నాకు కలుగుతున్న అభిప్రాయం. అందుకొరకు to facilitate you to give a comprehensive ruling on this subject, I would like to invite your kind attention to Rule 67.

'The Speaker, if he gives consent under rule 63 and holds that the motion proposed to be discussed is in order, shall after the questions and before the list of business is entered upon, call the member concerned who shall rise in his place and ask for leave to move the adjournment of the Assembly." Here, an adjournment motion has been given under the relevant Rule and you have disallowed that. మీరు ఒకవేళ కన్సెన్టు ఇస్తే ఇప్పుడు నేను చదివినది అప్లికబుల్. ఇప్పుడు ఇది అప్లికబుల్ కాదు. Provided that the Speaker may, if necessary, hear the member concerned before refusing his consent under Rule 63 or holding the motion as not being in order. This is the proviso. Even this stage is also passed. Before giving your decision alone the question of hearing them as to whether it is being in order or not arises. Here, you have already disallowed it. The question of

hearing them does not arise at all. That is my submission. Then, I will come to the other proviso.

(Interruption by Sri K. Vidyadhara Rao)

I am raising a very serious issue. Day in and day out, we have been coming across this issue. I want a comprehensive ruling on this.

The next proviso reads: Provided further, that where the Speaker has refused his consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order.

The over. that has to be played under this proviso is only by the Chair. None of the Members have got any role to play. I would request the Hon. Speaker to give a comprehensive ruling on this.

In this case, you have already given your decision disallowing the adjournment motion. One stage is over. Now, the second stage is, you can read out the notice and say your reasons why you have disallowed it and there ends the matter. None of us has got anything to say on this. You give your ruling on this.

మిస్టర్ స్పీకర్:- కాంప్రిహెన్సివ్ రూలింగ్ తరువాత ఇస్తాను గాని నేను 11·10 ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజలౌ చేశాను. అయితే వారికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. .. ఉ. When the Chair has given permission once....

Sri D.K. Samarasimha Reddy:- Just to enlighten myself.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పిన సెక్షన్ తప్పు అనలేదు, పొరపాటు అనలేదు. చైర్ నుంచి ఒక వర్డ్ వచ్చిన తరువాత దానిపై మీరేమైనా చెప్పనిస్తారా అని అడిగాను. When the word has come from the Chair and want to hear why should I allow? అనేదానిమీద చెప్పమన్నాను.

(Interruptions)

Why should I give opportunity to you now?

Sri D.K. Samarasimha Reddy:- What consent?

మిస్టర్ స్పీకర్:- నేను దానిలోకి పోవడంలేదు. క్వశ్చన్ అవర్‌కుముందే ఇది వస్తే పర్మిషన్ ఇచ్చాను. అవసరమనుకొంటే మొత్తం రికార్డులోకి పోదు అని కూడా నేను చెప్పగలను. It does not go to the records, I can say. I have already permitted.

Sri D.K. Samarasimha Reddy:- With the experience of what we had. Day in and day out the experience what we had here is it requires a comprehensive rulling and strict adherence to the rules. Otherwise, it is very difficult to run business in this House.

Mr. Speaker:- Today, I have given permission to hear.

Sri D.K. Samarasimha Reddy:- I would even invite your kind attention. Once you have given your ruling where is the question of discussion? What is the sanctity of the ruling I say?

Mr. Speaker:- Why do you shoulder the responsibility of all these things? I have given a word before the questionhour that I will hear on the adjournment motion later.

Sri. D.K. Samarasimha Reddy:- What is the experience we are having? On that pretext hours together time is taken by way of discussion here.

Mr. Speaker:- Please hear me. నాకు ఇష్టం లేకపోతే ఇది డిజలో చేశాను కాబట్టి మీరు చెప్పింది రికార్డులోకి పోదు అని చెప్పి కూర్చోబెడతాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, తమరు రూలింగ్ ఇచ్చి రెగ్యులేట్ చేయండి. లేకపోతే లాభంలేదు. నేను గౌరవ సభ్యులకు, ప్రతిపక్షనాయకులకు కూడా తమద్వారా మనవిచేస్తున్నాను. మీరు రూలింగ్ ఇవ్వకపోతే సభలో ఏమి బిజినెస్ జరిగింది అంటే 'జీరో అవర్' లేకపోతే ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అని డిస్కస్‌చేయడం తప్ప వేరే అంశాలేవీ చర్చకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ఇది సభకు మంచిది కాదు, మనకెవరికీ గౌరవప్రదమైంది కాదు. అందువల్ల...

Mr. Speaker:- Appriciating your own feelings I say that భవిష్యత్తులో ఇలాంటి కాంప్రిహెన్సివ్ రూలింగ్ ఇస్తాను...

شری محمد امان اللہ خان :۔ پائنٹ آف آرڈر آپکی رولنگ کے تعلق سے بات کرنا چاہتا ہوں ۔

مسٹر اسپیکر :۔ وہ رولس کوٹ کئے ہیں میں انکی تائید بھی کرتا ہوں ۔

شری محمد امان اللہ خان :۔ ۶۴ رولس کے تحت ایک تحریک التوا کے تعلق سے کلیریفکیشن چاہتا ہوں ۔

مسٹر اسپیکر :۔ آپ رولس بتائیے کس رولس کے تحت پائنٹ آف آرڈر کیلئے کہہ رہے ہیں

شری محمد امان اللہ خان :۔ ۶۴ رولس کے تحت تحریک التواء کو آپ نے نامنظور کیا ہے اس کے باوجود بات کرنیکی اجازت دیتے ہیں میں نے بھی ایک مجری لاٹن کے اندر جو واقعہ ہوا تھا اس کے تعلق سے ایک تحریک التواء دیا تھا اسوقت آپ نے مجھے کلیریفکیشن کیلئے وقت نہیں دیئے تھے جب میں اسرار کر رہا تھا تب آپ نے مجھے ایک دن کیلئے معطل کر دیئے ۔

مسٹر اسپیکر :۔ میں نامنظور کیا ہوں وہ اسکی وجوہات پوچھ رہے ہیں۔

شری محمد امان اللہ خان :۔ میں بھی اسکی وجہ پوچھ رہا تھا ۔

مسٹر اسپیکر :۔ آپ رولس نہیں بتا رہے ہیں ۔

شری محمد امان اللہ خان :۔ مسلمانوں کے مسائل کو آپ دبانا چاہتے ہیں ۔

مسٹر اسپیکر :۔ اسمیں مسلمان اور ھندو نہیں ہوتا ۔

شری محمد امان اللہ خان :۔ دو طریقہ کے رولس کہاں سے آئے ہیں ۔ آپ نامنظور کرنیکے بعد بھی بات کرنیکی اجازت دے رہے ہیں۔

مسٹر اسپیکر :۔ ایک منٹ کیلئے بیٹھ جائیے۔

شری محمد امان اللہ خان :۔ آپ مسلمانوں کے مسائل کو دبانے کی کوشش کر رہے ہیں۔

Sri Mohammed Amanulla Khan:- Sir, Point of order.

Mr. Speaker:- There is no point of order. I have allowed him. What is the rule? You show me. Under which rule? Tell me the rule.

Sri Mohammed Amanullah Khan:- I will show you the rule.

Mr. Speaker:- I am not allowing. You have not shown the rule. I have already said. You show me the rule. Then I will allow you.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మేము ఇచ్చిన ఎడ్జార్న్‌మెంట్ మోషన్‌ను అక్సెప్ట్ చేయవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. కంచర్ల రామారావు అనే ఒక నొటోరియస్ డికాయిట్, ప్రొఫెషనల్ కిల్లర్ - ఇతను నాలుగైదు మర్డర్ కేసులలో కూడా ఇన్‌వాల్వ్ అయ్యారు. ఇతను కాట్రగడ్డ సత్యనారాయణ హత్యలో ప్రధాన నిందితుడు. అదేవిధంగా నాలుగైదు మర్డర్స్ కూడా చేశాడు. ఆ జిల్లాలో జరిగిన డకాయిటీస్‌తోగాని, దొంగతనాలలో గానీ అతనికి ప్రమేయం ఉన్నట్లు తెలియజేస్తున్నాను. అతను దొంగతనాలు, డెకాయిటీస్, మర్డర్స్ చేసే వ్యక్తి అని తెలియజేస్తున్నాను. అయితే ఇటీవల విజయవాడలో డెకాయిటీ జరిగిందని ఒకరు కంప్లెయింట్ ఇవ్వడం, పోలీసు కమిషనర్ అందరు దొంగల ఫోటోలు చూపించి దొంగతనం చేసిన వారిని గుర్తుపడతావా అని ఫిర్యాదుచేసిన వారిని అడిగితే అందులో ఉన్న రామారావు ఫోటోను చూసి అతను గుర్తుపట్టి అయనే మా ఇంట్లో దొంగతనం చేశారని చెప్పడం జరిగింది. మూడు లక్షల రూపాయలు దోపిడీ చేశారని వారు చెప్పడం జరిగింది. అయితే అలాంటి వ్యక్తిని అరెస్టు చేయవద్దని ఈ మంత్రివర్గంలో ఉన్నా లక్ష్మీనారాయణగారు రిపీటెడ్‌గా ఫోన్ చేసి కమిషనర్ మీద ప్రెషర్ తెచ్చారు. అయితే ఇదంతా అయిన తరువాత విజయవాడ పోలీస్ కమిషనర్ 70 మంది పోలీసులను తీసుకొని 15వ తేదీ రాత్రి కన్నా లక్ష్మీనారాయణగారి ఇంటికివెళ్లి అతనిని అరెస్టు చేయడం జరిగింది..

శ్రీ ఎ. ధర్మారావు:- నాకు నోటీసు ఇచ్చి చెప్పాలి కాని ఇదేమిటి?....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నోటీసు ఇచ్చాము...

Sri A. Dharma Rao:- What is the basis? As a Home Minister I have a right to make a statement.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 70 మంది పోలీసులతో వెళ్లి అతన్ని కన్నా లక్ష్మీనారాయణగారి ఇంట్లో అరెస్టు చేయడం జరిగింది. అక్కడ ఒక కె.జీ. గోల్డ్ దొరికింది. సిల్వర్ దొరికింది, 25 లక్షల రూపాయల దొంగడబ్బు దొరికింది. అలాగే డెడ్లీ వెపన్స్‌గాని, బాంబులుగాని దొరికాయి. ఈవిధంగా ఒక మంత్రిగారి ఇంటిలో దొంగడబ్బు కనుగొనడం జరిగింది. ఒక దొంగను అరెస్టు చేయడం జరిగింది. ఈ రోజున ఒక గజదొంగ మంత్రిగారి ఇంటిలో పట్టుపడ్డారంటే ఇంతకంటే నీచాతినీచమైన విషయం ఇంకొకటి లేదని మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- నేను విన్న తరువాత చంద్రబాబునాయుడుగారు చెప్పింది సరిగా లేదనుకొంటే రికార్డులోంచి తొలగిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు ఎక్స్‌పంజ్ చేయవచ్చు.....

మిస్టర్ స్పీకర్:- రికార్డులోంచి ఎందుకు తొలగిస్తానో కూడా చెపుతాను. డిజలౌ చేసిన అంశంపై మాట్లాడితే దానిని ఎలా చేయాలా వద్దా అనేది చెపుతాను..... ఇది ఒక పత్రికలో వచ్చిన దాని సాకు తీసుకొని మాట్లాడితే ఇచ్చే అవకాశం లేదు. 11.20 ఉ.

(గంధరగోళం)

శ్రీ ఎ. ధర్మారావు:- ఫ్యాక్ట్సు నేను సభ ముందు పెట్టదలచుకొన్నాను. అనవసరమైన గంధరగోళం అవాయిడ్ చేయడానికి ఫ్యాక్ట్సు చెప్పడానికి సిద్ధంగా వున్నాను.

Mr. Speaker:- Therefore, you can ask for the statement. You can hear it. You cannot raise the issue like that. If you do so, it will not go on record.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము చెప్పింది విన్నాక, మీకు ఇష్టం కాకపోతే అడ్జర్న్ మెంట్ మోషన్ మీద మాట్లాడేది ఎలా చేయకండి. There are a number of precedents in the House. When the Speaker has not given permission under Rule 67 sub-clause the Members must have an opportunity to say why they have given the notice. It has also gone into the records. అది రికార్డ్సు నుంచి తొలగించండి, అది ఎంతవరకు సమంజసం.....

మిస్టర్ స్పీకర్:- తొలగించవలసి వస్తుంది, మీరు ఇట్లా మాట్లాడితే తప్పదు కద.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ హౌస్ సాంక్టిటీ కాపాడుకోవలసిన అవసరం వుంది, ఒక మంత్రి ఇంటిలో గజదొంగ దొరికితే దాని కంటే....

మిస్టర్ స్పీకర్:- మీరు పత్రికని బట్టి ఎందుకు అంటారు, పోలీసులు చెప్పారా? డిటెక్టు అయ్యిందా? రిపోర్టు ఏమీ లేదు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు, మంత్రిగారి ఇంటిలో దొరికాడు.....

మిస్టర్ స్పీకర్:- పోలీస్ రిపోర్టు కూడా ఏమీ లేదు. నేను ఎలౌచేయడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రుల యొక్క సాంక్టిటీ చూస్తే ఈ రోజు రాష్ట్రంలో మనం అసహించుకొనే విధంగా మనం ప్రవర్తిస్తున్నాం. ఇలాంటి మంత్రి

క్యాబినెట్‌లో ఉండడానికి అర్హుడా! ఇమ్మీడియట్‌గా ఈ ప్రభుత్వం ఎవరైతే *** ఉన్నారో వారిని సాక్ చేయమనండి. మీ ఎం.ఎల్.ఎ.లు చెపుతున్నారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- కూర్చో ఇంకా. మీరు నాకు అవకాశం ఇచ్చారు ముందు ఆయనను కూర్చోమనండి నేను మాట్లాడతాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- రాష్ట్రం మొత్తము తెలుసు....

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- రాష్ట్రమొత్తం తెలుసు నీ చరిత్ర ఏమిటో మీ మామ చరిత్ర ఏమిటి నేవు ఎక్కడ నుంచి వచ్చావో, నీ బ్రతుకు ఏమిటో అందరికి తెలుసు, కూర్చో అరవకుండా, నాకు అవకాశం ఇచ్చారు కూర్చోమని చెపుతున్నాను.

(గందరగోళం)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, I hope if the statement is made things go well.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- ధర్మారావుగారు మీరు కూర్చోండి నన్ను చెప్పనీయండి.

Minister for Home (Sri A. Dharma Rao):- Sir, on 18.2.94 a day light sensational robbery occurred in Gandhinagar area of Vijayawada vide Crime No. 38/94 of Satyanarayanapuram Police Station in which about 130 sovereigns of Gold and 4 Kgs. of Silver were stolen by some unknown accused. In the process of investigation the photographs of all those including Kancherla Rama Rao and his gang who were involved in robbery cases in and around Vijayawada were shown to the complaintant, Smt. V. Vijayalakshmi identified the photograph of Kancherla Rama Rao as one among those who participated in the offence. Basing on that clue efforts were stepped up for the apprehension of the said Kancherla Rama Rao and his associates. After securing the pin-pointed information Kancherla Rama Rao was apprehended along with his associates viz., Seelam Srinivasa Rao of Bavajipeta, Vijayawada-3, Manepalli Suresh alias Chinna of Ongole and Kanala Subba Rao of Singarayakonda of Prakasam district at 12 midnight on 11/12.3.1994 at Bye-Pass Road Junction near R.T.C.

*** Expunged as ordered by the Chair.

Bus-Station, Guntur. On searching the persons and the belongings of Kancherla Subba Rao and that of his associates Gold ornaments weighing about 80 sovereigns besides Silver weighing about 4 Kgs. were recovered from them. When questioned the said Kancherla Rama Rao admitted that he committed the robbery in Vijayawada on 18.2.94 along with his three associates and two others. The said Kancherla Rama Rao and all the five were brought to Vijayawada and produced before the III Metropolitan Magistrate Court, Vijayawada and remanded to judicial custody. He was involved in four murder cases, four robberies and one theft case of Nellore, Prakasam and Vijayawada City.

The allegations made by the Hon'ble Members with regard to the arrest of the accused from the house of a Minister in Guntur are baseless and malicious.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- స్టేట్‌మెంటు అయిన తరువాత నాకు అవకాశం ఇస్తామన్నారు.

Mr. Speaker:- After the statement made by the Minister.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నాపేరు ఎత్తారు కాబట్టి నన్ను చెప్పకోనీయరా? అతను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే....

శ్రీ కె. రోశయ్య:- ఇది జీరో అవర్ అంశం కాదు, వారు అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు, ఎందుకు డిసాల్వు వేశారు, మావాడు వినిపిస్తానని చెప్పినప్పుడు ఒకానొక మంత్రి పైన సభ్యసభ్యులు ఆరోపణలు చేయడం జరిగింది. He must have a chance to reply in all fairness.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఈ రోజు ఆంధ్ర జ్యోతిలో వచ్చిన క్వశ్చన్ మార్క్‌తో వచ్చిన వార్త ఆధారంగా చేసుకొని కొంత మంది గౌరవ ప్రతిపక్ష నాయకులు ఈ రోజు అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు, తమరు డిస్ అలో చేశారు. ఆ తరువాత గౌరవ సభ్యులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ గుంటూరులో ఉన్న కన్నాలక్ష్మీ నారాయణ ఇంటిలో దొరికాడని చెప్పేసి ఆయన చూసినట్లు చెప్పారు, కానీ అదే పేపర్ వార్త ఆధారంగా అయితే క్రింద విజయవాడ కమీషనర్ ఖండన ఇచ్చారు, క్వశ్చన్ మార్క్‌తో వేసిన వార్త పట్టుకొని ఇంత మంది ప్రజాప్రతినిధులు, ఫ్లోర్ లీడర్స్ గజదొంగని, దొంగని మంత్రి ఇంటిలో 70 మంది పోలీసులను ఇంటి చుట్టూ పెట్టి కమీషనర్ కన్నా లక్ష్మీనారాయణతో వీరోచితంగా పోరాడి అరెస్టు చేయడం జరిగింది. అదే కమీషనర్ నేను అరెస్టు చేయలేదు,

ఆన్టీ గుండా స్క్వాడ్ అరెస్టు చేశారు, అని స్పెసిఫిక్‌గా ఖండన ఇచ్చారు. దీన్ని గురించి ప్రస్తావించకుండా అనవసరంగా నన్ను రాజకీయంగా గుంటూరు జిల్లాలో ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక .. ఛాలెంజ్ ఈ రోజుకి అయినా కానీ, నీ మామ గాని నాపైన పోటీ చేస్తే ఛాలెంజ్, నీ బ్రతుకు ఏమిటో అందరికి తెలుసు, బస్సు స్టాండ్‌లో *** నీవైన నీ మామ అయిన గుంటూరు జిల్లాలో నా పై పోటీ చేసే దమ్ము ఉంటే ఛాలెంజ్ చేస్తాను. ఏ యింక్వయిరీకి అయినా సిద్ధమే, ఆ యింక్వయిరీలో తేలితే నా ఇంటిలో అరెస్టు చేసినట్లు తేలితే ఏ శిక్షకు అయినా బద్ధుడనే కానీ తేలకపోతే ఈ రోజు ఏ గౌరవ ప్రతిపక్ష సభ్యులు నా పేరు చెప్పి ఈ అసెంబ్లీలో అన్నారో ఈ అసెంబ్లీలోనే క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పేదాకా నేను వదలను. ఇటువంటి చీప్ రకమైన రాజకీయాలు నా పైన చల్లారంటే ప్రజలు నమ్మరు అధ్యక్షా, ప్రజలకు నేను ఎంత సేవ చేస్తున్నానో నా గుంటూరు వారిని అడిగితే చెపుతారు,

(గౌరవ ప్రతిపక్ష సభ్యుల నుంచి ఆహా ఓహో ...)

ఆహా, ఓహో కాదు. కాబట్టి నీవు అయినా నీ మామ అయినా గుంటూరు జిల్లాలో ఏ నియోజకవర్గం నుంచి అయినా సరే నా పైన పోటీ చేసి గెలవండి నేను ఛాలెంజ్ చేస్తున్నానని చెపుతున్నాను.

(గందరగోళం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నీకు డిపాజిట్ కూడా రాదు. చూస్తాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నీవైనా, నీ మామ అయినా, నీ పార్టీలో ఎవరైనా సరే.

(అంతరాయం)

11.30 ఉ. Mr. Speaker:- The matter is over now.

(అంతరాయం)

ఇప్పుడు ఆయన అభ్యంతరం లేకుండా, మీకు అవసరం అయితే ఏ శిక్ష చేస్తే దానికి రెడీ అని అన్నారు. ఆయన సమాధానం చెప్పారు. నేను మీ పేరు తీసుకున్నందుకు అనడం లేదు. ఆయన యిచ్చిన ఛాలెంజ్ గూర్చి...

(అంతరాయం)

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, ఎవరు మాట్లాడేది అన్నది కాదు, వారన్నారు *** అని, అది ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- అలాగే ఆ *** అన్న పదం ఎక్స్‌పంజ్ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, *** అన్న పదం గౌరవప్రదంకాదు,.... ప్లీజ్ వినండి *** అన్న పదం గౌరవ ప్రదం అయింది/కాదు సరే. మరి *** అన్న పదం గౌరవ ప్రదమ్మైనదా? *** అన్నది చిన్నదే కదా? పేపర్లో పడ్డ *** అన్న దానిని ఒక మంత్రిపై పెట్టాలనీ,ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేకుండా, విచారణ చేయకుండా వారు *** అంటే పాపం ఆయన చిన్నవాడు కాబట్టి, నీకంటే వయస్సులో *** అన్నాడు, అందులో తప్పు ఏమి వుంది. మరి నిన్ను ఘరానా *** అనాలా?

(అంతరాయం)

ఇప్పుడు *** వుంచి *** తీసివేస్తున్నారా? లేక రెండూ కూడా తీసేస్తున్నారా? లేక *** ఉంచుతున్నారా? ఏమిటి మీ రూలింగు?

మిస్టర్ స్పీకర్:- రెండూ తీసి వేస్తున్నాను. సభా సంప్రదాయం ప్రకారం రెండూ మంచివి కావు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- ఇప్పుడు ప్రజలంతా ఈ సభలో తామెన్నుకున్న సభ్యులలో *** వున్నారని అర్థం చేసుకుంటారు. వుండనీయండి. ఎందుకు తీసి వేస్తారు? ఈ సభలో వున్న సభ్యులు యిలాంటి వాళ్ళని వాళ్ళను బాధ పడనీయండి. వుండనీయండి. రెండూ వుంచండి.

శ్రీ కె. రోశయ్య:- జనానికి ఆ రకమ్మైన బాధ వుండవలసిందే. ఒకటి వుంచి ఒకటి తీసివేయమనడం లేదు. ఏది వుచితం అనుకుంటే, వారు అటువైపు నుంచి మాట్లాడారా? యిటు వైపునుంచి మాట్లాడారా అన్నది కాకుండా ఏది ధర్మం అని అనిపిస్తే దానిని చేయండి. ప్రత్యేకంగా మీకు ఏమీ చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్:- సభ్యులపైన ఆరోపణలు వుండాలి. సభాసాంప్రదాయాలు అందరికి తెలియాలి. కనుక వాటిని వుండనీయండని వారు అంటున్నారు.

---

*** Expunged and ordered by the Chair.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మన శాసన సభలోని సభ్యతా సంస్కారాలను గూర్చి ప్రజలు తెలుసుకోవాలి. వాటిని వుండనీయండి.

శ్రీ కె. రోశయ్య:— సభ్యతా సంస్కారాల గూర్చి అందరికీ వుండాలి. ఇందాక వారు *** అన్నప్పుడు మీకు చివుక్కుమనిపించనేలేదా? అంతకన్నా చిన్నపదం అంటే ఆయనకు అంత బాధ కలుగుతున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— నేను రోశయ్యగారిని అనడం లేదు. దయచేసి వినండి. వాళ్లనుకున్న *** *** అన్న పదాలు వుండనీయండన్నాను.

మిస్టర్ స్పీకర్:— ప్రజలు మీద వుండి వింటూనే వున్నారు. చూస్తూనే వున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— నేను మంచి వుద్దేశ్యంతో చెప్పాను. అంతకు ముందువి వుంటే ఫర్వాలేదు. కానీ ఈ *** *** అన్న పదాలన్నీ వుండాలి, వాళ్లకు తెలియాలి అని రాఘవ రెడ్డిగారు అంటే రేపటి నుంచి పోలీసు వాళ్ళు మన వెంట పడితే మన గతి ఏమిటి? మీరు ఈవేళ వాళ్లనుకున్నవే అన్నీ వుంచండి బుక్‌లెట్స్ చేసి సంబంధిత ఎం.ఎల్.ఏ లకు పంపించండి. దానికి అయిన ఖర్చును మొత్తం ఆయా యం.ఎల్.ఏల జీతాలనుంచి కట్ చేయండి.

మిస్టర్ స్పీకర్:— సభాగౌరవమును కాపాడవలసిన బాధ్యత మీకున్నా లేకపోయినా నాకు వుంది. ఆయన పేరు తీశారు. అందుకు ఆయన సమాధానం చెప్పారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— నేను సమావేశాన్ని మీ యిద్దరికే అవకాశం యిచ్చి నడుపవలసిన అవసరం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— ఇదంతా వింటూ వుంటే, అందులోని పదాలు రాఘవ రెడ్డిగారూ, మా మిత్రులు విద్యాసాగర రావుగారూ వాళ్లిద్దరు కూడా ఒక్కసారి *** *** మీద యింత ప్రేమ వచ్చి, ప్రజలమీద పోలీసుల మీద యింత ప్రేమ వచ్చి వారు చెపుతూ వుంటే నాకు యిదివరలో జరిగింది ఒకటి గుర్తుకు వచ్చింది. గతంలో అంటే అప్పుడుమనము ఆ ప్రక్కన వున్నాం, అవతలి వారు యీ ప్రక్కన వున్నారు. అప్పుడు అసెంబ్లీలో మహబూబ్‌నగర్‌లో డా.డి.టి. నాయక్ అనే యస్.పి వుండే వారు. నీతికి నిజాయితీకి పెట్టింది పేరు. అప్పుడు తెలుగుదేశం మంత్రిగారి యింటి మీద రైడ్ చేసి చూస్తే, ఆయన ఇంటిలో బాంబులూ, తుపాకులూ, ఒక ఖూనీకోరునూ అరెస్టు చేసి తీసుకు వస్తే, వాళ్ళు అలాచేసిన యస్.పిని 24 గంటల లోపు ట్రాన్స్‌ఫర్ చేశారు. 24 గంటలలోపు ట్రాన్సఫర్ చేశారు. ఆ విషయం అందరికీ తెలుసు. ఈ విషయాన్ని బోడేపూడివారు కాదంటారా?

*** Expunged as ordered by the Chair.

చెప్పండి. జిల్లా మొత్తంలో ఎప్పుడూ జరగనంతటి విధంగా ప్రజలంతా కూడా ఈ విషయంపై మొట్టమొదటిసారిగా ఆరోజున పెద్ద ఎత్తున నిరశన ప్రదర్శన చేస్తూ ధర్నా నిర్వహించారు. బంద్ నిర్వహించారు. అందుకు తోకముడిచి వెంటనే ఈ పని చేసిన, ట్రాన్స్‌ఫర్‌ను క్యాన్సిల్ చేసి అక్కడ ఒక నెలరోజులు వుంచుకున్నారు. మరి అలాంటి వీరు ఈ రోజు నీతులు వల్లిస్తూ, *** *** అంటున్నారు. మరి ఆనాడు చార్జ్ షీట్ పెట్టారు. ఈ రోజు ఒక అసత్యాన్ని యిలా యిక్కడ పెట్టడం బాగులేదు. నిజంగా యిది ఏమీ బాగులేదు. మీరు ఈ శాసన సభా స్థాయిని దిగజార్చకండి అని మొదటి నుంచీ మనవి చేస్తున్నాను. పత్రికల్లో ఎన్నో వస్తూ వుంటాయి. వాటిని ప్రతిదానినీ శాసన సభలోపెట్టి మాట్లాడుతూ వుండటం, పద్ధతికాదు. అందులోనూ క్వశ్చన్ మార్క్‌తో వున్న దానిని మంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తాం అన్నా, యివ్వనివ్వకుండా యిదేం పద్ధతి? దానితోబాటు పత్రికలో ఖండన కూడా వుంది. వాళ్ళు అది చదివారా? కనుకు గౌరవ సభ్యులను శాసన సభా గౌరవాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాను. మనం సమిష్టిగా మన, సభా, మీ గౌరవాలను కాపాడుదాం. అలాంటి పద్ధతిని అవలంభించవలసిందిగా అందరినీ కోరుతున్నా. కనుక మీరు దీనిని కొంత రెగ్యులేట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను నోటీసు యిచ్చాను. తరువాత రైడ్ చేశాను. పేరు చెప్పడం కాదు. డైరెక్టుగా కమీషనరుగారు 70 మంది పోలీసులతో పోయి రైడ్‌చేశారు. నేను ఒక్కటే చెపుతున్నా సిగ్గులేక ప్రభుత్వం హైదరాబాదునుంచే ఫోన్ చేయించి ఎవరి దగ్గరో దొరికారని కేసు బుక్ చేశారు. ఈ ప్రభుత్వానికి ఏమాత్రం సిగ్గు లేదని మీకు నేను తెలియజేస్తున్నాను. దొంగసారాను ఎవరు కాస్తున్నారు? గంజాయినీ ఎవరు తెస్తున్నారు? ల్యాండు గ్రాబింగ్ ఎవరు చేస్తున్నారు? అవన్నీ మీకు తెలుసు. ఎవరు ఆర్‌టిఓను ఎవరు కొట్టారు? యివన్నీ దేశానికీ ప్రజలకూ తెలుసు. రేపు రాబోయే ఎలక్షన్స్‌లో మీ రెవరికీ డిపాజిట్‌కూడా రాదని నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- ఇది అడ్జోర్న్‌మెంట్ మోషన్ మీద ఎందుకు ఎలవ్ చేయలేదన్న దానిపై తీసుకున్న అవకాశం. దాని ప్రాధాన్యత గంగలో కలిసిపోయి యిప్పుడు ఈ ఆరోపణలూ, ప్రత్యారోపణలూ వస్తున్నాయి. ఒకసారి చంద్రబాబునాయుడు ఆరోపణ చేశారు. ఇవతలివైపునుంచి తిరిగి సమాధానం చెపుతూ వారు కొన్ని ఆరోపణలు చేశారు. ఇక అయిపోయింది. నోటీసు అన్నది అడ్జర్న్‌మెంట్ మోషన్‌మీద మాట్లాడడానికి గానీ, ఎలిగేషన్ చేయడానికి కాదు. అధ్యక్షా, ఒకరు ఆరోపణ చేస్తే వేరొకరు సమాధానం చెప్పడం, వారు చెపితే వీరు చెప్పడం జరుగుతోంది. సబ్జెక్టు నుంచే ఎక్కడెక్కడికో వెళుతున్నారు. నా పాయింటాఫ్ ఆర్డరు ఏమిటంటే విషయాన్ని కంటిన్యూ చేస్తూ అడ్జోర్న్‌మెంట్ మోషన్ డిబేటా చేసిన దానిని గూర్చి...

(అంతరాయం)

---

*** Expunged as ordered by the Chair.

11.40 ఉ. అధ్యక్షా ! ఆయన మాట్లాడుతున్నప్పుడు మేము కూర్చున్నాము. తిరిగి మేము మాట్లాడుతున్నప్పుడు కూర్చొనే యోగ్యత లేకపోతే ఎట్లా? ఎడ్జర్నమెంటు మోషన్ ఎలా చేయాలి మీకు నవ్వు చెప్పెదానికి ప్రయత్నం చేసే సందర్భంలో గవర్నమెంటుకు సిగ్గు లేదు అంటాడు, గవర్నమెంటుకు లేకపోవడం ఏమిటి? సిగ్గు ఉన్న వారికి సిగ్గు సంగతి తెలుస్తుంది. ఏమీలేని వాళ్ళకి ఏమీ తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్:- మళ్ళా అవకాశం ఇచ్చే దానికన్నా క్లోజ్ చేద్దాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా! ఈ విషయం ప్రక్కదారి పడుతుంది. వారు పోటీ ఎట్లా అయినా చేస్తారు. శ్రీ పి.వి. నరసింహారావుగారు టిక్కట్టు ఇస్తే వాళ్ళు పోటీ చేయవచ్చు. శ్రీ రామారావు టిక్కట్టు ఇస్తే ఇంకొకళ్ళు పోటీ చేయవచ్చు ప్రజలు తేలుస్తారు. Let us not worry about all these things. First of all, we are going to learn within six or seven months. పరిస్థితి ఇట్లా ఉంటే ఇంకా ముందే ఎన్నికలు రావచ్చు, మాకు అట్లా అర్థం అవుతుంది. మేము 304కి నోటీసు ఇచ్చాము. దీనికి కూడా నోటీసు ఇచ్చాము వారి మీద మూవ్ చేద్దామని 281 క్రింద ఇచ్చాము అయినా సరే పరస్పరం అనుకొన్నారు. రికార్డులో ఉంచండి ఫర్వాలేదు. *** ఇవి అన్నీ అనుకొన్నారు. ఇప్పుడు వారు పోటీ చేస్తారు. డిపాజిట్లు పోగొడతామని ఛాలెంజి కూడా ఉంచుకోండి మేము వారికి వీరికి చెప్పే పరిస్థితులలో లేము. ఇందాక శ్రీ రోశయ్యగారు చెప్పినారు మేము అంగీకరించాము. మేము 304 ఇచ్చాము ఉండనీయండి ఎందుకంటే, if this Government is sincere about the arrests 4 రోజుల క్రితం అరెస్టు చేసినటువంటి ఒక, notarious gangster and robber గురించి స్టేటుమెంటు ఇవ్వాలి కదండి. అందుకని మేము 304 ఇచ్చాము. ఎడ్జర్నమెంటు మోషన్ డిస్ఎలో ఎట్లాగు చేస్తారని మాకు తెలుసు. అందువల్ల 304 please allow a full fledged discussion. Whether the Government is sincere or not...

మిస్టర్ స్పీకర్:- మీరు మొదలే ఎడ్జర్నమెంటు మోషన్ కాగానే అడిగితే బాధలేకపోను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరికి ఇవ్వాలి ఇప్పుడు ఇచ్చాను కదా

Sri P. Nageswara Rao:- Sir, Please accept our 304, so that... శ్రీ కంచెర్ల రామారావు ఎవరు, ప్రూవ్ చేయడానికి సఫిషియంటు ఎవిడెన్సు ఉంటుంది. గుంటూరులో ఉన్నటువంటి వాడ్ని విజయవాడ, ఏలూరు పోలీసులు వెళ్ళి అరెస్టు చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఇవి అన్నీ చర్చిద్దాము అందుకని మా 304 అంగీకరించండి. The Home Minister can come out with an answer. Let it be disscussed Sir.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- మీరు 304 ఇవ్వండి

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా! ఇచ్చాము We will prove it beyon doub

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా! నేను చాలా గౌరవంగానే మాట్లాడతాను. గౌరవం తప్పి మాట్లాడను. గౌరవనీయులైన చంద్రబాబునాయుడుగారు లేచి 70 మంది పోలీసులతోటి నాయింటి దగ్గరకు సి.వి. విజయవాడ వచ్చారు అన్నారు. నాఇల్లు ఊరు చివర లేదు. వీళ్ళకు లాగా బంగళాలు, కోటలు కాదు. ఊరు నడిబొడ్డున 100 గజాలలో ఉన్నటువంటి ఇల్లు. మీళ్ళకు లాగా కోటలు నాచారంలో స్టూడియోలు కాని ఎక్సెక్యూటివ్గా ఏమీ లేదు. నా ఇల్లు చిన్న ఇల్లు, కాని ఈ మధ్యలో ఎవరు దొంగలను పోషిస్తున్నారు. ఎవరు *** పోషిస్తున్నారు. ఈ మధ్యనే గుంటూరులో జరిగినటువంటి రైతు సదస్సులో వచ్చిన మహిళల మీద కార్యకర్తలు పడి ఆడవాళ్ళ మెడలో ఉన్న చైనులతో సహా తీసుకొని వెళ్ళారు. ఈ పెద్ద మనిషి మద్రాసులో ఉన్నటువంటి ఒడియార్ దగ్గర చంద్రబాబునాయుడుగారు 3 కోట్ల రూపాయలు తీసుకొని బాటిలింగ్ యూనిట్ పెట్టిస్తామని చెప్పి తీసుకొన్నారు. ఒడియార్ ఇతన్ని కట్టేసి తీసుకొని వెళ్ళుతున్నప్పుడు బాటిలింగు యూనిట్ ఎలా చేసినారు లేకపోతే బాటిలింగు యూనిట్ ఎందుకు పెట్టినారు. ఎందుకు తీసివేయవలసి వచ్చింది సమాధానం చెప్పమనండి. కొన్ని కోట్ల బాటిల్సు ప్రక్కన పెట్టాల్సిన అవసరంఏర్పడింది. ఇంకా దొంగ సారాయి గురించి మాట్లాడడం లేకపోతే దొంగ సొత్తు తీసుకోనే అలవాటు ఉంది కాబట్టి దొంగలను గురించి మాట్లాడారండి. పచ్చకామెర్లు వచ్చిన వారికి దేశం అంతా పచ్చగా కనబడుతుంది అన్నట్లు వీళ్ళకు ఆ అలవాట్లు ఉన్నాయి. దొంగ సారాయి అమ్మించడం. దొంగ బాటల్ యూనిట్పెట్టడం, మద్రాసు ఒడియార్లాంటి పెద్దల దగ్గర డబ్బు తీసుకొనడానికి ఈ అలవాట్లు వీళ్ళకు ఉండబట్టే ఈ రోజు ప్రతిసారి లేచి మాట్లాడుతున్నాడు. అవే గుర్తుకు వస్తున్నాయి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా! నేను ఎడ్జర్నమెంటు మోషన్ ఇచ్చాను. 304 ఇచ్చాను. తమరు జీరో అవర్లో మట్లాడినిస్తాను అన్నారు. అది ఉండనీయండి ఇది ఉండనీయండి అనే పద్ధతిలో పోవడంలేదు. నేను మనవిచేసేది ఏమిటంటే ఒక గజదొంగను బస్సు స్టాండులో అరెస్టు చేస్తే ఆ వార్త 4 రోజుల దాకా పేపర్లోరాలేదు. స్టేటుమెంటు కూడా ఇవ్వలేదు. కాని 304 ఇచ్చాను దానిని చర్చించాలని.ప్రభుత్వం యొక్క మంచిచెడ్డలు ప్రజలు తెలుసుకొంటారు. అపోజిషన్ వాళ్ళ పద్ధతి తెలుసుకొంటారు. వాళ్ళ పద్ధతి తెలుసుకొంటారు. ఇలాంటి గజదొంగ అక్కడ ఏ పరిస్థితిలో ఉంది, నేను పోలీసు ఆఫీసరును అభినందిస్తున్నాను ఆగజదొంగను పట్టుకొన్నందుకు. దయచేసి 304 అవకాశం ఇవ్వండి. ఆ విషయం చర్చించాలి తమరు ఇస్తారని ఆశిస్తున్నాను. ఆమోదించండి.

మిస్టర్ స్పీకర్:- ప్రజలు ఇద్దరిని తెలుసుకోవాలి. ప్రజలు మాత్రం సంతోష పడుతున్నారు. ఈ డిస్కషన్కు.

(అంతరాయం)

మీరు ఎలా వేయమంటున్నారు. ఇవి అన్నీ రాఘవరెడ్డిగారి బాధ మీ బాధ చూచాను నాకు అర్థం అయింది. ఏమీ ఎలా చేయాలో నాకు అర్థం కావడంలేదు.

(అంతరాయం)

మీరు కొద్దిగా అర్థం చేసుకోవాలి సమాధానం చెప్పమన్నారు. కొన్నిటిలో పొరపాటు చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా! పొరపాటు నేను ఏమీ మాట్లాడలేదు. తమకు సలహా చెప్పాను. వారికి ఎన్ని సార్లు ఇస్తారో మీరు ఇప్పడే డిసైడ్ చేయండి. కొన్ని రౌండ్లు ఉంటాయి ప్రతి గేములో కూడా. వారికి రెండు సార్లు ఇచ్చారు. వీరికి రెండు సార్లు ఇచ్చారు. వాళ్లకు మూడు సార్లు ఇస్తారా? వీరికి మూడు సార్లు ఇవ్వండి. ఈక్వెల్‌గా రౌండ్సు ఇవ్వండి. అయనకు ఎన్ని రౌండ్సు ఇస్తారో మీరు లెక్కసుకోండి ఇప్పుడు 3వ సారి ఇస్తున్నారు. మరల మూడవసారి ఇవ్వండి. ఒకరికి నాలుగు సార్లు ఒకరికి మూడు సార్లు ఇవ్వడం న్యాయం కాదు అని మాత్రం చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మరి వారు సమాధానం చెప్పమంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా! ఏదిఅయితే ఇప్పుడు చెప్పారో నడి రోడ్డులో వాళ్ల ఇల్లు ఉంది. పోలీసులు పోయిన మాట వాస్తవం. అక్కడా అతన్నిఅరెస్టు
1.50 చేసినారు జుడీషియల్ ఎంక్వయిరీ వేయమనండి, మొత్తం తెలుతుంది. నేను వ్యక్తిగతంగా
ఉ. పోవడంలేదు. వారు కామని వ్యక్తిగతంగా వస్తున్నారు. నేను ఒకటి చెబుతున్నాను. వడయార్ ఎవరో మనకు తెలియదు. దినదినానికి ఒక ఎలిగేషను పెట్టుకొంటున్నారు. ఒకవేళ వడయార్‌కు ఎవరు డబ్బులు ఇచ్చారో, సమరసింహారెడ్డిగారు ఇచ్చారో, ఎందుకు ఇచ్చారో ఎస్టాబ్లిష్ చేసి మీరు ఏ యాక్షను తీసుకోగలుగుతారో ఆ యాక్షను తీసుకోమని కోరుతున్నాను.

(ఇంటర్ప్షన్సు)

ఇదే హౌసులో ఆ రోజున కాని ఈ రోజును కాని నేను వ్యక్తిగతంగా మాట్లాడటం లేదు, ఇస్యూ బేస్డుగా మాట్లాడుతున్నాను. గంజాయి వ్యాపారం చేస్తూ ఉంటే ఆ విషయం బైట పెట్టాము, దొంగసారా అమ్ముతూ ఉంటే ఆ విషయాలు బైట పెట్టాము, లాండు గ్రాబింగు జరుగుతూ ఉంటే ఆ విషయం బైట పెట్టాము. ఈవేళ ఒక *** వారి ఇంటిలో పట్టుపడితే ఆ విషయం చెప్పాము తప్ప ఇంకొక విషయం కాదు సార్. ఆ విషయం ఈ పార్టీ గుర్తు పెట్టుకుంటే బాగుంటుంది. మీకు ధైర్యం ఉంటే, మీకు నమ్మకం ఉంటే మీరు అసెంబ్లీని డిజాల్వు చేయండి. ఎన్నికలకు పోదాము, మీకు డిపోజిట్ వస్తుందేమో చూడండి. ఎవరు ముఠానాయకులో, ఎవరు కులద్వేషులో ఈవేళ మీ ఎమ్.పి చెబుతున్నాడు. మీ ఎమ్.ఎల్.ఏలు చెబుతున్నారు. మీరు దొంగలని చెబుతున్నారు. ఇంకా మీరు మాట్లాడుతున్నారు సిగ్గు లేకుండా. మీరే తేల్చుకోండి.

(ఇంటర్ప్షన్సు)

*** Expunged as ordered by the Chair.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:-అధ్యక్షా! ఇదంతా ఎందుకు వచ్చిందంటే ఆయన ***

(ఇంటర్రప్షన్స్)

Mr. Speaker:- It need not go to the record. I do not allow this.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- *** నేను తప్పు అన్నానా?

Mr. Speaker:- It is not good on your part. I have to expunge. It does not look nice.

(ఈ సమయంలో శ్రీమతి ఈపూరి సీతారామమ్మ, శ్రీమతి పి. అరుణమ్మ, శ్రీమతి డి. నాగావలి స్పీకరు దగ్గరకు వెళ్ళిరి)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నేను ఏమీ తప్పు అన్నాను *** నేను బైట పెట్టాలనే ఉద్దేశంతో ఆ రోజునుంచి ....

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మనందరినీ చూసి ప్రజలు నవ్వుతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- కరిచెర్ల రామారావు ఎవరో నాకు తెలియదు. చంద్రబాబు నాయుడుకు ఆయనతో సంబంధం ఉందేమోనని నాకు అనుమానం వస్తున్నది. ఆయన ఎవరో నాకు తెలియదు. అరెస్టు చేసిన విషయం నాకు తెలియదు. ఆ విషయం చంద్రబాబునాయుడుకు తెలుసు కనుక చంద్రబాబునాయుడే చేయించి ఉంటాడని నాకు అనుమానం వస్తున్నది. ఈ రోజున ఆయన ఎవరో నాకు తెలియదు. ఎప్పుడు అరెస్టు చేసారో నాకు తెలియదు. ఇప్పుడు నేను పేపరులో చూసి హోం మినిస్టరుగారిని కనుక్కుంటే 11వ తేదీ అర్ధరాత్రి రోడ్డు మీద అరెస్టు చేసారని చెప్పారు.

(ఇంటర్రప్షన్స్)

Mr. Speaker:- I have expunged it. I have already.. *** I have already said that. లక్ష్మీనారాయణగారూ కూర్చోండి. అనవసరంగా మీకు మీరు అనుకున్నారు.

*** Expunged as ordered by the Chair.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ప్రమాణం చేసి చెబుతున్నాను. ఈ పత్రిక అతనిని ఆయన కూర్చోబెట్టి వ్రాయించాడు, కాదేమో చెప్పమనండి. నేను ప్రూవ్ చేస్తాను.

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- రామారావుగారి గురించి ఆయన మాట్లాడింది. I expunged it.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- చంద్రబాబు నాయుడుగారు ఎన్ని మర్డర్లు చేసాడో, ఎన్ని దొంగతనాలు చేసాడో ఆయనకే తెలుసు.

మిస్టర్ స్పీకర్:- ఎవరు మాట్లాడినా నాకు సంబంధం లేదు.

(ఇంటర్రప్షన్స్)

అందరూ చూస్తున్నారు. పొరపాటున మీరిద్దరూ మాట్లాడుకుంటారు. పోడియంలో కూర్చొని అధ్యక్షా, ఇది అయింది, మీరు చెప్పండని అంటారు. ఇదెక్కడి రూలో నాకు అర్థం కాదు. This is the courtesy, that I have to know from the Members.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి (సంగారెడ్డి):- అధ్యక్షా, ఉదయం నుంచి జరుగుతున్నటు వంటి సభా వ్యవహారాలు చూస్తూ ఉంటే బాధాకరంగా ఉంది. ఇంతటితో ఆపివేసి నెక్స్టు ఐటం తీసుకోండి. ఏ ధోరణిలో పోతున్నామో చూడండి, అది ఎవరికీ మంచిది కాదు. సబ్జక్టు వివరాలలోకి పోదలచుకోలేదు. ఎవరికి వారు కంట్రోలు చేసుకొని వేరే సబ్జక్టు తీసుకుంటే బాగుంటుంది. ఈ సమస్య ఇక్కడికి సమసిపోవాలి. భరించలేని పరిస్థితికి వచ్చాము. దానిని మళ్ళీ చర్చించుకొనడం మంచిది కాదు. అక్కడికి మానివేసి నెక్స్టు ఐటంకు వెళ్ళండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు నేనేమి చేయాలి చెప్పండి. సభ్యులకు ఒక రిక్వెస్టు. దీనిమీద ఎవరూ మాట్లాడవద్దు. ఇక జీరో అవర్ అని ఎవరూ అడగవద్దు. నేను 304 కు వెళుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, మీరు కూడా ఈ సభలో 1984 నుంచి ఉన్నారు. అప్పుడప్పుడు ఇటువంటి చిన్న సందర్భాలు జరిగితే ఎవరో ఒకరు చెబితే సభా కార్యక్రమాలు నెరవేర్చేవారు. ఇప్పుడు హద్దుకు మించిపోయాము. ఇక్కడ ఆపివేయాలి. నేను మొత్తం హౌసుకు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను. మెరిట్సులోకి పోకుండా నెక్స్టు ఐటం తీసుకోవాలని కోరుతున్నాను. ఈ సమస్యను ఎవరూ లేవనెత్తకుండా తమరు చూడండి. నెక్స్టు ఐటంకు పోవడం మంచిది. కొంత మందికి జీరో అవర్ దొరకలేదన్నా

రేపు మంచి వాతావరణంలో జీరో అవర్ రెయిజు చేయవచ్చు. ఎజెండాలోని నెక్స్టు ఐటంకు పోండి. కార్యక్రమాలు సాగించాలి. మాలాంటి వారు కూర్చొని భరించలేని పరిస్థితి రానివ్వవద్దని తమతో కోరుతున్నాను. అందరికీ నా విజ్ఞప్తి. చేతులెత్తి అడుగుతున్నాను. మీరు దయచేసి ఇప్పటికైనా మానివేయండి. పర్సనల్ ఎలిగేషన్సులో ఒకరికన్నా ఒకరు పదజాలం వాడుకునే అవసరం లేదు. ఎజెండాలోని నెక్స్టు ఐటం తీసుకోండి. ఏమైనా జీరో అవర్ మిగిలిపోతే రేపు ఇంకొక సందర్భంలో రెయిజ్ చేయవచ్చు. దయచేసి మొత్తం హౌసు వింటుందని ఒక సీనియర్ సభ్యునిగా అప్పీలు చేస్తున్నాను. అందరూ వింటారని ఆశిస్తూ సభ నెక్స్టు ఐటం తీసుకోవాలని కోరుతున్నాను.

(ఇంటర్రప్షన్సు)

శ్రీ కె. విద్యాధరరావు:- నో, నో.

మిస్టర్ స్పీకర్:- ఫ్లోర్ లీడర్సు కూడా కంట్రోలు చేసుకోలేరు.

Sri K. Vidyadhara Rao:- Sir, an allegation has been made when he was the Excise Minister (ASHOKA GAJAPATHI RAJU) about an incident by Sri K. Laxminarayana...

మిస్టర్ స్పీకర్:- శ్రీ రామచంద్రారెడ్డిగారు ఇక్కడికి అపమన్నారు. ఆయన మాట వినకపోతే ఎలాగ?

Sri K. Vidyadhara Rao:- It indirectly reflects Ashok, because he was the Excise Minister at that time. Everything was shown and the file was placed on the Table of the House.

శ్రీ అశోక్‌గజపతిరాజుగారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీ ఫ్లోర్ లీడర్సుతో కూడా నేను బాధ పడుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను ఒక మనవి చేస్తున్నాను. శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పినటువంటి మాటను మేము సీనియర్ సభ్యులముగా, అనుభవం కలిగినటువంటి వారముగా - ఎవరికి ఏమి ఉన్నప్పటికీ - అంగీకరిస్తున్నాము.

శ్రీ కె. విద్యాధర రావు:- ఇప్పటివరకు ప్రోత్సాహంచేసి ఇప్పుడు సీనియర్ సభ్యులు అని చెబుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఎవరి రియాక్షన్సు వారు చెబుతున్నారు. రామచంద్రారెడ్డిగారి సూచనను మావైపునుంచి మేము అంగీకరిస్తున్నాము. మేము చెప్పవలసినవి ఉన్నా - చంద్రబాబునాయుడుగారు ఎలక్షన్సు పెట్టాలని సవాలు చేసారు. నేను దానికి సమాధానం చెప్పాలి న్యాయంగా. కాని ఇప్పుడు నేను సిద్ధంగా లేను. వదలివేస్తున్నాను. ఇంకొక సందర్భం వచ్చినప్పుడు ఈ సవాళ్లకు, ఈ మీసాలు వెలివేయడానికి జవాబు చెబుతాను. కాని ఈ సందర్భంలో సభ వాతావరణాన్ని చెడగొట్టడానికి మరల నేను లేచి ఇస్యూలో జాయిన్ కావడం లేదు. I am reserving my right.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ స్పీకర్:- శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పిన సలహా మీకు ఎవరికీ ఇష్టం లేదు. మన గుణాలను చూసి ప్రజలు సంతోషపడాలి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- నేను ఆ సలహాను పాటిస్తూ మాట్లాడతాను.

(ఇంటరప్షన్స్)

.00 ఉ. మిస్టర్ స్పీకర్:- వారు చెప్పిన సలహాను నేను ఒప్పుకుంటున్నాను. రేపు జీరో అవర్‌లో మాట్లాడండి లేదా ఎల్లుండి మాట్లాడండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- నేను వ్యక్తిగత ఆరోపణలు చేయటం లేదు. ఆడవాళ్ల పేర్లు తెచ్చే పద్ధతి ఏ రకమైన పద్ధతితో, ఏమి విజ్ఞతో, అది వాళ్లకే వదలివేస్తున్నాను. అంతకంటే దారుణం లేదని, అది సహించరానిదని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రామచంద్రారెడ్డిగారు చెప్పిన దానికి మేము కట్టుబడి వుంటాము. అయినప్పటికీ, వాతావరణం ఈ విధంగా కొనసాగించడం మాకు చాలా బాధాకరంగా వుంది. మీరు 304 ప్రారంభించిన తరువాత మేము ఇందులోకి వస్తాము. అంతవరకు మేము వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేసిరి)

శ్రీ కె. విద్యాధరరావు:- రేపు, ఎల్లుండి సభ లేని కారణంగా - ఒక ఆర్.డి.ఓ. మీద ... Sir, an attack has been made on Government official while discharging his duty. The issue cannot be delayed, because there is no House for the next two days. So, I insist on raising this issue during Zero hour.

మిస్టర్ స్పీకర్:- నాకు సభ నడపాలని వుంది. జీరో అవర్ నడిపిస్తే మరల ఇదే కదా. పెండమోనియం, మరల తిట్టుకునుడే.

శ్రీ కె. రోశయ్య:- జీరో అవర్ రూల్సులో లేదు. బ్ద కన్వెన్షన్ పెట్టుకున్నదే. రామచంద్రారెడ్డిగారు ఈ రోజు వద్దని అన్నారు. స్పీకర్‌గారి సలహాను తీసుకొని. మేము సర్దుకొనడానికి తయారుగా వున్నాము. రామచంద్రారెడ్డిగారు సలహా ఇచ్చారు. దాని ప్రకారం వెళ్ళుదాం.

Mr. Speaker:- No, when they do not need Zero Hour, you can go to 304 and you can say ... జీరో అవర్, ఒక 304కు వెళ్ళుదాం.

శ్రీ కె. విద్యాధరరావు:- రేపు, ఎల్లుండి సభ లేదు. Sir, a Government Official while discharging his duties has been attacked. He has been forced to make a statement again this week. He has given a complaint to Addl. Superintendent of Police. That is the issue which has been brought to your notice because it is consequent which we have already foreseen that such thing will take place. We have warned in this House. Inspite of our advance warning, the Government has not taken any action. ప్రివెంటివ్ యాక్షన్ ఎందుకు తీసుకోలేదు. మేము ఏమైతే వూహించామో అదే జరిగింది.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Let them mention and stop it.

Sri K. Vidyadhara Rao:- I do not want to be educated by my friend Sri Samarasimha Reddy. సంగారెడ్డి ఆర్.డి.ఓ.గారు, తిరుపతి రెడ్డిగారు ఎవరయితే ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మెన్షన్ చేసి వదలిపెడితే ఏమీ లేదు.There is no answer in Zero Hour.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- జీరో అవర్‌లో ఆయన ఒక అంశాన్ని మెన్షన్ చేశారు. ఫినిష్. There ends the matter. There is no need to take up the matter. బాగా వుంది, అంతవరకు. కాని దాని మీద లంబా చౌడా ఉపన్యాసము చేయడం ఇదెక్కడి సంప్రదాయమండి. ఇదేమిటండి? Sir, I am not interested

in educating him. Because he is beyond the reach of repairs. He is totally incorrigable. So, I do not want to educate him at all.

శ్రీ టి. జనార్థన్:- ....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- You have no right to ask me first.. You cannot .... Do not try to go like that.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏమి చేస్తాం సార్. మంత్రులు రెచ్చగొడుతూ వుంటే.

మిస్టర్ స్పీకర్:- వారేమీ రెచ్చగొట్టలేదు. క్వశ్చన్ అవర్ సరిగ్గా యూజ్ చేయడం లేదని అంటున్నారు. అంతే.

శ్రీ కె. విద్యాధరరావు:- వారి మాట అర్థం చేసుకుంటే సరిపోతుంది. నిముషానికి ఒకసారి మంత్రిగారు అవకాశం తీసుకొని ఆరోపణ చేస్తున్నప్పుడు, అది ఆయన విజ్ఞతకే వదలిపెడుతున్నాను. ఆ మహానుభావుడు అది తెలివి తేటలతో తనే గొప్పని అనుకుంటే ఆయన విజ్ఞత ఆయనకే వదలి పెడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇది మీ జీరో అవర్.

Sri K. Vidyadhara Rao:- Sir, Sri Samarasimha Reddy made an allegation against me. Why do you allow those sarcastic remarks into the record.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఎట్లా మెన్షన్ చేస్తారో తమరే చెప్పండి.

Sri K. Vidyadhara Rao:- Sir, every one of us is capable of making sarcastic remarks. But I do not want to stoop to that level. సంగారెడ్డి ఆర్.డి.ఓ. తిరుపతిరెడ్డిగారు ఎవరయితే మరూర్ పాల్వవంచ గ్రామంలో ఈ నాడు అక్కడ గంజాయి పెంచుతున్నారన్న ఆరోపణ మీద కలెక్టరు ఆదేశాల మేరకు ఎంక్వయిరీ చేయటానికి వెళ్లి, ఎవరయితే స్థానిక సభ్యుడి భూమిలోనే గంజాయి పెంచుతున్నారని నివేదిక ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందో, దానిపై శాసన సభలో చర్చ కూడా జరిగింది. దాన్ని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాము. ఆర్.డి.ఓ.పైన మంచి నీరు పరిష్కారము కోసము సంగారెడ్డి, జిల్లా శాసన సభ్యులు అంతా చర్చించడానికి వచ్చినప్పుడు, అక్కడ నారాయణఖేడ్ శాసన సభ్యులు

కిష్టారెడ్డిగారు ఆర్.డి.ఓ.మీద దాడి చేస్తే కూడా ఆనాడు విఠల్‌రెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారు ఇదీ మంచిది కాదని హెచ్చరించడం జరిగింది కూడా. కానీ శాసన సభలో జరిగినా అంతటితో వదలిపెట్టకుండా, అక్కడ మోరితే అనే గ్రామానికి మంచినీరు పరిష్కారము కోసము ఆర్.డి.ఓ. అక్కడకు వెళ్ళితే, దాదాపు 120 మంది నిన్న ఒక లారీలో దాని నెం.ఏ.పి.పి. 1110 అదేవిధంగా రెండు జీపులు, అందులో ఒక జీపు ఏ.పి.పి. 6789– ఈ జీపు నారాయణఖేడ్ శాసన సభ్యులు కిష్టారెడ్డి గారిది. Sir, I am bringing through you to the Government's notice all the vehicle numbers, which may not be available with them. ఏ.పి.పి. జెడ్. 3–6666 మారుతీకారులో కిష్టారెడ్డి కుమారులు డా. సంజీవరెడ్డిగారు, శేఖర రెడ్డిగారు మరి ఇద్దరితో దాదాపు 120 మంది వెళ్ళి, మోరితే గ్రామంలో మంచి నీరు పరిష్కారము కోసము ప్రయత్నం చేస్తూ వుంటే, అతనిపై దౌర్జన్యముచేసి, ముట్టడి చేసి, జీపులో వున్న ఇర్రిగేషన్ ఫయిల్స్ చింపివేయడం కాకుండా, కళ్ళజోడు లాగి, పెన్ దొంగిలించి, అతనిపై దౌర్జన్యముచేసి, కొట్టడం కూడా జరిగింది. దౌర్జన్యంగా ఆయనచేత ఒక పత్రాన్ని కూడా వ్రాయించుకోవడం జరిగింది. నారాయణఖేడ్ ఎం.ఎల్.ఏ కిష్టారెడ్డిగారి మీద ఆయన ఒక ఫండయిండింగ్స్ ఇచ్చారు. ఒక రిపోర్టు కలెక్టరుకు ఇచ్చారు. గంజాయి పాల్వంచ గ్రామంలో సర్వే నెం. 16లో ఏదయితే కిష్టారెడ్డి భూమి ఇతరుల స్వాధీనములో వుందో అందులో పండిస్తున్నారని ఆరోపణ చేసి, ఇచ్చారు. అది అవాస్తవమని దౌర్జన్యంగా అయనచేత ఒక రెప్రజెంటేషన్ వ్రాయించుకొని, వదలిపెట్టడం జరిగింది. అతను ఇటీవల ఎస్.పి. శ్రీపతి రావుకు కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. కేసు కూడా రిజిష్టరు చేశారు. ఇప్పటికయినా నేరస్తులను అరెస్టు చేశారా? మేము ఏదయితే ఆరోపణ చేశామో అది వాస్తవము కాదని అన్నారు. ఈనాడు స్పష్టంగా ఆర్.డి.ఓ. పైన వత్తిడిచేసి, ఆయనచేత లేఖ వ్రాయించుకున్నారంటే, స్పష్టంగా this proves guilty of Sri Kista Reddy and his involvement in raising Ganjai. I would like to send some photographs also.

Mr. Speaker:- You said anything also. The matter is there. You cannot raise like this.

Sri K. Vidyadhara Rao:- ఫోటోలు కూడా నా దగ్గరున్నాయి. ఇందులో స్పష్టంగా వుంది. వీటిని తమరికి పంపుతాను, పాల్వంచ గ్రామంలో దేవాలయం ప్రక్కన వుంది. పోలీసు కానిస్టేబుల్స్ అందరు రెయిడ్ చేసి గంజాయి మొక్కలతో వున్న ఫోటోలు ఇవి. తమరు చూచి దయచేసినాకు మరల ఇవ్వండి. 12.10 ఓ.

Sir, this proves the raid of RDO. This photograph clearly proves that in Survey No. 16 that Mr. Kista Reddy is raising Ganjai. The Hon'ble Minister for Excise was sheltering him. So, even now Sir, I request in Govt. through you, that Mr. Kishta Reddy should be arrested. I would like to send some photographs to you sir.

Mr. Speaker:- You send them if the matter is there.

Sri K. Vidyadhara Rao:- These photographs clearly proves that in Survey No. 16, Mr. Kista Reddy is raising Ganja trees. Hon'ble Excise Minister is trying to shelter him. So even now, I am demanding through you the Government that Mr. Kista Reddy should be arrested for raising Ganja Plants and he also should be suspended for involvement in raising Ganja Plants. Because it is a crime. I demand through you, this Government should arrest all the culprits involved in injuring R.D.O.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అసెంబ్లీలో ఇంత చర్చ జరిగాక బయట రియాక్షన్ ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను ఆపలేదు. గంటా రెండు గంటలు తీసుకోవడం జీరో అవర్ జీవితములో ఎవరూ చూడలేదు. జీరో అవర్ తీసుకుంటాను, ఆపే ప్రశ్న లేదంటే ఎట్లాగ? You send it also if the matter is there.

శ్రీ కె. విద్యాధరరావు:- అందుచేత ఎక్సయిజ్ ఆక్టు క్రింద ఆ ఎమ్.ఎల్.ఏ గారిని అరెస్టు చేయాలని చెప్పి దీనికి సమాధానం అడుగుతున్నాను. చెప్పించండి. I am prepared to play the cassette if the Hon'ble Treasury Benches and especially Excise Minister is prepared to see in this Open House in view of the facts. ఇది వాస్తవం.

మిస్టర్ స్పీకర్:- అది వాస్తవమో, తెలుసుకొని చెపుతారు. మీరు రెయిజ్ చేశారు, రామచంద్రారెడ్డిగారు రిక్వెస్టు చేసినా వినలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ క్రయిమ్ అవాస్తవమా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌ని రాజకీయం చేసినంత పనిచేశారు.

శ్రీ కె. విద్యాధరరావు:- రాజకీయం ఏమిటి సార్? ఆర్.డి.వో. డ్యూటీస్ డిస్‌ఛార్జి చేస్తూ ఉంటే కొడతారా? ఎమ్.ఎల్.ఏ. చెపితే ఎమ్.ఎల్.ఏను కొడతారా? అధికారులను కొడతారా? శాసన సభ్యులను కొడతారు. ఇంతవరకు ఏక్షన్ తీసుకోలేదు, చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడడం తప్పు - జీరో అవర్‌కు సంబంధం లేదని ..

Sri A. Dharma Rao:- He wants to make allegations and he does not want of hear also.

శ్రీ పి. నాగేశ్వరరావు:- శాసన సభలో ఏమి చర్చ చేసినా దాని రియాక్షన్ బయట కనిపిస్తోంది. ఇక్కడ దళపతిరావుగారు ఏదో బయట అయనను కొట్టారు. వెనుకటికి శివారెడ్డిగారు.

(ఇంటరప్షన్స్)

ఈ హౌస్‌లో జరిగితే దానికి బయట రియాక్షన్ ఉండడానికి వీలులేదు కదా సార్. ఇది కూడా చర్చ చేశాము. మనము అంతా చర్చ చేసినప్పుడు ఎక్సయిజ్ మినిస్టర్‌గారు కావలసిన అన్ని జాగ్రతలు తీసుకుంటామని చెప్పారు. ఆ జాగ్రత్తలు తీసుకోనేదానికి, తరువాత ఆఫ్టర్ ఎఫెక్ట్స్ ఏమిటంటే ఎవరైతే ఆర్.డి.వో. రిపోర్టు ఇచ్చారో వారి మీద దాడి చేశారు. ఈ ఏక్షన్‌కి రియాక్షన్ ఉంటుంది అంటే చర్చ మానేద్దాము. ఈ ప్రభుత్వానికి మీ ద్వారా నేను కోరేది - ఇప్పుడు విద్యాధరరావుగారు చాలా విషయాలు చెప్పారు. ఆ డిటెయిల్స్‌లోకి నేను పోను. ఎట్‌లీస్ట్ ఈవెన్ నౌ ఇటువంటివి రిపిటీషన్ కాకుండా - అయన పబ్లిక్ డ్యూటీస్ డిస్‌ఛార్జ్ చేస్తున్నాడు. అసలు 352 క్రింద అరెస్ట్ చేయాలి. మంచినీళ్ళ ఫైల్, ఇరిగేషన్‌కి సంబంధించిన ఫైల్స్ అన్నీ చింపేశారు, పైగా చితగకొట్టారు. కొట్టిన వారిని బుక్ చేశామని చెపుతారా? ఎవరిని అరెస్ట్ చేశారో చెప్పమనండి. చెపితే వారికి మంచిది. లేకపోతే మేము ఇప్పుడు రెయిజ్ బయట దాని రియాక్షన్ ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:- బయట రియాక్షన్ ఎప్పుడు ఏర్పడదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- న్యూ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో కనిపించింది. మీ అధీనములో ఉండే న్యూ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో ఎమ్.ఎల్.ఏ. మీద దాడి జరిగిన తరువాత రియాక్షన్ కనిపించింది.

మిస్టర్ స్పీకర్:- ఇమ్మీడియెట్‌గా ఏక్షన్ తీసుకున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- తీసుకున్నారు సంతోషం.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కేసు ఏమి చేశారో. వారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇలా మాట్లాడితే ఇప్పుడు ఎక్సయిజ్ గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇక్కడ ఎక్సయిజ్ గురించి డిస్కషన్ జరిగింది. దాని పర్యవసానం ఏమిటి, ఆయన మీద దాడి. ఈ గవర్నమెంటు గురించి ఏదయినా ఎక్స్‌పోజ్ చేసేది మా హక్కు. ఎవరు ఎక్కడ తప్పు చేస్తూ ఉంటే దానిని మీ ద్వారా వారి దృష్టికి తీసుకురావడం మా హక్కు. మా హక్కు ప్రకారంగా చేసినాము. మంచి చెడు వారి ఇష్టానికి వదలిపెడతాము. కాని దాని పర్యవసానం – మేము ఆర్.డి.వో మంచి. రిపోర్టు ఇచ్చాడని అన్నాము. వారిని పట్టుకొని కొడితే ఈ హవుస్ సాంక్టిటీ ఏమిటి? మీరు ఎందుకు రెయిజ్ చేయాలి, బయట కొడతాము అంటే మేము మాట్లాడకుండా ఊరుకుంటాము. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి – మీరు కూడా కనికరించాలి. మేము రెయిజ్ చేసిన పాయింట్స్ ఇది జీరో అవర్ అంటే తరువాత ఆన్సర్ చేస్తాము అంటే చేయాలి. పబ్లిక్ సర్వెంట్ డ్యూటీస్ డిస్‌ఛార్జి చేస్తూ ఉంటే ఆయన మీద దాడి చేసి రికార్డ్సు అన్నీ చింపివేయడం, శాసన సభ్యుని జీపులో మనుష్యులు వచ్చి దాడి చేయడం, ఏది ఇందాక హోమ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. దీని మీద కూడా ఇస్తే మేము సంతోషించేవారము, చెప్పమనండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను ఈ సమస్య పైన 304 ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్:- మీరు అన్నీ 304 లు. జీరో అవర్‌లో కూడా చేస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మా సభ్యులు కూడా 304 ఇచ్చారు ఈ సమస్య మీద. నిజాయితీ కలిగిన ఆఫీసరు ఎవర్నైనా పని చేయడానికి ఈ ప్రభుత్వములో అవకాశం లేదా? ఆర్.డి.వో వెళ్ళి సమర్థవంతముగా విచారించి వాస్తవాన్ని ప్రభుత్వానికి పంపిస్తే, ఈ శాసన సభలో చర్చ జరిగితే, ఆయన మీద దాడి చేశారు. హోమ్ మినిస్టర్ గారికి చెపుతున్నాను. ఎ.పి.పి. 1110 లారీ, ఎ.పి.పి 6789 జీప్, ఇంకో జీప్, రెంటల్ జీప్, 6666 మారుతి కారు వీటిలో 150 మంది వెళ్ళి డ్యూటీలో ఉన్నటువంటి ఆఫీసర్‌ను దెబ్బలు కొట్టి ఆయనను ఘెరావ్ చేసి అక్కడ ఫైల్స్ చించి పారేస్తే నిజాయితీ కలిగిన ఆఫీసరు ఎవర్నైనా ధైర్యము చేస్తాడా అని అడుగుతున్నాను? పరిపాలన స్థంభించిపోదా అని నేను అడుగుతున్నాను. తెల్ల కాగితం మీద సంతకం పెట్టించుకొని పోయారు. ఏమి వ్రాస్తారో కూడా తెలియదు. ఆయన ఎ.ఎస్.పికి రిపోర్టు చేశారు. దయచేసి హోమ్ మినిస్టర్‌గారు స్పందించి ఆ లారీలను సీజ్ చేయాలి. దానితోపాటు ఇందులో పాల్గొన్నటువంటి వారి మీద ఏక్షన్ తీసుకుంటామని ప్రకటన చేయమనండి. ఇలా అయితే ఏ ఆఫీసరు ధైర్యము చేయడు, నిజాయితీ కలిగిన ఆఫీసరు, పని చేయడు.

శ్రీ ఎ. ధర్మారావు:- స్టేట్‌మెంట్‌గా చేయడం లేదు. వారు రెయిజ్ చేసిన దానికి రిప్లయి చెపుతున్నాను. విద్యాధరరావుగారు 15 నిముషాలు ఆవేశపూరితంగా ఒక మూడు నిముషాలు ఆర్.డి.వో. మీద రెయిజ్ చేసి మిగతా సమయం అంతా గంజాయి కేసు ప్రూవ్ చేయడానికి ఆర్గ్యూ చేశారు. నేను గంజాయి కేసు ప్రూవ్ చేయడానికి చెప్పడం లేదు. ఆర్.డి.వో మీద చేసిన అటాక్ తప్పు అని నేను ఖండిస్తున్నాను. గవర్నమెంటు సహించదు. నిన్న మధ్యాహ్నం జరిగింది ఇది. Under Sections 147, 186, 189, 353, 427 and 506 read with 149 with all concerned sections case is registered. కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. ముద్దాయిల కోసం గాలిస్తున్నారు.

వెహికిల్స్ సీజ్ చేస్తారు. ముద్దాయిల పైన కఠినమైన చర్య తీసుకోబోతున్నాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. బయట, మేము లేవినట్లు కనపడాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మా విజ్ఞప్తి వినండి.

మిస్టర్ స్పీకర్:- 304కి అప్పుడు వస్తామని చెప్పారు. మీ స్టేట్‌మెంటు మీద మీరు లేకుంటే ఏమి చేస్తాను.

Sri A. Dharma Rao:- I already submitted that a case is registered. A Team of Police Officers are searching for the accused so as to seize the vehicles and also to arrest the accused. Severe action will be taken.

Sri P. Nageswara Rao:- Who are the accused? Let him tell. కేసు నెంబరు చెప్పారు కదండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఇంతకన్న ఎక్కువ లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- ఆర్.డి.వో. గారు ఎవరి పేర్లు ఎఫ్.ఐ.ఆర్‌లో ఇచ్చి ఉంటారో వారు ప్రైమరీ ఎక్యూజ్డ్. ఇంకా ఇన్‌వెస్టిగేషన్‌లో ఎవరి పేర్లు వస్తే వారు కూడా ఎక్యూజ్డ్. హు ఆర్ ఎక్యూజ్డ్ అంటే నేను ఎట్లా చెపుతాను.

Mr. Speaker:- Yes, he will enquire and tell it. When the action is on his hand this is not good for you.

Sri K. Vidyadhara Rao:- The Hon'ble Minister has very 12·20
rightly said and condemned it for which I am grateful to him. మ..
He has also mentioned I.P.C. under which a case is registered. What I humbly appeal to the Minister through you Sir, when he comes out with so much of information then what is the necessity of withholding the names of the accused? Sir, you are an Advocate. In the F.I.R. the names of the accused are also mentioned. You please tell the names of the accused.

Sri A. Dharma Rao:- I did not get the information. Nothing is withheld. The accused won't disappear. They always be there.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు ఏ సెక్షన్స్ క్రింద కేసులు పెట్టారో చెప్పారు. ఇదేవిధంగా ఎవరెవ్వరి పెట్టారో నేమ్స్ కూడా చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- 'జీరో అవర్' లో స్టేట్‌మెంట్ ఇచ్చాక కూడా తృప్తి లేకుంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు మా రెస్క్యూకు రావాలి. When an Officer, in discharge of his duties is threatened and beaten up, for the security to the Officers to discharge their duties in future without fear... మనం చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ సంఘటనను నేను ఖండిస్తున్నానని ధర్మారావుగారు చెప్పారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. అలాగే కేసు రిజిష్టర్ చేశామన్నారు, అందుకు కూడా అభినందిస్తున్నాను. క్రియిమ్ నెంబర్స్ చెప్పారు, ఎప్పుడైతే ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ అయిందో క్రియిమ్ నెంబర్లో ఎక్యూజ్డ్ పేర్లు కూడా ఉంటాయి. అందువల్ల ఎక్యూజ్డ్ పేర్లు చెప్పండి. Why are you withholding? Are you withholding because there is son of Mr. Kista Reddy? అని మాకు అనుమానం వస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, టెలిఫోన్ మీద ప్రైమరీ ఇన్ఫర్మేషన్ మాత్రం తెలుసుకొన్నాము. ఇక్కడ రిప్లయి ఇవ్వవలసివస్తుందనీ, స్టేట్‌మెంట్ ఇవ్వవలసివస్తుందనీ నేను అనుకోలేదు. ఎక్యూజ్డ్ పేర్లు దాస్తే దాగవు. ఆర్.డి.ఓ. ఎవరి పేర్లు ఇచ్చి ఉంటే వారి పేర్లు ఉంటాయి. పేర్లు కావాలంటే తరువాత సప్లయిచేస్తాను. క్రియిమ్ రిజిష్టరు చేయగానే దాని కాపీ మెజిస్ట్రేటుకు పంపించబడుతుంది. అందువల్ల ఆల్టర్ చేయడంగాని, ఛేంజ్ చేయడంగాని సాధ్యమయ్యేది కాదు. They need not be worried about that. If they so desire, I will get the names and submit.

Mr. Speaker:- He said he will get the names and send it to you.

శ్రీ కె. విద్యాధరరావు:- మండే చెప్పమనండి. Let him make a complete Statement on Monday. We have no objection.

## సభాకార్యక్రమము

شری سید سجاد (آصف نگر) :- جناب اسپیکر صاحب حیدرآباد کے اندر ایک عرصہ سے لاٹری چل رہی ہے۔ اس سے غریب عوام جو روز کما کر کھانے والے اس لاٹری میں پھنسے ہوئے ہیں۔ یہ لاٹری اروناچل پردیش کی ہے۔ شہر حیدرآباد کے عوام بھیک دے رہے ہیں۔ غریب لوگوں کا یہ استحصال کر رہے ہیں۔ مرکزی حکومت ہدایت دی تھی کہ اس لاٹری پر پابندی لگائیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس لاٹری چلانے والوں کے خلاف سخت سے سخت کاروائی کریں۔ یہ غریب عوام کا استحصال کر رہے ہیں۔ شہر حیدرآباد کے اندر لاٹری اور سٹے کے کاروبار کس طریقہ سے چل رہے ہیں۔ اس کے پیچھے کس کا ہاتھ ہے۔ پولیس کیا کر رہی ہے۔ لاکھوں روپیہ کے ٹکٹ بیچے جا رہے ہیں۔ لاٹری کے ٹکٹ سڑکوں پر پھینک دئیے گئے ہیں۔ یہ سڑکوں کی زینت بنے ہوئے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ لاٹری چلانے والوں کے خلاف سخت سے سخت کاروائی کریں اور انہیں گرفتار کریں اور اس کے ساتھ ساتھ سٹے کی لعنت کو بھی ختم کریں۔ ہوم منسٹر صاحب فوری اس طرف توجہ کریں۔

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి, ఎక్సైజ్ మినిస్టరుగారికి సంబంధించింది. వారిద్దరూ శ్రద్ధగా వినాలి. ఇప్పటిదాకా జరిగిన భాగవతంలో ఇది ఒక భాగంగానే ఉన్న పరిస్థితి. అధ్యక్షా, వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, విశ్వనాథపురం అనే గ్రామంలో అక్కడి మహిళలు దొంగసారా ఉత్పత్తి చేసేవారిపై పడి దొంగసారా బట్టీలను పగలగొట్టారు. హోరంగా ముఖ్యమంత్రిగారి ఉపన్యాసాలతో, అదేవిధంగా గవర్నరుగారి ఉపన్యాసాలతో ఉత్తేజం పొంది ఆరకంగా చేశారు. అయితే అందుకు ఫలితం ఏమిటంటే అక్కడ వున్న పోలీసులు ఆడవాళ్లనూ, మొగవాళ్లనూ గోదాములోకి తీసుకుపోయి హరాస్ చేయడం మొదలుపెట్టారు. వారిని హరాస్ చేయడమే కాకుండా 50 వేలు దొంగతనం జరిగింది. 60 వేలు దొంగతనం జరిగింది, వీళ్లు ఫలానా ఇంట్లో సొమ్ములు ఎత్తుకుపోయారు అని దొంగ కేసులు బనాయిస్తున్నారు. నేను ఈ విషయాలగురించి మొన్న 15వ తేదీనాడు శాసనసభలో ప్రస్తావించానని, నేను ఇక్కడ ప్రస్తావించానని తెలుసుకొని అదే రోజున పోలీసులు ఐదుగురి మీద కేసు రిజిష్టరు చేశారు. ముగ్గురు పురుషులమీద, ఇద్దరు స్త్రీలమీద ఎఫ్.ఐ.ఆర్. ఇష్యూచేశారు. ఆ ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ 14/94. వాళ్ల మీద పెట్టిన సెక్షన్లు 147, 452, 323, 380 ఐ.పి.సి. ఈ రకంగా పోలీసులు అప్రతిష్టాకరమైన అబద్ధాలకోరు పనికి పూనుకొంటే మీ పోలీసు డిపార్టుమెంట్ ఏమైనా ఉంటుందా? ఒకవైపు దొంగసారా బట్టీలను ధ్వంసం చేయండి, మాకు మద్దతు ఇవ్వండి అని చెపుతూ ఇంకో వైపు ఈరకంగా చేస్తుంటే ఎవరైనా మీ మద్దతుకు వస్తారా? నేనయితే మా కార్యకర్తలకు చెప్పాను, ఏమని చెప్పానంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మద్యపాన నిషేధంమీద చిత్తశుద్ధి లేదు, మీరు అనవసరంగా పోకండి, ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి వీరు కేసులు బనాయించి మనను హరాస్ చేయడం తప్ప మరేమీ లేదు. గవర్నమెంట్‌వారు ముదనష్టం కానివ్వండి అని చెప్పాను. నేను పోలీసు ఉన్నతాధికారులతో, అయ్యా ఈ రకంగా అక్రమంగా జరుగుతోందని చెప్పినా ఇలా బూటకపు కేసులు పెట్టి హరాస్ చేస్తుంటే దీనికి ఏమైనా హద్దు ఉందా? ఇప్పటికి నిజాయితీ కలిగిన పోలీసాఫీసర్లు ఏమో క్షణంలో పీపుల్స్‌వార్ గ్రూప్‌చే హత్యచేయబడతారో తెలియని ప్రమాదకర పరిస్థితులలో జీవిస్తున్నారు. క్రిందిస్థాయిలో వున్న పోలీసులేమో అయినవాడిమీద, కానివాడిమీద అమాయకులపై బూటకపు కేసులు బనాయించి వేధిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ స్పందన ఏమిటి?

శ్రీ ఎ. ధర్మారావు:– నోట్ చేసుకొన్నాను, విచారణ చేసి తగు చర్య తీసుకొంటాను.

**అర్జీ సమర్పణ :**

శ్రీ యం. ఓంకార్:– అధ్యక్షా, రాష్ట్రంలోని నలుమూలలనుంచీ, అటు శ్రీకాకుళం మొదలుకొని అనంతపురంవరకూ, ఇటు అదిలాబాదు మొదలుకొని మహబూబ్‌నగర్‌వరకూ – అన్ని ప్రాంతాలనుంచి వేలాది మంది కావలికార్లు వచ్చి మెమురెండం ఇచ్చారు. వారివి 22 డిమాండ్స్ ఉన్నాయి. సర్కారు మనుషులము సర్కారు జీతం అని వారు కనీస జీతం నెలకు 1250 రూపాయలు ఇవ్వాలని అడుగుతున్నారు. మొత్తం 22 డిమాండ్స్ ఉన్నాయి. తమరు దీనిని పరిశీలించి సంబంధిత మంత్రిగారికి పంపించవలసిందిగా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో గ్రామోద్యోగల అర్జీని యం. ఓంకార్‌గారు గౌరవ స్పీకర్‌కు అందజేశారు)

శ్రీ ఎ. ధర్మారావు:– నేను నోట్ చేసుకొన్నాను, పరిశీలిస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నా నియోజకవర్గంలో నిన్న రాత్రి 8–00 గంటల ప్రాంతంలో ఒక అబ్బాయి శ్యామ్‌నగర్ నుంచి ఆసిఫ్‌నగర్, టప్పాచబుత్ర రోడ్డుకు వస్తుంటే అక్కడ వుండే సంఘ విద్రోహులు అతన్ని పొడవడం జరిగింది.

(అంతరాయం)

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ جناب اسپیکر صاحب واک آوٹ کرنیکے بعد پھر بی جے پی پھر کیسا بات کر سکتے ہیں۔
شری سید سجاد:۔ بی جے پی پارٹی کے لیڈر واک آؤٹ کر کے چلے گئے وہ یہ کہکر گئے کہ ہم زیرو اور کے بعد پھر ہال میں آئیں گے۔
مسٹر اسپیکر:۔ ان کی پارٹی ان کے خلاف ایکشن لیگی۔ انھیں بات کرنے دو۔ اسکے بعد وہ بیٹھ جائیں گے۔

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, తమరి అనుమతితో నేను మాట్లాడుతున్నాను. ముందు తమరు జీరో అవర్ ఉండదని అన్నారు, అట్లాగే పెద్దలు రామచంద్రారెడ్డిగారు జీరో అవర్ ఉండదంటే మేము పోయాం. నేను మాట్లాడవద్దా? ఇదేం అన్యాయం?

మిస్టర్ స్పీకర్:– వారు అన్నాది కూడా కరెక్టే.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మీరు కూడా జీరో అవర్ ఉండదని అన్నారు. అందువల్ల మేము లేము. ఏమైనా మీ అనుమతితో మాట్లాడుతున్నాను, వీరెవరు నాకు చెప్పడానికి? మీరు అవకాశం ఇస్తే మాట్లాడతాను, లేకపోతే లేదు.

మిస్టర్ స్పీకర్:— మీరు మాట్లాడండి, కాదనడంలేదు, కాని మీ పార్టీ వారు 304 అంశంపై చర్చ ప్రారంభించేంతవరకు రానన్నారు కదా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— మీ అనుమతితో వచ్చాం..

మిస్టర్ స్పీకర్:— లోపలికి నా అనుమతితో రాలేదు, లోపల ఉన్నారు కనుక నా అనుమతితో మాట్లాడుతున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— అధ్యక్షా, శ్యాంనగర్ నుంచి ఆసిఫ్‌నగర్, ఉప్పాచబుత్ర రోడ్డులో ఒక పిల్లవాడు నీళ్ల డబ్బా తీసుకొని వస్తుంటే కొందరు సంఘవిద్రోహులు అతన్ని కత్తితో పొడవడం జరిగింది. అతను ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ఉస్మానియా హాస్పిటల్‌లోని ఎ.ఎం.సి.వార్డులో ఉన్నాడు. శ్యాంనగర్ ప్రాంతంలో నివశించే పేద ప్రజలు హరిజనులు, వాళ్లు ఆరు నెలల నుంచి నీళ్ల కోసం ఉప్పాచబుత్ర ప్రాంతానికి వస్తుంటే కొంతమంది సంఘవిద్రోహులు ఆడవాళ్లను వేధించడం, ప్రాణాలు తీస్తామని బెదిరించడం చేస్తుంటే వాళ్లు ఎన్నోసార్లు పోలీసు కంప్లెయింట్ ఇచ్చినా రక్షణ లేకుండా పోయింది. హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లయివారికి అక్కడి ప్రజలకు ఉదయం రెండు లారీలు, సాయంత్రం రెండు లారీలు మంచినీళ్లు సరఫరా చేయమని నేను చెప్పినప్పటికీ వారు నీరు అందించక ఇబ్బందిపెడుతున్నారు. ఎస్.సి. స్పెషల్ కాంపొనెంట్ క్రింద నీటిని సరఫరాచేయడానికి 3 లక్షల రూపాయలతో ఎస్టిమేట్ చేసి పంపించి అక్కడ పైప్ లైన్ వేయమని నేను గత సంవత్సరం నుంచి రిక్వెస్టు చేస్తున్నా ఇప్పటివరకూ పైప్‌లైన్ వేయలేదు. అక్కడ బోర్‌వెల్ కూడా వేయలేదు. ఇంతకుముందు ఉన్న బోర్‌వెల్ చెడిపోయింది. ఈ రకంగా హరిజనులు ఆరు నెలలుగా నీళ్లు లేక మలమల మాడిపోతుంటే నీళ్లు ఇవ్వకుండా కొందరు రక్తపిశాచులు, సంఘ విద్రోహులు నా నియోజకవర్గంలో 12.30 అరాచకాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, అక్కడ వున్న సయ్యద్ మురాద్ ఉ. నగర్, యాదవ బస్తీ వున్నది. అదే బస్తీలో, నీరులేని బస్తీలో అక్కడ వున్న గడ్డికి నిప్పు అంటించారు. 24 బర్రెలు వున్నాయి. ఒక్కొక్కటి 20 వేల రూపాయల విలువైనవి. 10 లక్షల ఆస్తి నష్టం అయింది. 24 బర్రెలు వున్నాయి కాలపెట్టడం జరిగింది. ఆ బర్రెలు కాలిపోతే ప్రక్కనే వున్న వెటరినరి హాస్పిటల్‌లో వున్న డాక్టర్లు పట్టించుకోకపోవడం వల్ల నాలుగు బర్రెలు చనిపోవడం జరిగింది. డాక్టర్లు పశువులకు వైద్య సహాయం అందించాలంటే, అందించలేదు. పేద యాదవులు అక్కడ వుండాలా లేదాయని ప్రాణభయంతో తల్లడిస్తున్నారు. అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని బ్రతుకలేని పరిస్థితి వున్నది. కుట్రపన్ని ఒక పద్ధతి ప్రకారం యీ పనులు చేస్తున్నప్పటికి పోలీసులు ఏ మాత్రం చర్య తీసుకోవడం లేదు. ఇప్పటివరకూ యీ మొత్తం సంఘటన జరిగితే ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. రక్షణ కల్పించబడాలి. పశువులకు వైద్య సహాయం అందించాలి. నష్ట పరిహారం యివ్వడం లేదు. ఆ అబ్బాయి ప్రాణాపాయంలో వున్నాడు. అతన్ని రక్షించాలని కోరుతున్నాను. వారిని ఆదుకోవాలని హోం మినిష్టరుగారిని కోరుతూ, యీ విషయంలో వివరణ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- నోట్ చేసుకున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- శ్రీ సాంబశివరాజు, మినిష్టరుగారికి సంబంధించింది. పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ గురించి లేవనెత్తుతున్నాను. రైతాంగానికి సంబంధించిన సమస్య మన మినిష్టరుగారు, హైదరాబాదులో, నెల్లూరులో రెండు స్టేట్‌మెంట్సు యిచ్చారు. రు. రు. 40 లక్షలు డ్యూస్ వున్నాయి ఎప్పుడు పేచేస్తారో చెప్పలేదు. రిలీఫ్ ఎస్యూరెన్సు సమావేశంలో ముఖ్యమంత్రిగారితో కోపరేటివ్ మినిష్టరుగారితో, కమీషనరుగారితో కోటి 50 లక్షలు వున్నాయని, 40 లక్షలు రొడ్లకు, 50 లక్షలు రిపేర్సుకు వుంటె, ఒక నిర్ణయిం తేసుకుని బడ్జెట్‌లో ప్రొవైడ్ చేస్తామని చెప్పడం జరిగింది. మళ్లీ 9.12.93 తేదీని ఫ్యాక్టరీని అమ్మి వేస్తామని ప్రకటన వచ్చింది. అంటె, నెల్లూరు, హైదరాబాదులో మంత్రిగారు యిచ్చిన ప్రకటన, యీరోజు ఫ్యాక్టరీని అమ్మివేస్తామని యీ సమావేశంలో నిర్ణయంతేసుకోవడం - యిది అంతా, అక్కడా, యిక్కడా రైతాంగానికి చాలా కన్‌ఫ్యూజన్‌గా వున్నది కాబట్టి, దయచేసి మంత్రిగారు నెక్సుట మండే అయినా ఒక స్టేట్‌మెంట్ చేయండి? రైతాంగానికి ఏమి చేయబోతున్నారో చెప్పండి? ఫ్యాక్టరీని అమ్మేస్తున్నారా? ఏమిచేయబోతున్నారో గౌరవనీయులైన మంత్రిగారు చెప్పాలి. ఆ ప్రాంతంలో రైతాంగానికి కన్‌ఫ్యూజన్ లేకుండా వుండడానికి ఒక స్టేట్‌మెంటు చేయాలని మినిష్టరుగారిని కోరుతున్నాను. మినిష్టరుగారికి అది తెలిసిన విషయమే.

చక్కెరశాఖ మంత్రి:- శ్రీ పి. సాంబశివరాజు:- నాయుడుగారు చెప్పినవి నోటు చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- అధ్యక్షా, యీ సమస్య కార్మికశాఖమంత్రి, హోం మినిష్టరుకు సంబంధించింది. సభ అంతా కూడా యీ విషయం మీద సానుకూలంగా స్పందించాలి. విజయనగరం జిల్లా, నెల్లిమర్ల జ్యూట్ మిల్ లో పరిస్థితి మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. 29న కాల్పులు జరిగి ఐదుగురిని పొట్టన పెట్టుకున్నాకూడా ఇంతవరకు లాకౌట్ ఎత్తివేయలేదు. లాకౌట్ ఎత్తివేయడానికి కార్మికశాఖ మంత్రిగారు, ఏ ప్రయత్నాలు చేశారో ఏమిటో, ప్రయత్నాలు ఏమీ కనిపించడం లేదు. 28న యాజమాన్యాన్ని పిలిస్తే యాజమాన్యం రాలేదు అని చెప్పారు. యీ రోజుకూడా మళ్లీ 22న లాకౌట్ ఎత్తివేయబోతున్నాము, కార్మికవర్గం కూడా యాజమాన్యం పెట్టిన కండిషన్స్ షరతులు ఒప్పుకుంటూ సంతకాలు చేయాలని చెప్పి, మళ్లీ ప్రకటనలు రావడం జరిగింది. యీ ప్రకటనలు విషయానికి వస్తే, మన షుగర్‌శాఖమంత్రిగారి ప్రకటనగా వెలువడ్డాయి. ఆ యాజమాన్యం గవర్నమెంటు యిచ్చిన జీవోలను, హైకోర్టు యిచ్చిన ఆర్డర్లను తిరస్కరించి లెక్కచేయకుండా ప్రవర్తిస్తున్న యాజమాన్యాన్ని గవర్నమెంటు ప్రత్యేకంగా ప్రాసిక్యూట్ చేయకుండా వున్నది. లాకౌట్ ఎత్తివేయకుండా వున్న యాజమాన్యంపై చర్య తీసుకోండి? యాజమాన్యానికి మద్దతుపలుకుతున్న పరిస్థితి యీనాడు వున్నది. యీనాడు యాజమన్యానికి సంబంధించిన కేసులు, 240 వారంట్లు వుంటె, వారిని యింతవరకు ప్రాసిక్యూట్ చేయలేదు; వారి మీద చర్యతీసుకోలేదు. కాని, కార్మిక నాయకులు అందరిని మాత్రం మొన్న జరిగిన సంఘటనను ఆసరాచేసుకుని కండిషన్స్ పెట్టి శ్రీకాకుళం,

విజయనగరం, విశాఖపట్నం, నెల్లూరు, హైదరాబాదులలో వుంచారు. కార్మిక సంఘ నాయకత్వం అక్కడ లేకుండా, కార్మిక నాయకులు అక్కడ ఇన్‌వాల్వు కాకుండాచేసి, మళ్లీ అండర్‌టేకింగు చేస్తున్నారు. కార్మిక నాయకులు కార్మికులు అండర్‌టేకింగు చేయకపోతే, అండర్‌టేకింగు చేయమని ఇంటింటికి తిరుగుతూబెదిరిస్తున్నారు. మేము అండర్‌టేకింగు యివ్వమని కార్మికులు అంటుంటె, కార్మికులను పోలీసులు పిలిచి బెదిరిస్తున్నారు. కార్మికుల యూనియన్ ఆఫీసుకు పోయి యిక్కడ 144 సెక్షన్ వున్నదని అంక్షలు పెట్టి పోలీసులు వారిని యిబ్బందులు పెడుతున్నారు. యీవిషయాన్ని మాస్టే, అధ్యక్షా, యీ యాజమాన్యాన్ని ....

మిస్టర్ స్పీకర్:- కుర్చోండి. రెండవ సారి జీరో అవర్‌లో బిఎసిలో మీకు రాకుండా డెసిషన్ తీసుకోవలసి వుంటుంది.

శ్రీ గుమ్మడినర్సయ్య:- యాజమాన్యంతో ఏమైనా పోతున్నవండి ఏమోగాని, యాజమాన్యం తరఫున చక్కెర శాఖామంత్రిగారు పదేపదే ప్రకటనలు యివ్వడం, తప్పులు చేసినటువంటి యాజమాన్యాన్ని బలపరుస్తూఉన్నారు. హైకోర్టు, గవర్నమెంటు ఒకటి కాదా? గవర్నమెంటు యిచ్చిన జీవోలు వర్తించవా? గవర్నమెంటు యిచ్చిన జీవోలను, చట్టాలను ప్రక్కకు పెట్టి యాజమాన్యానికి మద్దతు పలుకుతున్న యీ మంత్రిగారు యీ కార్మికులకు ఎట్లా పనికి వస్తాడు సార్? కార్మికులకు అన్యాయం జరుగుతోంది. కార్మికవర్గానికి తలవంపులు చేస్తున్నారు. కార్మికులను హింసిస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

(ఈ సందర్భంలో శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారు కూడా లేచి నిల్చున్నారు.)

మిస్టర్ స్పీకర్:- మీరు యిద్దరు ఎందుకు నిల్చున్నారు? మినిష్టరుగారు సమాధానం చెప్పవచ్చు కదా? పరిష్కారం యిప్పుడు అవుతుందా?...

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అండర్‌టేకింగు గురించి చెప్పండి?....

శ్రీ ఎ. ధర్మారావు (హోంశాఖమంత్రి):- పరిష్కారంచేసే ప్రయత్నం చేస్తాము. వారు చెప్పేది నోట్‌చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్:- పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నారు - కూర్చోండి లేకుంటె, బాగా లేదు.

(యీ సమయంలో శ్రీ కృష్ణయ్య మరియు నర్సయ్యగారు యిద్దరూ మాట్లాడుతూ పోడియం వైపు దూసుకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్:- ఐ హావ్ టు నేమ్ కృష్ణయ్యగారూ .... యిట్ డజ్‌నాట్ లుక్ న్నైస్. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. జీరో అవర్ యిచ్చినందుకు తప్పుచేయకండి? ....

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- (పోడియందగ్గరికి వచ్చి) - కార్మికులను తుపాకులతో కాలుస్తూ ఏమి పరిష్కారం చేస్తారు? ఆకలితో చస్తున్నారు; ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మీరు 304ను ఎడ్మిట్‌చేయండి?

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమంటున్నారు - ఎవరికైనా అర్థంకావాలి ...

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- 304 మరియు 74 కింద నోటీసులు యిచ్చాం. అడ్మిట్‌చేయండి?

మిస్టర్ స్పీకర్:- యిప్పటివరకూ ఎందుకు చెప్పలేదు, అక్కడికి పొండి?

శ్రీ ఎస్.వి. కృష్ణయ్య:- చక్కరశాఖ మంత్రిగారు....

మిస్టర్ స్పీకర్:- ఐ డునాట్ ఎలౌయు - ఐ హావ్ టు నేమ్ యు...

శ్రీ ఎస్.వి. కృష్ణయ:- తుపాకులతో కాల్చి చంపుతుంటె మేము యిక్కడ ఎం.ఎల్.ఏ.గా వుండడం అనవసరం. ***

మిస్టర్ స్పీకర్:- యిట్ డజ్‌నాట్ గొటు ది రికార్డు. మీరు మీ సీట్లోకి పోయి అడగండి, ...

(శ్రీ యన్.వి. కృష్ణయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య తమ స్థానాలకు తిరిగి వెళ్లారు.)

శ్రీ యన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- ఒకరే మాట్లాడాలి. కృష్ణయ్యగారిని చెప్పనివ్వను. వారు సూత్రం తప్పినా నేను సూత్రం తప్పను. లెట్ హిం సే.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- ఐ డోంట్ హియర్.

*** Expunged as ordered by the Chair.

శ్రీ యన్·వి· కృష్ణయ్య:- అధ్యక్షా, మేము యిచ్చిన 304, 74 అడ్మిట్ చేయండి·

మిస్టర్ స్పీకర్:- వారిని అడగమనండి· మీరు కాదు·

శ్రీ గుమ్మడి నరసయ్య:- అధ్యక్షా, 304 మరియు 74 మేము యిచ్చినవి ఏలా చేయండి·

Sri P. Askhok Gajapathi Raju:- Sir, it is a question of life and death for somany people. You already admitted the issue u/r 304. It was discussed. The Minister gave Assurances on the Floor of the House. What is its sanctity - they are not implemented.

Mr. Speaker:- Let me first look into it.

శ్రీ యన్· చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇదే 304 క్రింద డిస్కస్ చేశాము· మంత్రిగారు హామీ యిచ్చారు· కానీ నెరవేరలేదు· దానిమీద చెప్పమనండి· 304 తమరు అడ్మిట్ చేశారు, అయిపోయింది·

మిస్టర్ స్పీకర్:-లేట్ మీలుక్ఇన్టు యిట్· నేను యిమీడియేట్గా చెప్పలేను·

శ్రీ యన్· చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, 3, 4 రోజుల్లో యిమీడియేట్ యాక్షన్ తీసుకుంటామని లేబర్ మినిష్టర్గారు అన్నారు·

మిస్టర్ స్పీకర్:- లేబర్ మినిష్టర్గారి యాక్షన్ ఏమిటో అడుగుదాము· 304 లో, జీరో అవర్లో, క్వశ్చన్స్లో ఎలా చేయాలో వద్దో చూడాలి· 304 అడ్మిట్ అవుతే ఏమి అడగాలో చూడాలి· జీరో అవర్లో ఈ విధంగా కాదు·

Sri P. Askhok Gajapathi Raju:- We have discussed the matter u/r 304, we cannot bring again. Already 20-25 days are over after the Minister gave Assurance. Kindly direct him to implement his own assurances. Subsequently Mr. Erram Naidu also mentioned it. They are living in perpetual fear. Kindly give directions.

Mr. Speaker:- I will ask after I hear the Minister.

శ్రీ యన్·వి· కృష్ణయ్య:- అధ్యక్షా, సబ్మిషన్·

మిస్టర్ స్పీకర్:- నేను వినదలచుకోలేదు, నేను మైకు యివ్వను. 304 క్రింద యిస్యూ ఏమయిందో యిప్పుడే అడుగుతాను.

శ్రీ ఎ. వీరప్ప:- అధ్యక్షా, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్‌ను డిసెంట్రలైజ్ చేయాలనే వుద్దేశంతో, యిండస్ట్రీస్‌ను అభివృద్ధి చేయడం కోసం, 1993 సెప్టెంబర్‌లో ఈ డిపార్టుమెంటును 3 రీజియన్స్‌గా డిసెంట్రలైజ్ చేయడం జరిగింది. వరంగల్, వైజాగ్, అనంతపూర్ ఈ మూడు ప్రాంతాలలో ఎలకేట్ చేయాలని తీర్మానించబడింది. అదే రకంగా 3 సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మరలాకొత్త ప్రపోజల్స్, అనంతపూర్‌లో ఏర్పాటు చేయబడిన జాయింట్ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆఫీసును అక్కడ నుండి ఛేంజ్ చేయాలని ఒకటి వచ్చింది. రెండు ప్రాంతాలలో మాత్రమే పెట్టాలనే నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అనంతపూర్‌లో ఏర్పాటు చేసిన జాయింట్ ఛీఫ్ యిన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆఫీసును షిఫ్టు చేయాలనే ఆలోచనలో వున్నట్లుగా తెలుస్తోంది. ఈ సందర్భంగా అడ్వకేట్స్ అసోసియేషన్ వారు అర్జీ పెట్టుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారికి విజ్ఞాపన పత్రం కూడా యివ్వడం జరిగింది. శ్రీనావాస్ అనే అడ్వకేట్ ఈ సందర్భంగా రిప్రజెంట్ చేయడం జరిగింది. ఈ అడ్వకేట్స్ అంతా యాజిటేట్ కూడా చేయడం జరుగుతోంది. అనంతపూర్‌లో వున్న సెంటర్‌ను ఇండస్ట్రీస్‌కు డివైడ్ చేసి, ఆ జిల్లాను అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో అక్కడ ఎలకేట్ చేయబడిన జాయింట్ చీఫ్ యిన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆఫీస్‌ను ఛేంజ్ చేయకుండా అక్కడే వుండే విధంగా చేయాలని, సెప్టెంబర్ 93లో తీసుకున్న నిర్ణయం మార్పు చేయకుండా వుండాలని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ:- అధ్యక్షా.

శ్రీ ఎ. వీరప్ప:- అధ్యక్షా, మంత్రిగారు ఏమీ చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు జీరో అవర్ కనుక నోట్ చేసుకుంటారు.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ:- అధ్యక్షా, నేను చాలా అవసరమైన ప్రజా సమస్యను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు చాలా కాలం నుండి పెండింగ్‌లో వున్న భూమి భుక్తి సమస్యల కోసం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం యిచ్చిన పిలుపు మేరకుఐదు రోజులు సత్యాగ్రహాలు, పికెటింగ్స్ చేయాలని, ఆంధ్రదేశం అంతటా కార్యక్రమం అమలుజరుపుతోంది. ఈరోజు నాలుగువరోజు. ఈ నాలుగు రోజుల్లో 21 జిల్లాలలోని 400 మండలాలలో గల 40 వేల మంది వ్యవసాయ కార్మికులు అరెస్టు అయిన్నారు. వీరందరినీ పోలీసులు పికెటింగ్స్ జరుపుతూ వుండగా అరెస్టు చేసి కస్టడీలోపెట్టడం. 15 గంటల తరువాత వదిలిపెట్టడం జరుగుతోంది. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే, ఇది చాలా కాలంగా పెండింగ్‌లో వున్న సమస్య. భూపరిమితి చట్టం క్రింద 16 లక్షల ఎకరాల మిగులు భూమి రాష్ట్రంలో వుంటే, అందులో కొంత భూమి యిదివరకే పంచారు. మిగిలిన భూమి కోర్టు లిటిగేషన్స్. ఇతర సాకులు చూపుతూ, భూమిని భూమిలేని నిరుపేదలకు పంచడంలేదు. ఆలస్యం అవుతోంది. మా కోర్కెను మన్నించి త్వరితగతిన పంపిణీ చేయాలి.

రెండు – రొయ్యల పెంపకానికి అనువైన భూమిని ధనికవర్గాలకు కట్టబెట్టే సమస్య వదిలిపెట్టాలి· ఈ భూములను పేద ప్రజానీకానికి యివ్వాలని సత్యాగ్రహం ద్వారా అభిప్రాయం వ్యక్తం చేయడం జరుగుతోంది· పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమానికి గాను కేటాయించిన భూమిని ఏరకంగా అయినా పేదలకు యిప్పించాలి· రాష్ట్రంలో యిప్పటివరకు 40 వేలమంది అరెస్టు అయినారు· రేపు ఒక్క రోజుతో 60, 70 2·50
వేలమంది అవుతారు· ఈ సమస్య తీవ్రతను ప్రభుత్వం గమనించాలనే ఉద్దేశంతో మ·
చెబుతున్నాను· ప్రభుత్వం ఏదయినా చేసి ఆ పేద ప్రజల క్షోభను తీర్చాలని మనవి చేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవ రెడ్డి:– నాగార్జునసాగర్‌లో సోలార్ విద్యుత్ జనరేషన్ చెయ్యాలని ఉంది· ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేనందున ఈ ప్రాజెక్టు పోతున్నదని పత్రికలలో వచ్చింది· దీని వల్ల రాష్ట్రానికి నష్టం వస్తుంది· సోలార్ విద్యుత్ ద్వారా జనరేషన్ వచ్చేది, ఈ ప్రాజెక్ట్ పోవడం వల్ల రాకుండా పోతుంది· కనుక ఈ ప్రాజెక్ట్ పోకుండా, ప్రభుత్వం చర్య తీసుకోవాలి·

మిస్టర్ స్పీకర్:– గవర్నమెంట్ నోట్ చేసుకోవాలి·

## ప్రకటన

చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (డా· పి· శంకర్ రావు):– అధ్యక్షా, 15–3–1994 తేదీన శాసనసభ సభ్యులు సర్వశ్రీ జలగం ప్రసాదరావు, మహమ్మద్ జానీ, గోపీనాథ్, వి·ఎస్· చలపతిరావు గారలు అడిగిన ఈ క్రింది స్వల్ప వ్యవధి ప్రశ్న నెం· 9477–ఎఫ్‌కు పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి గారు సమాధానమిచ్చారు:–

(ఎ) తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టు (పంచాయతీరాజ్) క్రింద ఖమ్మం జిల్లా, ఎల్లెందు మండలం, గుంపాడు గ్రామంలోని మస్తాన్‌గుంటకు మరమ్మతు పనులను చేపట్టిన మాట నిజమేనా;

(బి) పని పూర్తిచేయకుండానే చిన్నతరహా సాగునీటి శాఖ ఇదే మరమ్మత్తు పని బిల్లును డ్రా చేసుకున్న మాట కూడా నిజమేనా;

(సి) అయితే, ఇందుకు బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? ఎల్లెందు మండలం, గుంపాడు గ్రామంలోని మస్తాన్‌గుంటకు చేసిన ఒకే మరమ్మతు పనిపై రెండు శాఖలు అంటే సాగునీటి శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఖర్చుపెట్టాయి· ఖమ్మం జిల్లా కలెక్టరు నుండి నివేదిక అందిన తరువాత, పొరబాటు చేసిన అధికారులపై చర్య తీసుకుంటామని పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి గారు చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి గారు హామీ ఇచ్చారు· కలెక్టరు నుండి అందిన నివేదిక ఆధారంగా, సాగునీటి శాఖకు చెందిన ఇద్దరు అధికారులు బాధ్యులై ఉన్నట్లు ప్రభుత్వం అభిప్రాయపడింది·

జరిగిన పొరబాటు తీవ్రమయినది గనుక, నిబంధనల ప్రకారం రెగ్యులరు విచారణ జరపవలసివుండగా కొత్తగూడెం ఇరిగేషను బ్రాంచి సబ్‌డివిజనుల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (1) శ్రీ కె. గోవిందరావును (2) అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. జగన్‌మోహన్‌ను సస్పెన్షనులో ఉంచుతూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

## 1994-95 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థన

Sri M. Narasimha Reddy:- (Minister for Municipal Administration & Urban Development): Sir, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 191,36,68,000/- under, Demand No. XXI - Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 32,97,09,000/- under Demand No. XLIX - Compensations and Assignments to Local Bodiea and Panchyati Raj Institutions."

Sri D.K. Samarasimha Reddy:- (Minister for Panchayati Raj and Rural Water Supply): Sir, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 730,41,87,000/- under Demand No. XXXVI - Rural Development."

Mr. Speaker:- Demands are moved. Also Cut Motions are moved.

Demand No. XXI - Urban Development - Rs. 191,36,68,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs..191,36,68,000/- for Rs. 100/-

బీదలకు కట్టించే పక్కా గృహాలకు నేటి ధరల కనుగుణంగా 8 వేల నుంచి 12 వేల వరకు పెంచేయోచన చేయని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

నెల్లూరు పట్టణంలోని విజయమహల్ రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు తీవ్ర మైన అందోళన జరిపిన దరిమిలా 1989లో బాక్సు టైపు బ్రిడ్జిని నిర్మించేందుకు రైల్వేవారు యిచ్చిన పర్మిషన్‌ను మునిసిపాలిటీ వారు ఆమోదించి, ఆ తరువాత రైల్వే ఇంజనీర్లు పంపిన డిజైన్ కూడ ఆమోదించి యిప్పటి వరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

గుంటూరు జిల్లా తెనాలి మండలం గుడివాడ అప్పర్ ప్రైమరీ స్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న యస్. అరుణ కుటుంబ సమస్యల కారణంగా గుంటూరు మునిసిపాలిటీకి బదిలీ చేయవలసిందిగా అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, తన అభ్యర్థనను మన్నించి యింతవరకు బదిలీ చేయనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని టోటల్ డ్రైన్ వ్యవస్థను బాగు చేసేందుకు సరైన విధంగా నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హిమాయత్‌నగర్ నియోజక వర్గములో అన్ని ప్రాంతాలలో డ్రైనేజ్ సరియైన విధంగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హిమాయత్‌నగర్‌లో అన్ని బస్తీలలో సరైనవిధంగా వాటర్ సప్లై చేయనందున నిరసనగా.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

In protest against the failure of the Government to take effective steps to take over the excess Urban-Land areas in Hyderabad/Secunderabad, even after declarations have been made before appropriate authority.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

Protesting the unplanned constructions in the State which is bringing upon the people untold hardships.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

For imposing an unrealistie heavy taxation on poor house owners in the Urban areas of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

Protesting for not taking up of environmental Improvement Schemes in the Vizianagaram Town.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

For not even attempting to solve the acute drinking water problem faced by the people in the Vizianagaram town.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

For failing to provide the Capital city of the State (Hyderabad) with adequate drinking Water.

Sri B. Bal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని జామూఘాట్‌ను ఎం.సి.హెచ్. ద్వారా అభివృద్ధి పర్చనందులకు యింతవరకు పనిని ప్రారింభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని సబ్జీ మండీలో ఎం.సి.హెచ్. ద్వారా మినీ మార్కెట్‌ను నిర్మించనందులకు యింతవరకు పనిని ప్రారంభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని ఎన్.ఎం.డి.సి. మాసాబ్‌టాంక్ నుండి వయా విజయనగర్ కాలనీ నుండి ఆసిఫ్‌నగర్ రోడ్డు 60' వెడల్పు పనిని యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజక వర్గములో బోజెగుట్టపై రిజర్వాయర్ టాంక్‌ను పనిని యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లో కార్వాన్ నియోజకవర్గము లంగర్‌హౌజ్ 9వ వార్డు ఏరియాలో డ్రైనేజ్ లైను యింతవరకు పనిని ప్రారంభించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని పురానాపూల్ నుండి లంగర్‌హౌజ్ వరకు 100/- వెడల్పు రోడ్డు ఎం.సి.హెచ్. ద్వారా కోటి రూపాయలు సేంక్షన్ అయినప్పటికి యింతవరకు పని పూర్తిగానందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని పుల్లారెడ్డి కాలేజ్ నుండి గుడిమాల్కాపూర్ మార్కెట్ నుండి మొగల్ కానాల వరకు మార్కెట్ నుండి మొగల ఒక కోటి రూపాయల పథకము నాలాను యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గం మంగళహాట్ గడ్డి హనుమాన్ నుండి నటరాజ్ నగర దంగాచేళి వరకు సి.సి. రోడ్ 40' వెడల్పు పనిని యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని ఎల్లయ్య మడిగెలు భీమనగర్ నుండి బోయిగూడ ఎం.సి.హెచ్. కాలనీ సంజయ్‌నగర్ వరకు సి.సి. రోడ్‌ను యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/ for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని చార్మినార్ నుండి 100' రోడ్డు వెడల్పు ఫలక్‌నుమా వరకు మధ్య మధ్య ఆవుతూ యింతవరకు రోడ్డు వెడల్పు పూర్తి చేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development b Rs. 100/-

హైదరాబాద్‌లోని డబీర్‌పురా ఓవర్ బ్రిడ్జ్‌కు పనిని యింతవరకు పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లో ఎం.సి.హెచ్. స్లాటర్‌హౌజ్ జియాగూడ సబ్జీ మండిని అధునాతనముగా డెవలప్‌మెంట్ యింతవరకు పనిని ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్ కార్వాన్ నియోజకవర్గంలో టప్పాచబుత్రనుండి ఆసిఫ్‌నగర్ 60' సి.సి. రోడ్డు వెడల్పు పనిని మధ్యలో ఆపి యింతవరకు పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్ కర్వాన్ నియోజకవర్గములోని పురానాపూల్ నుండి జియాగూడ, స్లాటర్‌హౌస్ ఎం.సి.హెచ్. వరకు సి.సి. రోడ్డు పనిని యింతవరకు పూర్తిచేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని మోహదీపట్నం నుండి గుడిమాల్కాపూర్ కార్వాన్ చౌరస్తా వరకు 80 రోడ్డు వెడల్పు పనిని మధ్యలో ఆపి యింతవరకు పనిని పూర్తి చేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని నాలల్‌నగర్ చౌరస్తానుండి జామ్‌సింగ్ దేవాలయం నుండి కార్వాన్ చౌరస్తా వరకు 80' రోడ్డు వెడల్పు పనిని మధ్యలో ఆపి పనిని పూర్తి చేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని అమాల్లాపూర్ జోన్ మెయిన్ వాటర్ పైపు లైనును పీర్‌షామీ కమాన్ మురాద్‌నగర్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాలలో యింతవరకు పనిని పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో శివాలాల్ కమ్యూనిటీహాల్ దిలావర్‌గంజ్ మంగళ్‌హాట్‌లో ఓవర్ హెడ్ టేంక్ యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో మీనా కబడ్డీ స్టేడియంను యింతవరకు పనిని పూర్తి చేయనందులకు మరియు త్వరలో పనిని పూర్తి చేసి ప్రారంభించ నందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని దత్తాత్రేయకాలనీ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ పూర్తి అయినప్పటికి కాలనీ వారికి, చుట్టుప్రక్క బస్తీలకు ప్రజలకు నీళ్ళు అందనందులకు మరియు పైపు లైన్స్ పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని సీతారామబాగ్ నుండి దత్తాత్రేయ కాలనీ వరకు 12" ఎస్.డబ్ల్యు.జి. పైపు డ్రైనేజ్ మెయిన్ లైను పనిని యింతవరకు ప్రారంభించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని పాతపట్టణంలో చంద్రాయణగుట్ట నుండి చాదర్‌ఘాట్ మూసీ అంబర్‌పేట్ వరకు హెచ్. ఎండ్ ఎల్. మెయిన్ డ్రైనేజ్ సైపు లైను పనిని యింతవరకు పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నుండి అంబర్‌పేట ట్రీట్‌మెంట్ ప్లాంట్ వరకు 'కె' మెయిన్ డ్రైనేజ్ లైను పనిని యింతవరకు పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని గోల్కొండ మండలములోని శేతమ్ చెరువును కొంతవరకు కొంతమంది భూఆక్రమణదారులు ఆక్రమించుకొని అమ్ముకున్నారు. కావున పేదప్రజలకు పట్టాలను ఇవ్వనందులకు మేము నిరసన తెలుపుచున్నాము మరియు దానిని అభివృద్ధి పర్చనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని గోల్కొండ మండలములోని దేవుని కుంట హిందు స్మశానము ఎం.సి.హెచ్. ద్వారా భూమి ఆక్రమించుకొనుచున్నారు. కావున ప్రహారీగోడ యింతవరకు కట్టనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని చార్మినార్ మండలంలోని పూల్‌బాగ్ నల్లవాగు హిందు స్మశానవాటిక భూమిని కొంతమంది భూఆక్రమణదారులు ఆక్రమించుకొనుచున్నాను. కావున ఎం.సి.హెచ్. ప్రహారీ గోడ కట్టనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లో కార్వాన్ నియోజకవర్గములోని జోషీవాడలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని చంద్రాయణగుట్ట నియోజకవర్గములోని శివాజీనగర్ అలీయాబాద్ జూనియర్ కాలేజ్ నుండి గాంధీనగర్ ఇంజ్‌బేళీ వరకు నాలా పనిని యింతవరకు ప్రారంభించ నందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని పురానాపూల్ నుండి లంగర్‌హౌజ్, గోల్కొండ హకీమ్‌పేట వరకు ఎస్.ఐ.ఎస్. 65 డ్రైనేజ్ పైపు లైనును పూర్తిచేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని గుప్తా నగర్‌లో ఓవర్‌హెడ్ ట్యాంకును యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

అనంతపూర్ పట్టణంలో త్రాగేనీరు కొరకై వేసవి కాలములో స్టోరేజ్ చేసుకొనుటకై ట్యాంక్‌ను చెరువును నిర్మించనప్పటికి మున్సిపల్ వారు ప్రజలకు నీళ్ళు యింతవరకు అందించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో కార్వాన్ నియోజకవర్గములోని శ్యామ్‌నగర్ ఓవర్ హెడ్ వాటరు ట్యాంక్ యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో రామసింగ్‌పురా నుండి శివ్‌బాగ్ వరకు 40' రోడ్డు వెడల్పు పనిని యింతవరకు ప్రారంభించనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో గు ...పుర్ నుండి మురాద్‌నగర్ వయా ఆసిఫ్‌నగర్ వరకు 60' రోడ్డు వెడల్పు పనిని ... వరకు ప్రారంభించనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో కార్వాన్ కల్లు కాంపౌండ్ నుండి జాఫర్‌గూడ వరకు సి.సి. రోడ్డు పనిని యింతవరకు ప్రారంభించనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గము జియాగూడ అభ్యుదయ స్కూలు నుండి పురానాపూల్ మూసి వరకు పెద్ద నాలపై ఆర్.సి.సి. రూఫ్‌ను యింతవరకు పనిని ప్రారంభించనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని బోజీగుట్ట హిందూ స్మశానమునకు ప్రహరీ గోడ కట్టవలయును. ఎందుకంటె భూమి అక్రమదారులు ఆక్రమించుకొనుచున్నారు. అమ్ముకొనుచున్నారు. కావున వెంటనే ప్రహరీ గోడ కట్టనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

Sri G. Mudu Krishnama Naidu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

In protest against the land grabbers and for forcing to vacate the poor people who have been living in NTR nagar for the past ten years.

Sri P. Indra Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని, హైదరాబాద్ చుట్టూఉన్న 9 పురపాలక సంఘ ప్రాంత ప్రజలకు మంజీరా నీరును అందించుట గురించి వనరులు కేటాయించనందులకు.

Sri R. Satyanarayana:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

విశాఖ జిల్లా మాడుగులలో అర్బన్ హౌసింగ్ పథకము అమలు చేయనందుకు నిరసనగా.

Sri P. Kanakasundara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

In protest for allowing illegal constructions in Urban bodies of the State.

Sri N. Raja Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

For non implementation of the announced scheme "Housing for all".

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి నిర్మించిన పక్కా గృహ నిర్మాణానికి అందించిన ఋణ సహాయాన్ని నిర్బంధంగా వసూలు చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 191,36,68,000/- for Urban Development by Rs. 100/-

పక్కా గృహ నిర్మాణ పథకం సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందినందుకు నిరసనగా.

Demand No. XXXVI - Rural Development - Rs. 730,41,87,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Urban Development by Rs. 100/-

ఆచంట మండలము ఆచంట గ్రామము మానెంవారిపాలెంలో చిన్న పంటబోదెపై చిన్న ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

ఆంచట మండలము కోడేరు గ్రామ పంచాయితీలో ఉత్తరపాలెంవద్ద బ్యాంక్ కెనాల్‌పై ఫుటపాత్ బ్రిడ్జి నిర్మించమని కోరిననూ గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలము శేషమ్మ చెరువు పంచాయితీకి సంబంధించి తూర్పుపాలెం పంచాయితీ లిమిట్స్ నుండి శేషమ్మ చెరువు వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము పండితవిల్లూరు గ్రామము నుండి పోడూరు గ్రామము వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు గ్రామము పరిధి నుండి నంబూరి వారిగర్వు, పైడానమీదుగా పెనుమదం వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము పోడూరు గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిల్డింగు లీకేజి బాగు చేయడానికి తగు గ్రాంటు మంజూరు చేసి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము కవిటం గ్రామ పంచాయితీ పరిధిలోని కవిటం లాకు వద్ద హరిజన పేటకు మినీ వాటర్ స్కీము మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము పి. పోలవరం గ్రామ పంచాయితీ మంచినీటి పథకము పూర్తైననూ మంచినీటి పైపులైను వేయడానికి గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడురు మండలము మట్టపర్రు గ్రామము నుండి పాలకొల్లు మార్టేరు ఆర్.అండ్.బి. రోడ్డుకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము వేగండి పంచాయితీ వేడంగిపాలెంనకు మరుగుదొడ్డి మంజూరు అయిననూ గ్రాంటు విడుదల చేసి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

జిన్నూరు పంచాయితీ అన్నపూర్ణమ్మపేటలో స్త్రీలకు మరుగుదొడ్డి నిర్మాణం చేయుటకు మంజూరుకానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పెనుగొండ మండలము ప.గో. జిల్లా దేవ గ్రామ పంచాయితీ పేద హరిజన పేటలో స్త్రీలకు మరుగుదొడ్డి మంజూరు అయిననూ యింతవరకు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పాలకొల్లు మండలము అరట్లకట్ట గ్రామము నుండి కమ్మ హరిజనపేట వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పాలకొల్లు మండలము అరట్లకట్ట గ్రామములోని మంచినీటి చెరువును త్రవ్వడానికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పాలకొల్లు మండలము అరట్లకట్ట గ్రామము కమ్మ హరిజనపేటలో ప్రాథమిక పాఠశాల రిపేర్స్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పాలకొల్లు మండలము అరట్లకట్ట గ్రామము సెంటరు నుండి యు.పి. పాఠశాల వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలము కంచుస్తంభంపాలెం గ్రామమువద్ద బ్యాంక్ కెనాల్పై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మించడానికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

సకాలంలో పంచాయితీ ఎన్నికలు జరుపనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

నల్గొండ జిల్లా పరిషత్‌లోని ఇంజనీరింగ్ బ్రాంచి నల్గొండ - మునుగోడు సబ్ డివిజన్లలో గ్యాంగ్‌కూలీల సర్వీస్ బుక్‌లు పూర్తి చేయకుండ వుంచుతున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

గ్రామీణ ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నా అవసరమైన నిధులు కేటాయించి మంచి నీరందించని దానికి నిరసనగా.

Sri Ch. Vidya Sagar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

In protest against the acute water-scarcity in the twin-cities of Hyderabad and Secunderabad.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

వాటర్ పైప్ లైనులు అన్ని ప్రాంతాలలో హిమాయత్ నియోజకవర్గములో లేనందున నిరసనగా.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

In protest of the neglect of sanitation in the rural areas leading to epidemics like Gastro Entrities and resulting deaths in villages of the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For failing to provide the minimum communication need of providing a road to a substantial number of villages in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For the extreemly tardy work exhibited in the completion of Protected Water Supply Schemes throughout the State of Andhra Pradesh.

Sri Md. Razab Ali:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

మెదక్ జిల్లా కానుకుంట మాజీ సర్పంచ్ శ్రీ సుదర్శన్‌గారు లక్షలాది డబ్బులు కాజేసి పంచాయితీకిర్డు పాస్ బుక్ ఇతర రికార్డులు తారుమారు చేసినప్పటికిన్నీ ఇంతవరకు యేమి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

మెదక్ జిల్లా కాసాల, పన్యాల గ్రామాదుల సర్పంచులు పంచాయితీ నిధులు జీ.ఆర్.వై. నిధులు లక్షలాది నిధులు కాజేసినప్పటికిన్నీ జిల్లా అధికారులు (పంచాయితీలు) ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఊగిసలు వహించుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు సర్పంచుగారు పంచాయితీ నిధులు మరియు అధికారము దుర్వినియోగము చేస్తున్నట్లుగా జిల్లా అధికారులు తెల్పినప్పటికి యెలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

మెదక్ జిల్లా శివపురం గ్రామ సర్పంచు శ్రీ నర్సింహారావుగారు జే.ఆర్.వై. నిధులు రూ. 60 వేలు (సుమారు) కాజేసినట్లుగా రుజువు అయినప్పటికి పంచాయితీ రాజామాత్యులు తీర్పు యిచ్చినప్పటికిన్ని, డిస్మిస్ చేసినప్పటికిన్ని శ్రీ జిల్లా కలెక్టరుగారు ఇంతవరకు యేమి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలము కుంభోట్లపాలెం పంచాయితీకి గ్రామ పంచాయితీ ఆఫీసు నిర్మించడానికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలము లక్ష్మీపాలెం పంచాయితీవద్ద బ్యాంక్ కెనాల్పై నిర్మించిన బ్రిడ్జికి ఎప్రోచ్ రోడ్డు వేయుటకు నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలము చింతదిబ్బ పంచాయితీకి పంచాయత్ బిల్డింగ్ మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలము అబ్బిరాజు పాలెం పంచాయితీకి గ్రామ పంచాయిత్ ఆఫీసు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri P. Indra Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలో మంచినీటి సమస్య కోసం వనరులను విడుదల చేయనందులకు నిరసనగా.

Sri A. Narendra:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

"రంగారెడ్డి జిల్లా" హాయత్ నగర్ మండలంలోని కోహెడ గ్రామమునకు సంఘివారు చెల్లించవలసిన 5 లక్షల రూపాయలను వసూలు చేయకుండ గ్రామ పంచాయితీని ఇబ్బంది పెట్టినా పట్టీ పట్టనట్లు అధికారులు ఉన్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For not releasing funds to the sanctioned PWS schemes.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For not taking up "comprehensive water schemes" in Alampur Constituency, Mahabubnagar District.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For not constructing bridges across the Vagu in Alampur Constituency namely Mandoddi, Yapadinne and Gokulpad.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For not allocating Remote and Rural funds to Mahabubnagar District.

Sri P. Indra Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

మాస్టర్ ప్లాన్ పథకం క్రింద రంగారెడ్డి జిల్లాలో శాశ్వత మంచినీటి సమస్య నివారణకు వనరులు కేటాయించనందులకు.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా - పరివాహక ప్రాంతమైన చేవెళ్ల - పర్గి - వికారాబాద్ ప్రాంత రైతాంగానికి ఉపరితల బోరింగులకు వనరులు విడుదల చేయనందులకు.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా - రాజేంద్రనగర్ పురపాలక సంఘం పరిధిలో మంచినీటి మరియు డ్రైనేజి పనులకు వనరులు కేటాయించనందులకు.

Sri R. Satyanarayana:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

విశాఖ జిల్లా దేవరాపల్లి మండలములో వేచలము గ్రామము వద్ద శారదా నదిపై వంతెన మంజూరు చేయనందులను నిరసనగా (పంచాయత్‌రాజ్ డిపార్ట్‌మెంట్)

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

విశాఖ జిల్లా మాడుగుల నియోజకవర్గములో తుఫానుకు గురి అయిన పంచాయిత్ రాజ్ చెరువులు మరమ్మత్తు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

విశాఖ జిల్లా మాడుగులు మండలములో గుతివాడ గ్రామము వద్ద ఒంతెన మంజూరి చేయనందుకు నిరసన (పంచాయత్‌రాజ్ డిపార్ట్‌మెంటు).

Sri T. Seetharam:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రాష్ట్రంలో మంచినీటి సమస్య తీర్చటానికి గాను 1994 - 95 బడ్జెట్‌లో తగు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

గుంతకల్లు సమ్మరు స్టోరేజి ట్యాంకు పనుల అమలులో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంగా ఏర్పడినందున ప్రాజెక్టు వ్యయం అంచనాలకు మించి కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగమవుచున్నందుకు నిరసనగా.

Sri Baddam Bal Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

ఆంధ్రరాష్ట్రములోని అన్ని గ్రామాలకు రక్షిత నీటి పథకము ద్వారా మంచినీళ్ళు ఇస్తాము అని ప్రభుత్వము యింతవరకు మంచినీళ్ళ కొరకై ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా నీళ్ళు యింతవరకు ఇవ్వనందుకు నిరసన తెల్పుచున్నాము.

Sri D. Raja Gopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పాలకొల్లు మండలము అరట్లకట్ట గ్రామ పంచాయితీ కమ్మ హరిజన పేటలో మంచినీటి చెరువు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పెనుగొండ మండలము (పశ్చిమగోదావరి జిల్లా) దేవ గ్రామము నుండి ఆచంట సిద్ధాంతము రోడ్డు వరకు రోడ్డు వేయుటకు తగు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము పోడూరు గ్రామము లిమిట్స్ నుండి తూర్పు పాలెం గ్రామము వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో ఎస్.సి. వారికి సి.ఐ. బావులు, జీవనధార, జె.ఆర్.వై. క్రింద మంజూరి చేసినా, బావులలో నీరు సమృద్ధి కొరకు యిన్ - వెల్ బోర్లు మంజూర్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో నీటి కాలుష్యము ఉన్న 105 గ్రామాలలో, నీటి కాలుష్య నివారణ చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గము ఐదు మండలాలలో రోడ్డు మరమ్మత్తులు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము తూర్పు పంచాయితీ ఆనందపేట (హరిజనపేట)లో కమ్యూనిటి హాలు నిర్మాణం చేపట్టుటకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము జగన్నాథపురం పంచాయితీ చించినాడ కాల్వపై మంగలి గుంట వద్ద కాజ్ బ్రిడ్జ నిర్మాణానికి నిధులు మంజూరు అయినను నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలం తూర్పుపాలెం పంచాయితీ మంచినీటి పైపులైను ఎక్స్‌టెన్షన్ నిమిత్తం నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా··

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము రావిపాడు పంచాయితీలో పంటకాల్వపై చిన్న బ్రిడ్జి నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము వద్దిపర్రు పంచాయితీ లిమిట్స్ వద్ద తాడేరు డ్రైనుపై రైతులు, ప్రజలు అవసరాలరీత్యా కార్టు బ్రిడ్జి నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలము కొడమంచిలి గ్రామములో హరిజన పేటకు మంచినీటి పైపులైను ఎక్స్‌టెన్షన్ చేయుటకు చర్య తీసికోనందుకు నిరసనగా·

Sri V. Jayapal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For not alloting necessary amount for completion of Protected Water Schemes in Mogullapally, Bhoopalpally, Nagaram Villages in Parkal Assembly Constituency, Warangal District.

Sri V. Jayapal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

For not taking steps for completion of Mandal Complex Buildings in Mogullapally Mandal Head Quarters, Parkal Assembly Constituency, Warangal.

Sri Konja Bojji:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గములో వాజేడు మండలములో గుండ్లవాగు ప్రాజెక్టు సుమారు 9 కోట్ల రూపాయలతో నిర్మించినా, కనీసం ఎకర పొలానికి కూడా నీరందనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 730,41,87,000/- for Rural Development by Rs. 100/-

భద్రాచలం పట్టణానికి మంచినీటి సౌకర్యార్థం ట్యాంక్ నిర్మించాలని 4 సంవత్సరాల నుండి అడిగినా ఇంతవరకు నిర్మించనందుకు నిరసనగా.

Demand No. XLIX - Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions - Rs. 32,97,09,000/-

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 32,97,09,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

We protest for not having attempt to provide funds for taking up underground drainage system in the cities and in major towns.

To reduce the allotment of Rs. 32,97,09,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

In protest against the ever-growing menace of mosquitoes and their breeding in all parts of Hyderabad - Secunderabad.

To reduce the allotment of Rs. 32,97,09,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

To protest against the unceasing number of manholes remaining uncovered in the Twin Cities of Hyderabad and Secunderabad.

Sri V. Jayapal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 32,97,09,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

For not alloting of amount from the intensified J.R.Y. for laying proper road from R & B road Chelpur to Neredupally (M) in Bhoopalpally Mandal in Parkal Assembly Contituency, Warangal.

Sri Mohd. Rajab Ali:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 32,97,09,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

మెదక్ జిల్లా - తర్కలఖ్నాపురం సర్పంచుగారు పంచాయితీ నిధులు లక్షలాది నిధులు కాజేసినప్పటికిన్ని ఇంతవరకు విచారణ చేసి, వెంటనే తొలగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 32,97,09,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

మెదక్ జిల్లా సాదుల్లనవరము గ్రామ సర్పంచుగారు లక్షలాది నిధులు జె.ఆర్.వై. మరియు పంచాయితీ నిధులు కాజేసినప్పటికిన్ని, ఎలాంటి అభివృద్ధి కార్యక్రమములు లేకున్నప్పటికిన్ని ఇంతవరకు ఏమి చర్యలు తీసికోకుండా జిల్లా అధికారులు మౌనం వహించినందుకు నిరసనగా.

Mr. Speaker:- All the cut motions are moved.

శ్రీ పి. నాగేశ్వరరావు:- పంచాయతీరాజ్ మినిస్టర్‌గారిని ఒకటి అడగాలి. జె.ఆర్.వై. నిధుల వినియోగం విషయంలో వారొక ప్రామిస్ హవుస్‌లో చేశారు. ఇష్టం వచ్చినట్లు

ఖర్చు చేస్తున్నారు అంటే ఎం.ఎల్.ఎలను కన్‌సల్ట్ చేస్తామని అన్నారు. మాకు ఆ హామీ ఇచ్చారు. హామీ అమలు కాకపోతే గ్రాంటులెందుకు? దాని గురించి చెప్పమనండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఖమ్మం జిల్లాలో చెరువు విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు హామీ ఇచ్చాను. మా డిపార్ట్‌మెంట్ నుంచీ వేరే డిపార్ట్‌మెంట్ నుంచీ రిపోర్టు తెప్పించుకుని, జిల్లా కలెక్టరు నుంచి రిపోర్టు తెప్పించుకుని, దీనిస్లై ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు బాధ్యులని, ఆ శాఖ నుంచి ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ, ప్రభుత్వం చర్య తీసుకుంది. రెగ్యులర్ ఎంక్వయిరీకి ఆదేశించాము. గౌరవ సభ్యులు నాగేశ్వరావుగారు ప్రస్తావించారు. జెఆర్‌వై ఫండ్స్. ఐజెఆర్‌వై ఫండ్స్ ద్వారా వచ్చే డబ్బు జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించడం అనే కార్యక్రమంతో పాటు స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, వారి ప్రమేయం లేకుండా, ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఆ రోజే మనవి చేశాను. ఆ విషయంలో ఈ మధ్యనే కేంద్రప్రభుత్వంలో రామేశ్వర ఠాకూర్ గారు వస్తే, జె.ఆర్.వై మేన్యువల్ విషయంలో మార్పుల గురించి ప్రస్తావించడం జరిగింది. వారు ఢిల్లీ రమ్మని నాకు చెప్పారు. నిన్ననే వారి నుంచి మెసేజ్ వచ్చింది. త్వరలోనే వారితో చర్చించి తగు విధంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ లోగా వారు ఇచ్చిన హామీ అమలు జరగాలి కదా? మమ్మల్ని పిలిచి, సంప్రదిస్తామని అన్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ విషయంలో జిల్లా కలెక్టర్లకు అవసరమైన ఇన్‌స్ట్రక్షన్స్‌ను ఈ రోజే పంపడం జరుగుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- థాంక్స్.

## రూలు - 304 క్రింద సభ దృష్టికి తేబడిన అంశం:
## "కడప జిల్లా రాజంపేట సమీపాన గల త్రివేణీ స్టీల్స్‌లో ప్రేలుడు వల్ల ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపును" - గూర్చి.

శ్రీ కె. మదన్ మోహన్ రెడ్డి:- వెంకట రాజంపేట, రాజంపేట మండలంలో త్రివేణీ స్టీల్స్ ప్రయివేట్ లిమిటెడ్ అనే ఫ్యాక్టరీలో 16.7.93 సాయంత్రం గం. 4.30కు 14 మంది బ్లాస్ట్‌లో చనిపోవడం జరిగింది. నలుగురు అక్కడికక్కడే మరణించారు. మిగతా

వారు హాస్పటల్‌కు పోయేలోగానో, వెళ్ళిన తరువాతో మరణించారు. ఇద్దరికి గాయాలయి నాయి. ఇంత ఘోరమైన ప్రమాదం రాయలసీమలో మొట్టమొదటిసారిగా జరిగింది. ఇటు వంటి ప్రమాదం జరగగానే వెంటనే కలెక్టరు, ఎస్.పి. వచ్చి చూశారు. కానీ లేబర్ డెప్యూటీ కమీషనర్ కడపలోనే ఉండి కూడా ఆ రోజు రాలేకపోయారు. కమీషనర్‌కు ఆయన రిపోర్టులో వ్రాసుకున్నారు. పోలీసు వెళ్ళలేదు కనుక పోరాదని ఏదేదో వ్రాశారు. దాని తరువాత 17వ తేదీన ఈ డెప్యూటీ కమీషనర్, ఆయనతో పాటు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్, లేబర్ ఇన్స్‌పెక్టర్, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వీరంతా వెళ్ళి చూసి అక్కడ గల పరిస్థితిని 27వ తేదీన కమీషనర్‌కు పంపడం జరిగింది. 19వ తేదీన లేబర్ మినిష్టర్‌గా అప్పుడున్న జనార్ధనరెడ్డిగారు, నేను హైదరాబాదు నుంచి తిరుపతికి వెళ్ళి, నేరుగా ఫ్యాక్టరీకి వెళ్ళాము. అక్కడ జరిగిన ప్రమాదాన్ని, ప్రమాదానికి గురైన వారి కుటుంబ సభ్యులను చూశాము. మాట్లాడాము. అక్కడ ఆ ప్రమాద స్థలాన్ని వీడియో కెమేరాతో తీశాము. రాజంపేట ఆర్ అండ్ బి గెస్టు హౌస్‌లో కూర్చుంటే, వారి యాజమాన్యంకు సంబంధించి ఎ.వి. సుబ్బారెడ్డిగారు వచ్చారు. కలెక్టరు, ఎస్.పి., ఆర్.డి.వో. రిజిస్ట్రార్ అందరం కలసి, ఆ యాజమాన్యంతో చర్చించి, కాంపెన్‌సేషన్ ఒక్కొక్కరికీ రు. 1 లక్ష ఇప్పించాలని అడగడం జరిగింది. ఆయన రు. 100 స్టాంప్ పేపర్ మీద వ్రాసి ఇచ్చారు. ఇది 19వ తేదీన జరిగింది. 20వ తేదీన మినిస్టర్‌గారు తిరుపతి వెళ్ళిపోయారు. ఎస్.వి. హాస్పిటల్ – రూయా హాస్పిటల్‌లో ఉన్న వారిని చూశారు. 4.8.93 లోపల రు. 50 వేలు ఇస్తామని, యాజమాన్యం అంగీకరించింది. ఫ్యాక్టరీ ఫైనాన్షియల్‌గా ఇంప్రూవ్ అయిన తరువాత మినిష్టర్‌గారితో చర్చించి, అదనంగా రు.50 వేలు ఇస్తామని ఒప్పుకున్నారు. దాంతోపాటు వర్క్‌మాన్ కాంపెన్‌సేషన్ యాక్ట్ క్రింద దాదాపు రావలసినది రు. 80 వేలు ఉండవచ్చును. అది కూడా వీలయినంత త్వరలో ఇప్పిస్తామని అన్నారు. కానీ ఇంత వరకూ ఒక్క పైసా కూడా వారికి ముట్టలేదు. ఆ వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ రు. 12,13,344 అని డెప్యూటీ కమీషనర్ తేల్చి చెప్పారు. డెప్యూటీ కమీషనర్ ప్రతిసారి వారి లెటర్‌లో బాధితుల ఏజ్, వారి వేజ్ బిల్లు పంపమని, రు.12 లక్షల మొత్తం ఒక్కొక్కరి పేరుతో డ్రాఫ్టు కర్నూలు డెప్యూటీ కమీషనర్, లేబర్‌కు పంపమని చాలాసార్లు చెప్పారు. 22.7.93న ఫ్యాక్టరీ వారికి నోటీసు ఇచ్చి ఆ బాధితుల వివరాలు తెలుపమని, కాంపెన్‌సేషన్ డిపాజిట్ చెయ్యమని అడగడం జరిగిందనీ, డెప్యూటీ కమీషనర్‌కు ఫ్యాక్టరీ వారు వ్రాసిన లెటర్‌లో No provision for workmen Compensation Act, 1923, give time for the deposit of the compensation అని మెన్షన్ చేశారు. వెంటనే ఆ డిపాజిట్ చేసి ఎవరెవరికి ఇవ్వాలో, ఇవ్వమని చెప్పారు. వారి డిపెండెంట్స్ ఎవరూ క్లెయిమ్ చెయ్యలేదని మంత్రిగారి రిప్లైలో ఉంది. ఆ లేబర్ డిపెండెంట్స్ ఎవరినీ రానివ్వకుండా, అక్కడి యాజమాన్యం వారిని చంపుతామని

అంటూ. అక్కడకు వస్తే లైఫ్ ఉండదు అని బెదిరించారు. ఎవరూ కూడా డిప్యూటీ కమీషనర్ వద్దకు పోలేదు. దాంతో ఇప్పుడు ఈ మంత్రిగారు ఎవరూ రాలేదు, డబ్బు ఇవ్వలేదు అని మాత్రం వ్రాశారు. అట్లా కాకుండా లేబర్ డిపార్ట్‌మెంట్ ఏం చేస్తున్నట్లు? ఎక్కడుంది? వారి అడ్రస్‌లు తీసుకుని, ఆచూకీ తెలుసుకోవాలి. లీగల్ హేర్స్‌ను బెదిరించడం జరుగుతోంది. ఎవరూ అక్కడికి వచ్చే పరిస్థితి లేదు. లీగల్ హేర్స్‌ను చంపుతామని బెదిరించడం వల్ల, లేబర్ డిపార్ట్‌మెంట్ ముందుకు వచ్చి. వారిని పిలిపించి, మాట్లాడి కాంపెన్‌సేషన్ ఇచ్చే ప్రయత్నం చెయ్యాలి. ఏం యాక్షన్ తీసుకున్నారు? ఈ ఫ్యాక్టరీ లాస్ అయిన తరువాత అప్పుడు లేబర్ మినిస్టర్‌గా ఉన్న జనార్ధనరెడ్డిగారు వచ్చినప్పుడు ఏ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు? దానిపైన ఏం చర్య తీసుకున్నారు? నిలుపుదల చెయ్యమన్నారు. ఆ రిపేర్స్ చెయ్యకుండా ఉన్నారు. అక్కడి పరిస్థితిని జనార్ధనరెడ్డిగారు చూశారు. పరిస్థితి బాగాలేదు. ఆ ఫ్యాక్టరీలో కావలసిన ప్లాన్ ప్రకారం కట్టలేదు. వెంటనే అన్నీ చేసిన తరువాత, రీమోడల్ చేసిన తరువాత పర్మిషన్ ఇవ్వాలని చెప్పినట్లు ఉంది. నిజమేనా? ఆ విధంగా చేశారా? మంత్రిగారు చూశారా? ఫ్యాక్టరీ తెరవడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు?. ఆ విషయాలు తెలుపాలి. ఆ యాజమాన్యం వారు కోర్టుకు వెళ్ళారు. కలెక్టరు, ఎస్.సి. మంత్రి బెదిరించారనీ, అరెస్టు చేస్తామని అన్నారనీ, దాని వల్లనే సంతకం చేశాననీ హైకోర్టుకు వెడితే అక్కడి నుంచి పిటిషన్ డిస్‌మిస్ అయింది. అప్పటి నుంచీ అయిదు నెలలయింది. ఇంతవరకూ లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ఏ మాత్రం చీమ కుట్టినట్లు లేదు. కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. ఈ డిపార్ట్‌మెంట్, ఆ యాజమాన్యంతో కుమ్మక్కయిందని నాకు అనిపిస్తోంది. బయట డబ్బు ఇచ్చి, ఆ యాజమాన్యం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ అందరి నోళ్ళు మూయించిందని అందరూ అంటున్నారు. అదెంత వరకూ నిజమో నాకు తెలియదు. చనిపోయిన వారిలో దాదాపు 10 మంది మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వారు. వాళ్ళ కుటుంబాలను కూడా తరిమేశారు. అడ్రసులు తీసుకుని, వారి ఆచూకీ తెలుసుకుని, డిపెండెంట్స్‌కు కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. ఎక్స్‌గ్రేషియా ఆ యాజమాన్యంతో ఇప్పించాలి. ప్రతిసారి ఆ యాజమాన్యం తమ వద్ద డబ్బు లేదని అనడం, ఇంకా టైం కావాలని అడగడం జరుగుతోంది. ఈ యాజమాన్యం గురించి చెప్పాలంటే 21.3.91 న టేంపరింగ్ ఆఫ్‌సీల్ ఇన్ ఎలక్ట్రిసిటీ చేస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు రు. 1.58 లక్షల ఫైన్ వేశారు. దానిలో రు. 20 లక్షలు కట్టి రీకనెక్షన్ ఇప్పించుకున్నారు. అప్పీలుకు పోయిన తరువాత దాదాపు రు. 1 కోటి 1 వెయ్యి మొత్తాన్ని రు. 58 లక్షలకు పరిమితం చేశారు. ఇప్పుడు సి.ఇ వద్దకు పోయి రు. 10 లక్షలు కడితే చాలని అది కూడా మేనేజ్ చేసుకుని. ఎన్నో, కోట్ల రూపాయలు అర్జించుకున్నారు. కార్మికులకు ఆ డబ్బు ఇవ్వాలంటే బాధగా ఉంది. దీనికి తోడు కొందరు ట్రేడ్ యూనియన్ లీడర్‌గా, మంత్రిగా ఉండి, ప్రతి చోట ఆయనకు గాడ్‌ఫాదర్‌గా ఉంటూ, ఈ అసెంబ్లీలో కూడా మాట్లాడవద్దు అని చెబుతూ, ఈ కార్మికులను ఎంతో ఇబ్బంది పెడుతున్నాడన్నది, నిలిపి వేయాలనే ఉద్దేశంతో గల ఆ పెద్ద మనిషి, ఇటువంటి కార్మికులకు అన్యాయం జరుగుతుంటే, మన ప్రభుత్వం, లేబర్ డిపార్ట్‌మెంట్

ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా, కాంపెన్‌సేషన్ ఇప్పించడానికి సహకారం లేకుండా ఉంది మంత్రిగారికి కానీ ప్రభుత్వానికి కానీ ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, తప్పకుండా హైకోర్టులో చెప్పినట్లు 1 లక్ష రూపాయల కాంపెన్‌సేషన్ ఇప్పించాలనీ, జనార్ధనరెడ్డిగారు చెప్పిన దానిప్రకారం, వర్క్ మెన్ కాంపెన్‌సేషన్ క్రింద రు. 80 వేల దాదాపుగా ఒక్కొక్కరికీ రు. 1,80,000 ఇవ్వాలి. అది ప్రభుత్వ ధర్మం. బాధితులకు సంబంధించిన వారు ఎక్కడున్నా కూడా వారి అడ్రెసులు తీసుకుని, ఆ కుటుంబాలకు డబ్బు అందేట్లు ఎప్పుడు చేస్తారు? ఎట్లా చేస్తారు? ఎన్ని రోజులకు ఇస్తారు? మంత్రిగారు చెప్పాలి. కలెక్టరు నుంచి రిపోర్టు రాలేదన్నారు. దానిని తెప్పించుకోవాలి. ఇప్పటికి 8 నెలలు అయినా ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని అనవలసి వస్తుంది. తప్పకుండా వెంటనే మంత్రిగారు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:- త్రివేణీ స్టీల్స్ ప్రయివేట్ లిమిటెడ్‌లో దురదృష్టవశాత్తు 16.7.93 న ఫైర్ యాక్సిడెంట్ జరగడం దాదాపు 14 మంది చనిపోవడం జరిగింది. ఆ మిల్లు మూత పడింది. ఆ ఓనర్ ఆ చనిపోయిన వారికి సంబంధించి తలా ఒక రు. 30 వేలు ఇచ్చారు. వెంటనే ఖర్చులుంటాయని ప్రతి వర్కర్‌కీ ఇచ్చారు. ఆ మిల్లు మూత పడితే కరెంటు ఛార్జి కట్టలేదు. రు. 25 లక్షలు పే చేసి రీకనెక్షన్ పొందారు. ఇప్పటికీ అది ఫుల్‌ప్లెడ్జ్ వర్క్ చెయ్యడం లేదు. సిక్ అయింది. బి.ఐ.ఎఫ్.ఆర్‌కు అప్లయ్ చేసుకోవడం జరిగింది. కాంపెన్‌సేషన్ చెల్లించము అని వారు అనడం లేదు. క్లెయిమ్స్ పెట్టే వారు ఎవరూ లేరు.

(గౌ. ఉపసభాపతి అధ్యక్షా స్థానములో ఉన్నారు.) 1.10 మ

శ్రీ కె. మదనమోహనరెడ్డి:- అధ్యక్షా, ఇది మంత్రిగారు యివ్వవలసిన జవాబు. 304 సిగ్నెటరీస్‌లో ముద్దుకృష్ణమ నాయుడు లేరు.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:- మేము కూడా పెట్టాము, మా పేరు రాలేదు.

మిస్టర్ స్పీకర్:- వారికి స్పీకర్‌గారు పర్మిషన్ యిచ్చారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మేము కింపెన్‌జేషన్ యివ్వండనే చెబుతున్నాము. మేనేజిమెంట్ వారు కూడా కాంపెన్‌జేషన్ యివ్వడానికి సిద్ధంగా వున్నారు. రెండు యిన్‌స్టాల్‌మెంట్స్‌లో యివ్వండని చెప్పడం జరిగింది. మినిష్టర్‌గారు స్టేట్‌మెంట్‌లో

వెలెడిటీగానే యిచ్చారు. అందరు పోవడం, వెరిఫై చేయడం, కేసులు పెట్టడం జరిగింది. ఏవరైతే చనిపోయారో, వారిని ఐడెంటిఫై చేయడం జరగలేదని అన్నారు. కొడుతున్నారని అనడం అవాస్తవం. క్లెయిమ్స్ పెట్టుకుంటే, మంత్రిగారు, గవర్నమెంట్ రెండు, మూడు యిన్‌స్టాల్‌మెంట్స్‌లో యివ్వడానికి రెడీగా వున్నారు. మేనేజ్‌మెంట్ వారు యివ్వం అని చెప్పడం లేదు. రాష్ట్రప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేసేది ఏమంటే, కార్మికులకు రెండు, మూడుయిన్‌స్టాల్‌మెంట్స్‌లో కాంపెన్‌జేషన్ యిచ్చే విధంగా. లీగల్ హెయిర్స్‌కు కాంపెన్‌జేషన్ అందే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మేనేజ్‌మెంట్ వారు కొట్టడం, తరిమి వేయడం అనేది అవాస్తవం అనే విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గతంలో కూడా ఈ విషయం యిక్కడ చర్చకు వచ్చింది. వెంకటరాజంపేట స్టీల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం తరువాత నేను 304 కూడా యిచ్చాను. ఇప్పుడు పరిస్థితి ఎలా వుందనే దానిమీద 304 క్రింద చర్చకు వచ్చింది. నేను మదన్‌మోహనరెడ్డి కలిసి యిచ్చాము. ఈ సమాధానం చుసిన తరువాత కార్మికశాఖ కార్మిక శాఖగా వుండదలచుకున్నదా లేక యాజమాన్యపు శాఖగా మారదలచుకున్నదా అనేది ప్రత్యక్షంగా తమ ద్వారా అడుగుతున్నాను. ఫ్యాక్టరీలో యాక్సిడెంట్ జరిగి దాదాపు ఎనిమిది నెలల యింది. 16.7.93 తేదీన ఆ ప్రమాదం జరిగింది. 14 మంది చనిపోయారు. అది చిన్న ఫ్యాక్టరీ అంటున్నారు. ఫ్యాక్టరీ స్ట్రెంగ్త్ తక్కువని చెబుతున్నారు. చనిపోయిన 14 మందికి వర్క్‌మెన్ కాంపెన్‌జేషన్ యాక్ట్ క్రింద నష్టపరిహారం యివ్వవలసి వున్నది. గౌరవ మంత్రివర్యులు జనార్ధనరెడ్డి కూడా వెళ్లారు. 100 రూపాయల స్టాంప్ పేపర్ మీద ఎక్స్‌గ్రేషియా విషయంలో ఎగ్రిమెంట్ చేసుకున్నారు. తరువాత హైకోర్టుకు వెడితే, హైకోర్టులో కొట్టివేశారు. ఫ్యాక్టరీలో 14 మంది చనిపోయినప్పుడు. నిజంగా కార్మిక శాఖ స్పందిస్తే . The enquiry for ordering the compensation could not be taken up as the dependants of the deceased workmen have not come forward to file the claims. ఈ సమాధానం కార్మికశాఖగా వుంటే యివ్వరు. ఇది వారి బౌండెన్ డ్యూటీ. వారి ఆఫీసర్స్ ఏమి చేస్తున్నారు, క్లెయిమ్స్ తీసుకోవడంలో సహాయం చేయరా? కార్మికులకు సహాయం చేయవలసిన వారే చెబుతున్నారు. డిఫరెంట్ టైమ్స్‌లో వర్క్‌మెన్ కాంపెన్‌జేషన్ కోసం లెటర్స్ వ్రాశారు. కాపీలను మంత్రిగారికి కూడా పంపించారు. మా దగ్గర వున్నాయి. ఇంత కరస్పాండెన్స్ జరిగిన తరువాత ఎ. కృష్ణమూర్తి. ఎం.ఏ,బి.ఎల్ డెప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, కర్నూల్ రీజియన్. ఆయన మూడు లెటర్స్ వ్రాశారు. 22.7.93, 27.7.93, 29.9.93 ఈ మూడు తేదీలలో లెటర్స్ వ్రాశారు 5.11.93న కూడా ఎ.వి. సుబ్బారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్‌ను అడ్రెస్ చేస్తూ ఒక లెటర్ వ్రాశారు.

మీసమాధానంలోకూడా డబ్బు డిపాజిట్ చేయవలసిందిగా అడిగినట్లు తెలిపారు. కానీ ఆయన డిపాజిట్ చేయలేదు. ఫర్ ఆల్ మంత్స్. వర్క్‌మెన్ కాంపెన్‌జేషన్ ఆఫీసర్ నుండి రిపీటెడ్ డిమాండ్స్ వచ్చినప్పటికీ డబ్బును డిపాజిట్ చేయలేదు. మీరే మరలా క్లెయిమ్ లేదు కాబట్టి ఫర్‌దర్‌గా ప్రొసీడ్ అయ్యే పరిస్థితి లేదని చెప్పడం పూర్తి అవాస్తవం. ఈ మేనేజ్‌మెంట్ విషయంలో కొద్దిగా ముందుకు వెళ్లి చెప్పవలసిన అవసరం వుంది. ఎలక్ట్రిసిటీ సీల్స్ ట్యాంపర్ చేసినందుకు కోటీ 58 లక్షల 70 వేల 16 రూపాయలు వీరి మీద ఫైన్ వేశారు. సిరీస్ ను డిస్‌కనెక్టు చేశారు. ఫైన్ వేసింది 21.3.91 తేదీనాడు. డిస్‌కనెక్టు చేసింది 3.4.91 తేదీనాడు. తరువాత మేనేజ్‌మెంట్ వారు రికనెక్షన్ కొరకు కంజూమర్స్ కోర్టును అప్రోచ్ అయినారు. రూ. 20 లక్షలు పేచేసి, ... కృష్ణమ నాయుడు చెప్పినట్లుగా రికనెక్షన్ తెచ్చుకున్నారు. యస్.ఇ. ఎసెస్‌మెంట్స్, హైదరాబాదు, పెనల్టైజ్ చేసి 58 లక్షల 74 వేల 200 రూపాయలు కట్టండని చెప్పారు. ... మరలా అప్పీలు చేసుకున్నారు. జోనల్ ఆఫీసర్‌కు 10 లక్షల 24 వేల 680 రూపాయలు కట్టవలసిందిగాను, ఇతర జోనల్ కోర్టులకు పోకూడదనే కండిషన్‌తో తీర్పు యిచ్చారు. ఈ తీర్పు యిచ్చిన తరువాత మరలా కోర్టులో పడేశారు. అంటే ఎలక్ట్రిసిటీ ఏకాయి కట్టవలసింది కట్టకుండా యిల్లీగల్ కనెక్షన్స్ పొందిన పరిస్థితి 91 నుండీ కనబడుతోంది. ఫ్యాక్టరీలో 16.7.93 నాడు యాక్సిడెంట్ 14 మంది చనిపోయారు. వారికి కాంపెన్‌జేషన్ యిప్పించడంలో నిపలమైతే కార్మికశాఖ ఎందుకు? వైండ్ అప్ చేయండి. వాట్ పవర్స్ యు హ్యావ్ గాట్? మీకున్న పవర్స్‌ను మీరు ఎక్సర్‌సయిజ్ చేయబోవడం లేదా? ఒకవేళ ఏదైనా బాధ వుంటే చెప్పండి. లేదా బిఐయఫ్ఆర్ కు రిఫర్ చేసి మిల్లును అమ్మి వేయండి. 14 మంది కార్మికుల కుటుంబాలు ఎందుకు బాధపడాలి? ఇందులో ఏదో గందరగోళం వుంది. ...వెల్ వారి హ్యాండ్ వున్నట్లుగా కనబడుతోంది. వాళ్లు ఏవో అబ్లిగేషన్స్ పెట్టి, ...వీ యిడి అంటున్నారు. నాకు కాపీ వచ్చింది. కాన్‌స్టిట్యుయెన్సీ ఎంఎల్ఏ మదనమోహనరెడ్డి గారికి పిటిషన్ యిస్తూ నాకు కాపీ యిచ్చారు. ఫ్యాక్టరీకి 150 కిలోమీటర్ల దూరంలో వున్నామనీ ఫ్యాక్టరీకి తిరగలేకపోతున్నామనీ, తమకు రావలసిన డబ్బు యిప్పించండనీ లోకల్ ఎం.ఎల్.ఏ కు వ్రాస్తూ నాకు కాపీ పంపించారు. క్లెయిమ్స్ 8 నెలలో సాంపాదించలేక పోయారా? చాలా మంది ఆఫీసర్స్ వుంటారే వారి క్రింద. 14 కుటుంబాల వారి నుండి క్లెయిమ్ ఫారమ్స్ పూర్తి చేయించి యిచ్చే మినిమం రెస్పాన్సిబిలిటీని కూడా ఆఫీసర్స్ తీసుకోలేరా? Where we are? For whom we are working? వర్కింగ్ క్లాస్ కొరకు వర్క్ చేయండి. 14 క్లెయిమ్ ఫారమ్స్ నాకు యివ్వండి. 5 నిముషాల్లో తెప్పిస్తాను. 14 మందితో యింతకాలంగా సంతకాలు తీసుకోలేక పోయారా? సంతకాలు తీసుకోకుండా ఆన్సర్ చేయడం సరికాదు. కార్మిక మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారికి ఇప్పటికైనా ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. దేర్ వజ్ యాన్ ఎగ్రిమెంట్. ఎక్స్‌గ్రేషియా యివ్వడం అనేది సర్వసాధారణం. స్టాంపు మీద వ్రాసి

యిచ్చారు. ఇది కోయెర్షన్ అంటే మంత్రిగారిని అరెస్టు చేయాలి. కోహోర్షన్‌గా వారిని ఒప్పుకోమనండి. ఎగ్రిమెంట్ విషయం ప్రెస్‌లో కూడా వచ్చింది. మాజీ కార్మిక మంత్రి యాజమాన్యం నుండి ఎక్స్ గ్రేషియా వస్తుందని, ఒక్కొక్కరికి రూ. 1 లక్ష, వస్తుందని త్రివేణి స్టీల్స్ ప్రమాదంప్పై కార్మిక మంత్రి జనార్ధనరెడ్డి చెప్పినట్లు పేపర్లలో కూడా వచ్చింది. ఆయన దీన్ని కండెం చేయలేదు. ఏమీ లేకుండా. ఎగ్రిమెంట్ ప్లాట్ చేయడం, సబ్‌సీక్వెంట్ థట్ వచ్చి కోర్టుకు పోయే పరిస్థితి వుంటే. అది కార్మికులను మోసం
1.20 చేయడమే అవుతుంది. మీరు కనీసం యాజమాన్యాన్ని బలపరచకండి. బీ ఫర్మ్.
మ. కార్మికులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో లేబర్ డిపార్టుమెంట్‌ను యాక్టివేట్ చేస్తూ మీరు ఆర్డర్సు ఇవ్వండి ఇఫ్ యూ ఆర్ సిన్సియర్. ఏదో క్లెయిమ్స్ రాలేదని, బెదిరింపులు ఉన్నాయని చెప్పుతున్నారు. ఎవరూ బెదిరించడం లేదు. నాకు వచ్చిన లెటర్ మీకు తరువాత పంపిస్తాను. బెదిరింపులు ఉన్నా, లేకపోయినా, ఆ క్లెయిమ్ ఫారాలను దాఖలు చేయించే కనీస బాధ్యత కార్మిక శ్రేయోభిలాషిగా కార్మిక శాఖ మీద ఉంది. లేబర్ కమీషనర్‌కు, అసిస్టెంట్ కమీషనర్‌ను, లేబర్ ఆఫీసర్‌ను యాక్టివేట్ చేసి, ఇప్పటికైనా ఆర్డరు ఇవ్వమని కోరుతున్నాను. కుదుర్చుకొన్న అగ్రిమెంట్‌ను అమలుపరచండి. లేకపోతే సమ్‌థింగ్ ఫిషీ. ప్రభుత్వం యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు అన్యాయం చేసిందన్న భావన లేకుండా చేయండి. లక్ష రూపాయల నష్టపరిహారం అలాగే వర్క్‌మెన్ కాంపన్‌జేషన్ యక్ట్ ప్రకారం యాజమాన్యం డిపాజిట్ చేయవలసిన 12 లక్షల రూపాయలను డిపాజిట్ చేయించే దానికి ప్రయత్నం చేసి న్యాయమైన కార్మికుల డిమాండ్‌ను వెంటనే అమలు పరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, కడప జిల్లా రాజంపేట మండలం, వెంకటరాజంపేట గ్రామంలో ఉన్న త్రివేణి స్టీల్ ఫ్యాక్టరీలో 16.7.1993వ తేదీన జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే నల్గురు చనిపోగా, మిగతా 10 మంది, వారిని హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళుతుండగానో, లేక హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లిన తరువాతనో చనిపోవడం జరిగింది. ఈ ఫ్యాక్టరీలో దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఆ 50 మందిలో ఎక్కువ శాతం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారు. మిగతా వాళ్ళు బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్రలాంటి దూరప్రాంతాల నుండి వచ్చి పనిచేస్తున్న వారు.

ఒకసారి ఫ్యాక్టరీ విషయం చూస్తే, కార్మికులకు సంబంధించిన మస్టర్ రోల్స్ లేవు. ప్రమాదం జరిగిన తరువాత అనాటి గౌరవ కార్మిక శాఖమాత్యులు జనార్ధన్‌రెడ్డిగారు ఆ ఫ్యాక్టరీని సందర్శించేంత వరకు మస్టర్ రోల్స్ లేవు, ఇ.ఎస్.ఐ.ను. ఇంప్లిమెంట్ చేయలేదు. తరువాత సరైన రికార్డులు కూడ లేవని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం కనుక గ్రూప్ ఇన్స్యూరెన్స్ పథకం క్రింద సంవత్సరానికి ఒక్కొక్క

కార్మికుని ఖాతా క్రింద 60 రూ. లు చెల్లించి ఉండినట్లయితే, చనిపోయిన ప్రతి కార్మికుని కుటుంబానికి లక్ష రూపాయాలు మన ప్రభుత్వం తరఫున నష్టపరిహారం వచ్చే అవకాశం ఉండేది. అదే కాకుండా లేబర్ వెల్ఫేర్ ఫండ్ క్రింద ఒక్కొక్క కార్మికుని ఖాతా క్రింద 5 రూ.లు యాజమాన్యం చెల్లించే ఉంటే ఒక్కొక్క కార్మికుని కుటుంబానికి 80 వేల రూ.లు లేబర్ డిపార్టుమెంట్ నుండి వచ్చి ఉండేది. ఇటువంటివి ఏమి లేకుండా, ఆ ఫ్యాక్టరీ చాల కాలం నుండి పనిచేస్తున్నది. తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల ఘోర ప్రమాదం జరిగిపోయింది. దాని వల్ల 14 మంది కార్మికులు చనిపోయారు. ఈ సంఘటన 16వ తేదీన జరిగితే, 19వ తేదీనే అప్పటి గౌరవ కార్మిక శాఖమంత్రి స్థానిక శాసనసభ్యుడైన డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డితో కలిసి ఆ ఫ్యాక్టరీకి వెళ్లడం జరిగింది. ఫ్యాక్టరీలో జరిగిన గోరాన్ని దృష్టిలో పెట్టుకొని, తరువాత కార్మికుల సంక్షేమం పట్ల తీసుకోవలసిన లేదా చేయవలసిన చర్యలు ఏవి తీసుకోకపోవడం వల్ల, ఒక్కొక్క కార్మికుని గ్రూప్ ఇన్స్యూరెన్స్ క్రింద ఖాతా క్రింద 60 రూ.లు యాజమాన్యం చెల్లించకపోవడం వల్ల, యాజమాన్యం ఒక్కొక్క కార్మికుని కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున మొత్తం 14 లక్షల రూపాయాలు చెల్లించేందుకు అనాటి గౌరవ కార్మిక శాఖమంత్రి, జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్.పి. మరియు సంబంధిత అధికారుల సమక్షంలో యాజమాన్యంతో ఒక ఒప్పందం వ్రాసుకోవడం జరిగింది. ప్రమాదం జరిగి 8 నెలలు అయింది. ఈనాటి వరకు ఒక్క నయాపైస కూడ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు చెల్లించలేదు. అని మీ ద్వారా ఇప్పుడు ఉన్న కార్మికశాఖ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అయితే ఈనాడు ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో గాని, యాజమాన్యం ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో గాని నష్టపరిహారం తీసుకోవడానికి చనిపోయిన కార్మికుల కుటుంబాల వారు ముందుకు రాలేదని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నేను అడుగుతున్నాను – ఈ కాలంలో, ఈ ప్రపంచంలో లక్షరూపాయలు నష్టపరిహారం వస్తున్నది అంటే తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదని చెప్పడం హాస్యాస్పదం. ఇంకొక విషయం ఏమిటంటే, ఒకవేళ యాజమాన్యానికి చిత్తశుద్ధి ఉంటే, అప్పటి కార్మిక శాఖమంత్రి సమక్షంలో వ్రాసుకొన్న అగ్రిమెంట్‌కు కట్టుబడి ఉండాలి. కోర్టుకు వెళ్లడానికి ప్రయత్నించి ఉండేవారు కాదు. కాని అగ్రిమెంట్ వ్రాసుకొన్న తరువాత కూడ వారు కోర్టుకు పోయి, "మేము కొంత మంది వ్యక్తుల ప్రోద్బలంతో, అగ్రిమెంట్ మీద సంతకాలు పెట్టాం, కాబట్టి మేము ఏలాంటి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం లేదంటూ కోర్టు తీర్పు ఇవ్వవలసిందిగా" అప్పీలు చేసుకొన్నారు. దీనితోనే ఆ యాజమాన్యం యొక్క ఉద్దేశ్యం మనకు అర్థమవుతుంది. యాజమన్యానికి చిత్తశుద్ధి లేదని. యాజమాన్యం ఇంతవరకు ఒక్క నయాపైస కూడ చెల్లించలేదు. అదే విధంగా ప్రభుతం తరఫున లేబర్ వెల్ఫేర్ ఫండ్ క్రింద 5 రూ.ల చొప్పున కట్టి ఉంటే, ఒక్కొక్క కార్మికునికి

80 వేల రూ. లు చొప్పున మొత్తం 14 మందికి కార్మికులకు ఇంచుమించు 12 లక్షల రూ.లు చెల్లించవలసి ఉంటుంది. ప్రభుత్వం నుండి కూడ ఇంతవరకు ఒక నయాపైసా రాలేదు. ఈ పరిస్థితులన్నింటిని తట్టుకోలేక చాల మంది కార్మికులు వారి వారి స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడం జరిగింది. కాబట్టి నేను కోరేది ఏమిటంటే, వ్రాసుకొన్న అగ్రిమెంట్ ప్రకారం చనిపోయిన ప్రతి ఒకరి కార్మికుని కుటుంబానికి లక్ష రూపాయలు, అదే విధంగా ప్రభుత్వం నుండి ఒక్కొక్క కార్మికుని కుటుంబానికి రావలసిన 80 వేల రూ.లు వెంటనే చెల్లించాలి. అదే విధంగా యాజమాన్యం డిపాజిట్ చేయవలసిన డబ్బును వెంటనే లేబర్ డిపార్టుమెంట్‌తో డిపాజిట్ చేయించాలని కోరుతున్నాను. చనిపోయిన కార్మికుల కుటుంబాలు వేరే ప్రాంతాలకు వెళ్లిపోయినప్పటికీ, చనిపోయిన కార్మికులకు సంబంధించిన మస్టర్ రోల్స్‌లో ఉండే అడ్రసులను పట్టుకొని, వారిని తీసుకొని వచ్చి, నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉంది. ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగి నష్టపోయినా, ఇంకొక ఫ్యాక్టరీని పెట్టుకోవచ్చు. కాని ఆఫ్యాక్టరీలో పనిచేసే వ్యక్తి చనిపోతే, ఆ వ్యక్తి ప్రాణాన్ని తిరిగి ఇచ్చే స్థితిలో లేము కాబట్టి కనీసం కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి సాధ్యమైనంత త్వరలో నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

యాజమాన్యం ఫ్యాక్టరీ నడిపే విషయంలో చేస్తున్న అవకతవకల గురించి ఇందాక ప్రసాద నాగేశ్వరరావుగారు చెప్పారు. మస్టర్ రోల్స్‌ను నిర్వహించకపోవడం, ఇ.ఎస్.ఐ, గ్రూప్ ఇన్స్యూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్‌లను నిర్వహించకపోవడమే కాకుండా, చాల కాలం నుండి ఎలక్ట్రిసిటీ ఛార్జీలను చెల్లించక, ఎగవేసే ఉద్దేశ్యంతో యాజమాన్యం ఉన్నది. ఇవి ఏవీ చేయకపోయినప్పటికీ, ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదాలను నివేదించే సౌకర్యాలు లేకపోయినప్పటికీ, ప్రభుత్వం మళ్లీ ఆ ఫ్యాక్టరీ నడవడానికి అనుమతి ఇచ్చింది. ఇది కార్మికుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నది. ఈ ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉన్నది కాబట్టి ఎంత గొప్పవాళ్ళు అయినా, ఎలాంటి వ్యక్తులు అయినా సరే, ఈ పేద కార్మికుల కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మనవి చేస్తున్నాను. ఇంకొక దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక సభ్యుడు ఇందాక మాట్లాడుతూ యాజమాన్యంతో ప్రభుత్వానికి సంబంధం ఉన్నదని ఆరోపించారు. యాజమాన్యంతో తెలుగుదేశానికి కాని సి.పి.ఐ.తో గాని, సి.పి.ఎం. తో గాని సంబంధాలు ఉన్నాయా లేవా అని చూడకుండా, అక్కడ ఉన్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి జరిగిన అన్యాయాన్ని సరిచేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. ఈ ప్రభుత్వం ఎప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందనే మనవి చేస్తున్నాను. ప్రమాదం జరిగిన తరువాత అప్పటి కార్మిక శాఖ మంత్రి శ్రీ పి. జనార్దన్‌రెడ్డిగారు 19వ తేదీన కడపలో ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ పేపరు

క్లిపింగ్సు మీకు పంపిస్తున్నాను. ఒక కోటీ 50 లక్షల రూపాయల ఎలక్ట్రిసిటీ బిల్లు ఎగవేశారు. 10 లక్షల దాకా కట్టకుండా కోర్టుల నుంచి స్టే తెచ్చుకున్నారు. పేపరు క్లిప్పింగు పంపెతున్నాను. న్యాయం చేయాల్సిన అవసరం వుంది. ఈ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. చనిపోయి 8 నెలలైనా యింతవరకూ ఒక్క నయాపైసా కూడా యివ్వకపోవడం దారుణమని మనవి చేస్తున్నాను. చనిపోయినవారి అడ్రసులు మన దగ్గరున్నాయి. ఈనాడు క్లెయిము చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని మనవి చేస్తున్నారు. కాని ఈ రోజు క్లెయిము చేసిన వ్యక్తులు యాజమాన్యం దగ్గరకు పోలేక శాసనసభ్యులకు ఉత్తరాలు రాసుకుంటున్నారు. ఈ విషయాలు దృష్టిలో వుంచుకుని సాధ్యమైనంత త్వరగా కాంపెన్సేషను పే చేయడానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

కార్మిక, ఉపాధికాల్పన శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):– అధ్యక్షా, త్రివేణి స్టీలు ఫ్యాక్టరీ స్క్రాప్ స్టీలును కరిగించే యూనిటు. ఇది కడప జిల్లా, రాజంపేట మండలం, వెంకటరాజం పేట గ్రామంలో ఉంది. ఇది 1988 సంవత్సరంలో ఫ్యాక్టరీగా రిజిస్టరయింది. ఫ్యాక్టరీలో 70 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

16–7–1993 తేదీ సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో ప్రొడక్షను మేనేజరు, శ్రీ సుబ్బారెడ్డి పర్యవేక్షణ క్రింద ఇండక్షను ఫర్నేస్‌ను ఖాళీచేయడంకోసం పైభాగంలో గట్టిపడిన లోహపు భాగాన్ని తొలగించేందుకు కార్మికులు ప్రయత్నం చేస్తున్నారు. అపుడు కరిగి వేడిగావున్న లోహం అకస్మాత్తుగా ఫర్నేస్ దగ్గర, చుట్టుప్రక్కల పనిచేస్తున్న కార్మికులపై పడడంవల్ల నలుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు. దరిమిలా, 10 మంది మృతిచెందారు. ఆ దుర్ఘటనలో మొత్తం 14 మంది కార్మికులు మరణించారు.

కడపలోని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు, కర్నూలులోని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు 17–7–1993 తేదీన ఫ్యాక్టరీని సందర్శించారు. అప్పటి కార్మికశాఖమంత్రి, ఫ్యాక్టరీల శాఖ డైరెక్టరు, కర్నూలులోని ఫ్యాక్టరీల శాఖ డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టరు 19–7–1993న ఫ్యాక్టరీని సందర్శించారు.

కడపలోని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు 14–10–1993న శ్రీ ఏ.వి. సుబ్బారెడ్డిపై కేసు పెట్టి, రాజంపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో 14 కౌంట్లపై 5 ఛార్జిషీట్లను దాఖలు చేశారు. కేసు విచారణలో ఉంది.

రూలు-304 క్రింద సభ దృష్టికి తేబడిన అంశం : కడప జిల్లా రాజంపేట సమీపాన గల త్రివేణి స్టీల్స్‌లో పేలుడు వల్ల ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లింపును గూర్చి.

కార్మికుల నష్టపరిహార చట్టం క్రింద మరణించిన కార్మికులు న్యాయపరమైన వారసులకు పరిహారం చెల్లింపుకు సంబంధించి త్రివేణి స్టీల్సు ఫ్యాక్టరీ యాజమాన్యానికి 22-7-1993న నోటీసును జారీచేయడం జరిగింది. మరణించిన కార్మికుల వివరాలను పంపవలసిందిగాను, చట్టం క్రింద చెల్లించవలసిన నష్టపరిహార మొత్తాన్ని డిపాజిటు చేయవలసిందిగాను ఆ నోటీసులో కోరడం జరిగింది.

యాజమాన్యం నుండి వివరాలు అందనందున, కర్నూలులోని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు ఫ్యాక్టరీ వద్ద జరిపిన విచారణల ఆధారంగా, మృతుల బంధువులకు చెల్లించదగు పరిహారం క్రింద రూ. 12,13,144/-ల మొత్తాన్ని డిపాజిటు చేయవలసిందని యాజమాన్యాన్ని కోరారు. మృతుల బంధువులు క్లెయిము పిటీషనును దాఖలు చేసి, దానిపై నిర్ణయం జరిగినవెంటనే తాము పరిహారం మొత్తాన్ని డిపాజిటు చేస్తామని యాజమాన్యం వారు డిప్యూటీ కమీషనరుకు తెలియజేశారు. క్లెయిము పిటిషను దాఖలుచేయడానికి బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో విచారణను చేపట్టడానికి వీలుపడలేదు. కార్మికుల నష్టపరిహారం కమీషనరుకు క్లెయిము పిటిషన్లు చేసుకోవలసిందిగా బంధువులకు సలహా ఇవ్వమని కార్మిక అధికారిని, సహాయ కార్మిక అధికారిని ఆదేశించడమయింది.

ఈ విషయమై విచారణ జరిపేందుకు కడప జిల్లా కలెక్టరు మేజిస్టీరియల్ విచారణకు ఉత్తరువు చేశారు. రాజంపేట రెవిన్యూ డివిజనలు అధికారి మరియు సబ్ డివిజనలు మేజిస్ట్రేటును విచారణాధికారిగా నియమించడం జరిగింది. ఆయన నివేదిక అందవలసి ఉంది. అధ్యక్షా, ఇకపోతే గౌరవ సభ్యులు మదనమోహనరెడ్డి గారు, పువ్వాడ నాగేశ్వర రావుగారు, ముద్దుకృష్ణమనాయుడు గారు, చిన్నారెడ్డిగారు యింకా కొంతమంది గౌరవ సభ్యులు తెలిపినట్లు కార్మిక శాఖ కార్మిక సంక్షేమం కోసమే పని చేస్తున్నది. దీనికి ఒక చట్టం వుంది. చట్టపరిధిలో పని చేస్తున్న మాట తెలుపుతున్నాను. చట్టాన్ని అతిక్రమించి పనిచేయడానికి ఏ ప్రభుత్వానికీ రుల్సు లేవు. కాని క్లెయిము పిటీషన్సు రాలేదన్నది వాస్తవం. లా ప్రకారం క్లెయిము పిటీషను లేకుండా లీగల్ హేర్ ఎవరో తెలియకుండా క్లెయిము చేయలేం.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చట్టాన్ని అతిక్రమించమని చెప్పడం లేదండి. చట్టం సరిగ్గా అమలు చేయమంటున్నాం. మీ అధికారి చెప్పారు డబ్బు డిపాజిట్టు చేయమని. మీరు ఇలా డిపాజిట్టు చేయలేదు. ఏం చర్య తీసుకున్నారో చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- కేసులు పెట్టాం. 5 ఛార్జిషీట్ల మీద పెట్టిన కేసులు నడుస్తున్నాయి.

కడప జిల్లా రాజంపేట సమీపాన గల త్రివేణి స్టీల్స్‌లో పేలుడు వల్ల ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపును గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కేసులెట్లాగూ పెడతారండి. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మెల్టింగు తీస్తూ వుంటే పైనుంచి పడ్డారు. వాళ్ళు చనిపోయారు. నిజానికి యిప్పటికి కూడా అక్కడ రిపేరు సరిగ్గా జరగలేదు. రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల జరిగింది. కేసులు పెట్టకుండా ఎలా వుంటారు? వర్క్‌మెన్ కాంపెన్సేషను యాక్టు కింద కర్నూలు రేంజి ఆఫీసరు డబ్బు డిపాజిట్టు చేయవల్సిందిగా చెప్పారు. డిపాజిట్టు చేయకపోతే ఏమి చర్య తీసుకుంటారు? డిపాజిట్టు చేయనివ్వండి. లేకపోతే డబ్బు గవర్నమెంటు దగ్గరే వుంటుంది. ఏ ఫూలూ కూడా డబ్బు వస్తూ వుంటే క్లెయిము చేయకుండా వుండడు. దానికి కారణాలు వేరే వున్నాయి. ఆ కారణలు ఏమిటో పరిశీలన చేద్దాం.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆ పధ్నాలుగు పిటీషన్సూ తమకిస్తే 3 రోజుల్లో తెస్తామని అన్నారు. యివ్వడానికి నాకు అభ్యంతరం లేదు. ఎ.సి.లను గాని, ఎల్.ఓ.లను గానీ రాజంపేటలో ఎప్పుడు వుండమంటారో చెప్పండి. సంబంధిత లీగల్ హెర్‌లను తీసుకువచ్చి క్లెయిము పిటీషన్సు యిప్పించండి. ఎవరో బెదిరిస్తున్నారని, ప్రభుత్వం ఇన్‌ఫ్లుయెన్సు అవుతోందని, అధికారులు డబ్బు తీసుకుని మ్యానేజి చేస్తున్నారని అన్నారు. అవన్నీ అవాస్తవాలు. చట్టం ప్రకారం క్లెయిము పిటీషన్లు డిప్యూటీ కమీషనరు ముందు గానీ, కమీషనర్ ఆఫ్ అధారిటీ ముందు గానీ ఫైలు కావాలి. ఎ.సి.లను, ఎల్.ఓ.లను ఎక్కడ పెట్టమంటే అక్కడ పెడతాను, 3 రోజులలో క్లెయిము పిటీషన్సు చేస్తే మాకు అభ్యంతరం లేదు గౌరవనీయులు మాధవరెడ్డి గారు ఒక కవరింగు లెటరు రాస్తూ, క్లెయిము రాలేదనీ ఒక మృతుని తాలూకు వ్యక్తిని తెచ్చారు. అధికారులను పిలిచి, చర్చించడం జరిగింది. దీనిని మనం క్లెయిము పిటీషనుగా తీసుకుని ఫైలు చేయడానికి రూలు పొజిషను అనుమతిస్తుందా అని అడిగితే, అలా తీసుకుంటే లీగల్‌గా తిరిగి మేనేజిమెంటు కోర్టుకు వెడితే చెల్లదని అన్నారు. నేను సభ్యులకు లెటర్ వ్రాయమని, లీగల్ హెర్‌ను పిటీషను క్లెయిము చేయమని కోరుతున్నాను. నాకు అభ్యంతరం లేదు. లోకల్ ఎం.ఎల్.ఏ మాధవరెడ్డి గారి యింటివద్ద అధికారులను ఏర్పాటు చేస్తాను పిటిషన్లు ఫైలు చేయడానికి, నిజానికి ఈ క్లెయిములు క్లియర్ కావడానికి 7 నుంచి 8 నెలల సుమారుగా పడుతుంది. ఈ క్లెయిము పిటిషన్సు ఒకటి రెండు నెలల వ్యవధిలో సెటిల్ కావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నాం. కాని గవర్నమెంటు వద్ద డిపాజిట్టు చేయడానికి అడిగితే ప్రస్తుతం ఆ ఫ్యాక్టరీకి వున్న ఆర్థిక పరిస్థితి ఏమిటంటే - ఆ ప్రాజెక్టు ఒక కోటి రూపాయల స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ అది. బ్యాంకు నుంచి అప్పు తీసుకున్నది 80 లక్షల రూపాయలు. రెండు కోట్ల రూపాయలకు పైగా చెల్లించాల్సినవి వున్నాయని, ఆ ఫ్యాక్టరీ అవి చెల్లించలేని ఆర్థిక స్థితిలో వుందని చెబుతున్నాను. వాళ్ల క్లెయిము పిటీషన్సుకు అవార్డు పాస్ చేసిన వెంటనే మేము పే చేయడానికి సిద్ధంగా వున్నామని యాజమాన్యంతో నిన్న మేము జరిపిన చర్చలలో వారు చెప్పడం జరిగింది. నాకు అభ్యంతరం లేదు. రేపటినుంచి 3 రోజులు అధికార్లుకు అక్కడ వుంచుతాను. కార్మికుల సంక్షేమం కోసం, సౌఖ్యం కోసం లేబర్ డిపార్టుమెంటు పని చేస్తోంది. అపోహాలు వద్దు.

నాగేశ్వరరావుగారు నెల్లిమర్ల విషయం ఎత్తారు. వారికి తెలుసు. అక్కడ ఫైట్ ఎందుకు జరుగుతోందో వారికి తెలుసు. కార్మికుల సంక్షేమ కోసం జరుగుతోందో, లేక కార్మిక న్యాయకత్వం కొసం జరుగుతోందో వారికి తెలుసు. కార్మిక సంక్షేమం కోసం అంత పట్టుదలతో వున్న కార్మికనాయకులు వారికోసం ఆ మాత్రం త్యాగం చేసే పరిస్థితిలో లేరా? పెద్దలకు తెలుసు.

4.40 సా.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు మమ్మలను పిలుస్తామన్నారు. పిలవలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నాగేశ్వరరావుగారితో మాట్లాడాను. పిలుస్తాను అన్నాను. పిలుస్తాను. సమావేశం ఎక్కడ వుందీ, యాజమాన్యంతో మాట్లాడి చెబుతాను.

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్య లేచి మాట్లాడడానికి ప్రయత్నించసాగారు)

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- కృష్ణయ్యగారూ, కూర్చోండి క్లారిఫికేషన్ తరువాత అడగండి

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఇందులో వారికి సంబంధం లేదు. క్లారిఫికేషన్ అడగడానికి నెల్లిమర్ల విషయంలో 304 ఎనౌన్స్ చేయడానికి స్పీకర్‌గారు లోపలకు రమ్మన్నారు నాగేశ్వరరావుగారు అడిగారు సమాధానం చెబుతున్నాను. కావాలంటే అక్కడికి రమ్మనండి

శ్రీ ఎన్ వి. కృష్ణయ్య:- లేబర్ రూల్స్ మంత్రిగారికి తెలియవా? తెలియక పోతే తెలుసుకోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- స్పీకర్‌గారు పర్మిషన్ యిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. ఈ విషయంలో పి. నాగేశ్వరరావుగారిని, బి. వెంకటేశ్వరరావుగారు వీరితో సమావేశం ఏర్పాటు చేసి ఉన్న పరిస్థితులు వివరంగా వారికి తెలియజేస్తాను. కార్మికులకు కాంపెన్సేషన్ ఇచ్చేదానికి కార్మికశాఖ దృఢనిశ్చయంతో పనిచేస్తుందని, ఇందులో ఏ వత్తిడి, ఇన్‌ఫ్లుయెన్స్ గానీ, అధికార దుర్వినియోగం గానీ లేదని ఏవిధమయిన ప్రలోభం లేదని గౌరవసభ్యులతో తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. మదన్‌మోహన్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు దృఢ నిశ్చయంతో ఉన్నామని అంటున్నారు. హైకోర్టు పిటీషన్ డిస్‌మిస్ చేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయలు

కడప జిల్లా రాజంపేట సమీపాన గల త్రివేణీ స్టీల్స్‌లో పేలుడు వల్ల ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపును గూర్చి.

ఇవ్వవలసి ఉంటుంది కాబట్టిమెంటనే అది ఎందుకు ఇప్పించకూడదు? ఎందుకు చేయకూడదు? యాజమాన్యం వద్ద డబ్బు లేదంటున్నారు. డబ్బు లేకపోతే ఎలక్ట్రిసిటీ వాళ్ళకు ఫైన్ వేస్తే 1 కోటి 53 లక్షలు కట్టమనేకి 21.3.91 వేశారు. 3.4.91 న డిస్‌కనెక్టు చేశారు. టోటల్ 22 లక్షలు కనెక్షన్లకు ఇచ్చారు. యాజమాన్యం దగ్గర ఆస్తులు లేవా? చనిపోయిన వాళ్ళు వస్తారా? మినిస్టరుగారికి ఒక లెటరు ఇచ్చాను శ్రీకాళం వెంకట రామి రెడ్డి అనే వారి కుమారుడు చనిపోయాడు. వాళ్ళకు ఎందుకు ఇప్పించకూడదు? ఎందుకు రాలేదు వాళ్ళు. డబ్బులు ఇస్తామంటే వచ్చేవాళ్ళు లేరా. మినిష్టరుగారు ఏ ఇంటర్‌ఫియరెన్స్ లేదు అంటున్నారు. నేను అంటున్నాను. ఇందులో ఇంటర్‌ఫియరెన్స్ ఉంది. కావాలంటే ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. జనార్ధన రెడ్డిగారి పక్కనే వున్నప్పుడు ఆయనకు ఫోన్ చేసి మీరు రాజంపేటకు రావద్దు అని చెప్పినవాళ్ళు వున్నారు. నేను విన్నాను. తప్పకుండా ఇంటర్‌ఫియరెన్స్ ఉంది. ఒక లక్ష రూపాయలు ఇప్పించ వచ్చునని సమాధానం చెబితే కానీ వెలుతాడు. 1 లక్ష రూపాయలు ఇప్పుడు వెల్ఫేర్ ఫండ్ ఉంది. దానిని గురించి చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- యాజమాన్యం కొరకు వెళ్ళింది అన్నారు. అధికారులను నేను అడిగినప్పుడు వారు కాట్చివేయడం కాదు. ఇది సివిల్ కేసు కాబట్టి సివిల్ కోర్టులో అపీల్ వేయమన్నారు. కేసు కొట్టివేయలేదు. నేను ఇందాకే చెప్పాను గౌరవసభ్యులతో.

శ్రీ పి. నాగేశ్వర రావు:- అంటే అర్థం ఏమిటి? ఎలో చేయలేదనే కదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- కొట్టివేశారు అంటే దానికి చెప్పాను తప్ప మేనేజ్‌మెంట్‌ను నెత్తిన వేసుకొని సపోర్టు చేయడానికి సిద్ధంగా లేను. మేనేజ్‌మెంట్ తరఫున అర్గ్యూ చేయడంలేదు. కార్మిక శాఖమంత్రిగా కార్మికులకు న్యాయం చేయడానికి ఉన్నాను తప్ప వేరే ఏమీలేదు. చట్టపరంగా చర్యతీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. మేనేజ్‌మెంటు తరఫున వకాల్తా తీసుకొని వాదించడానికి సిద్ధంగా లేనని చెబుతున్నాను. కేసు కొట్టివేశారు కాబట్టి ఏమి యాక్షన్ తీసుకొంటున్నామో చెబుతున్నాను. దానికే చెప్పాను తప్ప ఇందులో నాకేమీ ఇంటరెస్టు లేదు. ఉన్న రికార్డ్సు ప్రకారం నేను చెబుతున్నాను. గౌరవసభ్యులు మదన్‌మోహన్ రెడ్డిగారు అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, మంత్రిగారు రాంగ్ కన్‌స్ట్రక్షన్‌మెంట్ చేశారు అని విన్నాను. నేను లోతుగా వెళ్ళి .....

రూలు–304 క్రింద సభ దృష్టికి తేబడిన అంశం : కడప జిల్లా రాజంపేట సమీపాన గల త్రివేణి స్టీల్స్‌లో పేలుడు వల్ల ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లింపును గూర్చి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– దానిలో పెద్ద ఆర్గ్యుమెంట్ లేదు. నేను వ్యతిరేకించడం లేదు. గౌరవసభ్యులు మదన్‌మోహన్ రెడ్డిగారు లేఖ ఇచ్చాను అన్నారు. దానికి కూడా రిప్లయి చెప్పాను. దానిని తీసుకొని అధికారులకు చెప్పి క్లెయిమ్ పిటీషన్ తీసుకొని క్లెయిమ్ చేయడానికి అవకాశం ఉంది. మేనేజిమెంట్ కోర్టుకు వెళ్లి అపోజ్ చేసినా చెల్లదు కాబట్టి వారికి ముందే చెప్పాను. ఎల్.వో ఎక్కడ కావాలంటే అక్కడ పెడతాను అని చెప్పాను. నాగేశ్వరరావు గారికి క్లెయిమ్ పిటీషన్ ఇమ్మంటే ఇస్తాను. సత్వరమయిన చర్యలు తీసుకోవాలంటే చట్టపరంగా కార్మికశాఖ అధికారులను వెతుక్కొని చేయాలి అంటున్నారు. కాబట్టివారు అధికారులను ఎక్కడ పెట్టమంటే అక్కడ పెడతాను. రాజంపేటలో ఎల్.వో పెట్టమంటే పెడతాను. మదన్ మోహన్ రెడ్డిగారికి ఇస్తాను. నాకేమీ అభ్యంతరం లేదు. వీటిని తొందరగా ఫైల్ చేసేట్లు తొందరంగా సెటిల్ చేసేట్లు చూస్తానని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

డా.జి. చిన్నారెడ్డి:– అధ్యక్షా, మంత్రివర్యులు వారు తయారుచేసిన రిటెన్ స్టేట్‌మెంట్ కాకుండా మేము అడిగిన అన్ని ప్రశ్నలకు చాలా వివరంగా సమాధానం చెప్పారు. వారు ఇంకా ముందుకు పోయి క్లెయిమ్ పిటీషన్‌కు కావాల్సిన సంబంధిత అధికారులను కావాల్సిన ఎం.ఎల్.ఏ ఇంటిముందు పెడతామంటున్నారు క్లెయిమ్‌లో ఇంతవరకు ఎటువంటి డబ్బు ఇవ్వలేదని చెప్పారు. ఇవ్వబోతున్న డబ్బు కేవలం లేబర్ వెల్‌ఫేర్ ఫండ్ క్రింద ప్రభుత్వం ఇచ్చే 80 వేల రూపాయలు ఇవ్వబోతున్నారా లేకపోతే, గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద సంవత్సరానికి ప్రభుత్వానికి 60 రూపాయలు కడితే చనిపోయిన సమయంలో ఒక లక్ష రూపాయలు ఇచ్చేదానికి ఆస్కారం ఉంది. కాబట్టి మొత్తం లక్ష 80 వేలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అటువంటిది లేదు. వెల్‌ఫేర్ బోర్డు ఫ్యూనరల్ ఎక్స్‌పెండిచర్ క్రింద ఐదు వేల రూపాయలు ఇస్తారు తప్ప ఇంకొకటి వుండదు. గ్రూప్ ఇన్సూరెన్స్ యాజమాన్యం కవర్ చేస్తే అవుతుంది. లేకపోతే లేదు.

శ్రీ జి. చిన్నారెడ్డి:– యాజమాన్యం కవర్ చేయాలని ప్రైవేటు ఎగ్రిమెంట్ అనాడు మన్నా కార్మిక శాఖ మధ్యలో రావడం జరగదు అన్నారు. చనిపోయి 8 నెలు అయింది. ఇంతవరకు ఇవ్వకపోతే ఎట్లా? దీనికి బాధ్యత వహించ వలసిన అవసరం ఉంది. ఎందుకంటే మనం కార్మికుల వెంట ఉన్నామనీ కార్మికులు గమనించాలంటే వెంటనే దీనిని సెటిల్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ ఎస్.వి. కృష్ణయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య స్పీకర్ గారి పోడియం వద్దకు వచ్చారు)

కడప జిల్లా రాజంపేట సమీపాన గల త్రివేణీ
స్టీల్స్‌లో పేలుడు వల్ల ప్రాణాలు కోల్పోయిన
కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం
చెల్లింపును గూర్చి.

1.50 మ.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ 304 నెల్లిమర్ల జూట్ మిల్‌కు సంబంధించింది కాదు. మీరు ఏది మాట్లాడినా రికార్డులలోకి పోదు. మీరు దయచేసి కూర్చోండి. ఈ 304 వేరు, మీరు మాట్లాడేది వేరు.

శ్రీ కె రోశయ్య:– ప్రతి ఒకరు ఇలాగేహౌజ్‌లో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు చేయడం మంచిది కాదు.

శ్రీ ఎన్.వి.కృష్ణయ్య:– ***

శ్రీ కె. రోశయ్య:– మీరు అంతకంటె ఎక్కువ చేస్తున్నారు. నేను వారితో వాదించడం నా అభిమతం కాదు. నేను ఛైర్‌కు అప్పీల్ చేస్తున్నాను, కొంచం ఈ 10 మంది ఉన్నప్పుడైనా ఆర్డర్‌లో నడవాలి. నేను చెప్పిందేనడవాలని అంటె, సభ నడవడం కష్టం. మీరు ప్రొసీజర్ ప్రకారం నడిపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు దయచేసి కూర్చోండి కృష్ణయ్యగారూ. నెల్లిమర్ల జూట్ మిల్‌కు వేరే 304 వస్తుంది. ఆ సబ్జెక్ట్ వచ్చినపుడు మీరు మాట్లాడండి దానికి ఇప్పుడు క్లారిఫికేషన్ రాదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– మీరు నెల్లిమర్ల జూట్‌మిల్ సబ్జెక్టు తరువాత తీసుకుంటాననిహామీ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను హామీ ఇవ్వను. 304 ఇచ్చారు, వారు ప్రొసీజర్ ప్రకారం వస్తుంది. మీరు దయచేసి కూర్చోండి. లేకపోతే మిమ్మల్ని నేమ్ చేయవలసి వస్తుంది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– చేయండి, అంతకంటే ఏం చేస్తారు? లేబర్ మినిష్టర్ యూనియన్‌దే తప్పు అని అంటున్నారు. ఆయన యూనియన్‌దే తప్పు అన్నాక మేము మాట్లాడాలా వద్దా చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మిమ్మల్ని నేమ్ చేయవలసి వస్తుంది, కూర్చోండి.

*** Expunged and ordered by the Chair.

నిబం-304 క్రింద సభ దృష్టికి తేబడిన అంశం:
(2) సిద్దిపేటలో రైతులపై పోలీసు కాల్పులను గూర్చి, నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో పోలీసు స్టేషనులో వ్యక్తులను నిర్బంధించుటను గూర్చి.

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, నెల్లిమర్ల సమస్య వారు ఈ సందర్భంలో ప్రస్తావించారు కాబట్టి, వారు చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. ఇది వరకు 304 పరిశీలించాము. మేము ఎందుకు అడిగింది. మంత్రిగారిని, ఓనర్స్ వారిని కూడా పిలవండి; మీరు ఒక కామెంట్ చేశారు. మీరు కామెంట్ చేశాక, మా రిక్వెస్ట్ ఏమిటంటే, నాయకుల ప్రాబల్యం కోసం అని మీరు తప్పనిసరిగా పేరు తీసి చెప్పిన తరువాత ఏమి అనుకుంటారు? మాతో సాటే వారిని కూడా పిలవండి.

శ్రీ కెన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, మీరు దయచేసి రికార్డులు చూడండి. నేను ఎవరినీ నేమ్ చేయలేదు. మీరు అడిగారు. నేను మిమ్మల్ని పిలిచి మాట్లాడతాను అన్నాను. పెద్దలు మీరందరూ కలిసి కూర్చొని మీరు ఎట్లా చేద్దామంటే అట్లా చేద్దాము. ఎందుకు జరిగింది, ఎక్కడ జరిగింది ఇవన్నీ నిర్ణయం చేద్దాము అన్నాను తప్ప, ఎవరినీ నేమ్ చేయడం గాని, ఎవరికీ బ్లేమ్ వేయడం కానీ జరుగలేదు. మరి ఎలా వారు దానిని అపార్థం చేసుకున్నారో తెలియదు.

శ్రీ టి. వెంకటేశ్వర రావు:- వర్గాలకు పిలిచినపుడు ఆ ఎం.ఎల్.ఎ.లను కూడా పిలవండి. ఎందుకంటే యమికబుల్ సెటిల్‌మెంట్ కావాలి.

శ్రీ కెన్నా లక్ష్మీనారాయణ:- వారినీ పిలిచి మాట్లాడతాము.

(2) సిద్దిపేటలో రైతులపై పోలీసు కాల్పులను గూర్చి, నిజామబాద్ జిల్లా భీంగల్‌లో పోలీసు స్టేషనులో రైతులను నిర్బంధించుటను గూర్చి.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర లోవోల్టేజీ సమస్యవల్ల రైతులకు నిరాఘాటంగా 17 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని ముఖ్య మంత్రిగారూ, ప్రభుత్వమూ ఇచ్చిన వాగ్దానం అమలు పరచడంలో వారు ఘోరంగా విఫలం చెందినందువల్ల, రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో తీవ్రమైన కలవర పాటుకు గురైన రైతాంగం అనేకచోట్ల ఆందోళనలు చేస్తున్న విషయం తమకు తెలియంది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- తొందరగా ముగించండి ఒక 5 నిమిషాలలో మీరు ముగించాలి. సభ్యులు చాలా మంది మాట్లాడేవారున్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- ఇది రైతాంగానికి చెందిన సమస్య. స్పీకరుగారు దయతలచి ఇస్తే, మీరు ఇట్లాచేస్తే ఎట్లా? ఈ సభలో చాలా మంది, నూటికి 90 మంది

(2) సిద్దిపేటలో రైతులపై పోలీసు కాల్పులను (గురించి), నిజామాబాద్ జిల్లా, భీంగల్ పోలీసు స్టేషనులో రైతులను నిర్బంధించుటను గురించి

సభ్యులు రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే ఉన్నారు. దీనికి న్యాయం జరగాలి. తొందర చేయవద్దని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో, లో ఓల్టేజ్ వల్ల పంటలు ఎండిపోతూ, అనునిత్యం పంచలాగి ట్రాన్స్‌ఫార్మర్లు, రైతాంగం యొక్క మోటార్లు కాలిపోవడం, తాము వేసిన పంటలు తమ కళ్లముందే ఎండిపోతున్న నేపధ్యంలో కలవరపాటు చెందిన రైతాంగం అనేక చోట్ల ఈ రాష్ట్రంలో ఆందోళనలూ, రాస్తారోకోలూ చేస్తున్న విషయం మనకు అందరికీ తెలుసు అందులో భాగంగా ఈ నెల 12 వ తేదీన సిద్దిపేటలో ఆందోళన చేపట్టిన రైతాంగం మీద పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తించారు. చాలా దారుణంగా పందలాది మందిని లాఠీలతో కొట్టడం మాత్రమే కాకుండా, చివరకు కాల్పులకు కూడా దారి తీసింది. హోం మంత్రిగారు ఇచ్చిన వివరణలో వారు పవర్ మినిష్టర్‌గారి రోల్ కూడా ప్లేచేసి రిప్లయి ఇచ్చినారు, వారు చాలా కష్టపడ్డారు, అందుకు వారికి చాలా ధన్యవాదాలు. వారు ఇచ్చిన నివేదికలోనే చాలా స్పష్టంగా అక్కడ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో, లో ఓల్టేజ్ ఎలా ఉందో అనేది వివరణాత్మకంగా వారు చెప్పారు. వారు ఇచ్చిన వివరణలో పవర్ మినిష్టర్ గారు చెప్పవలసింది కూడా వారే చెప్పారు. వారు ఇచ్చిన వివరణలో చాలా స్పష్టంగా ఉంది. 7వ తేదీన విద్యుత్ సరఫరా నిలిచిపోయి, తిరిగి 12వ తేదీన పునరుద్ధరించబడింది అనే మాట మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా ఉంది అంటే, 5 రోజులపాటు కరెంటు సరఫరా లేకపోతే పంటలు ఎలా ఉంటాయి, ఆ పరిస్థితి ఏ విధంగా ఉంటుందనేది మనం అందరం ఊహించలేనటువంటి పరిస్థితి. పంటలు ఎండిపోతూ ఉంట్టే, దానిని పునరుద్ధరించమని చెప్పి, వారు ముందు సిద్దిపేటకు వచ్చారని చెప్పి మంత్రిగారు చెబుతున్నారు కాని, వారు సిద్దిపేటకు రాలేదు. విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యే రామ్‌పూర్ సబ్ స్టేషన్‌కు రావడం జరిగింది. అక్కడ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వారు పడిగాపుల పడినా కూడా వారికి సరియైన సమాధానం చెప్పేవ్యక్తి ఎవరూ లేకపోవడంవల్లవారు ట్రాక్టర్లమీదా, లారీలలోనూ సిద్దిపేటకు రావడం జరిగింది. అక్కడ బోర్డు అధికారులు ప్రవర్తించిన విధానం, వారికి సంతృప్తికరంగా లేక, వారు సరియైన సమాధానం చెప్పకుండా ఈ రోజు సెకండ్ సాటర్‌డే కాబట్టి కార్యాలయం మూసివేస్తున్నామని చెప్పి, రైతాంగానికి వ్యతిరేక భావంలో అధికారులు మాట్లాడడం వల్ల అక్కడ చెలరేగిన ఘర్షణలో కొంత నష్టం జరిగిన మాట వాస్తవమే, నేను ఒప్పుకుంటున్నాను, కాదని అనడంలేదు. పోలీసు ఉన్నతాధికారులు, శ్రీమతి రేంజి డి.ఐ.జి. దినేష్‌రెడ్డిగారు కూడా విజిట్ చేసి, పరిస్థితిని సమీక్షించారు. కొంత నష్టం జరిగిన మాట వాస్తవమే జరిగిన దానిమీద నేను స్థానిక అధికారులను రిక్వస్టు చేయడం జరిగింది. స్థానిక ఎస్.పి. గారిని ప్రత్యేకంగా కోరాను. రైతాంగం అంటే నేర ప్రవృత్తి కలిగిన వారు కాదు. వీరికి క్రిమినల్ హిస్టరీ లేదు. వారు క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన వారు కాదు; వారు క్రిమినల్స్ కాదు. వారు ఈ రోజు ఇక్కడకు వచ్చి ఈ రకంగా పరిస్థితి వచ్చింది అంటే, అందుకు దారితీసిన పరిస్థితులకు ప్రధానమైన ముద్దాయి ఎవరినైనా శిక్షించవలసి

ఉంటే, దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్నే శిక్షించండి, రైతాంగం మీద లీనియన్స్‌వ్యూతీసుకోండి. ఇంత దారుణంగా కేసులు పెట్టకండి, మీ స్థాయిలో బెయిల్ ఇచ్చే కేసులు పెట్టండని పోలీసు ఉన్నతాధికారులను నేను రిక్వస్ట్ చేయడం జరిగింది. కాని అవి అన్నీ పెడచెవిని పెట్టి ఈరోజు, నాకు లా తెలియదు, ఆ సెక్షన్స్ అవీ కూడా తెలియవు, సెక్షన్స్ 149, 147, 332, 307, 435, 452 ప్రకారం అమాయక రైతాంగం మీద కేసులు పెట్టారు. ఇన్ని కేసులా భయంకరమైన నేరుస్థులు ఎంతో మంది వారు తప్పించుకు తిరుగుతుంటే, వారిని అడిగే దిక్కు లేదు ఈ రాష్ట్రంలో. కాని రైతులు-వారి పంటలు ఎండిపోయి, కడుపు మండిపోయి గవర్నమెంటుకు తెలియజేసుకోవ డానికి వచ్చి, అక్కడ ఏదో దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగితే, దానిని లీనియన్స్‌గా తీసుకోవలసిన ప్రభుత్వం ఇన్ని కేసులు పెట్టడం సమంజసమైన విషయం కాదు. దీనిని అందరూ ఖండించవలసిందే. అక్కడ మా జిల్లా కలెక్టరుగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు

("జిల్లా కలెక్టరుగారు ఈ సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ. సబ్‌స్టేషనుపై జరిగిన దాడికి పూర్తి తప్పు రైతులదే అనలేమని, పరిస్థితుల ప్రభావం కూడా అందుకు కొంత కారణమని" చెప్పారు.)

ఇది చాలా స్పష్టంగా ఉన్న అవగాహన అంత చెప్పినా కూడా పోలీసులు అటెంటివ్ మర్డర్ కేసులు పెట్టడం చాలా దారుణమైన విషయం. మరి పెద్దలు మన హోంమంత్రిగారు అయిన ధర్మారావుగారు కూడా రైతు కుటుంబం నుంచి వచ్చారు. రైతులకు ఉన్న ఇబ్బందులు, పంటలు పోయిన తరువాత వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, ఎంత ఆవేదన వారికి కలుగుతుందో అర్థం చేసుకోగలరని నేను భావిస్తున్నాను. వారి మీద కేసులు పెట్టడం మంచిది కాదు. వాటిని ఎత్తివేయాలని మేము సీరియస్‌గా డిమాండు చేస్తున్నాము. వాటిని పరిశీలించి దయచేసి హోం మంత్రిగారు ముందుకు రావాలని కోరుతున్నాను. ప్రభుత్వం ప్రతిష్టకు పోకూడదని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఇంక రెండో విషయం, భీమ్‌గల్ పోలీసు స్టేషను గురించి కూడా మంత్రిగారు ఇచ్చిన వివరణలో నిజం లేదు. అధికారులు మీకు తప్పుడు సమాచారం ఇచ్చారు. అక్కడ అన్ని పత్రికలలో వచ్చింది. అక్కడ కూడా రైతులను దారుణంగా బట్టలు విప్పి కొట్టడం ఎందుకు? బట్టలు విప్పి పోలీసుస్టేషనులో 12 గంటలపాటు కొట్టారని అన్ని పత్రికలలో వచ్చింది. కొన్ని పత్రికలలో ఫోటోలు కూడా వచ్చాయి. రైతాంగం మీద పోలీసులు పోకుండా ఉండాలని మనవిచేస్తున్నాను. పరిస్థితులు ఎలా ఉన్నాయంటే, చిత్తూరుజిల్లాలో గుచ్చినాయుడుకండిగా అనే సబ్ స్టేషన్ దగ్గర వెంకటసుబ్బయ్య నాయుడు అనే రైతు తన పంటలు ఎండిపోతే, అక్కడ ఆత్మహత్యకు తలపడ్డారు. పోలీసులు కలగజేసుకొని ఆత్మహత్య నేరం అని దానిక్రింద అతన్ని అరెస్టుచేసి, ఆ విధంగా అతన్ని నిరోధించారు. ఈ విషయం హోంమంత్రిగారి దృష్టికి వచ్చిందోలేదో, పరిస్థితి అంతా వివరంగా ఉంది.

ప్రభుత్వంవారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు మా జిల్లా మెదక్‌ని సందర్శించినప్పుడు, రెండు సభలలో స్వయంగా చెప్పారు. రైతులకు నిరాటంకంగా 15 గంటలు విద్యుత్ సరఫరా కల్పిస్తామన్నారు ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారని నమ్మి, రైతాంగం కరువు ఉన్నప్పటికీ పంటలు వేసుకోవచ్చని కానో, కూనో బావులలో నీరు ఉంటే వరి పొలాలు వేసుకున్నారు. కానీ ప్రభుత్వంవారు రైతులకు ఇబ్బంది ఉంటుంది, జాగ్రత్తగా ఉండమని చెప్పి ఉంటే రైతాంగం ఆరుతడి పంటలు వేసుకునేవారు. లో వోల్టేజ్ పరిస్థితి దృష్ట్యా ఇంత దారుణం జరిగింది. ఈనాడు ప్రభుత్వానికి బాధ్యత ఇమిడి ఉంది దానిని అర్థం చేసుకొని రైతాంగంమీద కేసులు ఎత్తివేయాలని కోరుతున్నాను. దానిని డిమాండ్ చేస్తున్నాను. రైతాంగం మీద కేసులు పెట్టడం సమంజసం కాదు. కొన్ని పత్రికలలో ఈ విషయం వచ్చింది పరిస్థితి ఏ విధంగా ఉందో అనే విషయంకొరకు తమకు ఇవి పంపిస్తున్నాను మాజిల్లాలో ఏదో ఒక మండలంలో, ఏదో ఒక తాలుకాలో, ఏదో ఒక ప్రాంతంలో ఈ నిరసనదీక్షలు జరగని రోజు లేనే లేదు. కొంత మంది శాసనసభ్యుల దిష్టిబొమ్మలు తగులబెట్టారు. పెద్దలు మా రామాయంపేట ఎం.ఎల్.ఏ విఠల్‌రెడ్డి, నరసాపూర్ ఎం ఎల్ ఏ విఠల్‌రెడ్డి, దొమ్మాట ఎం.ఎల్.ఏ. ముత్యంరెడ్డి దిష్టిబొమ్మలను తగులపెట్టారు. ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులు ఈనాడు గ్రామాలలో, మా జిల్లాలలో తిరిగే పరిస్థితి లేదు. చాలా దారుణంగా ఉంది. కాబట్టి అక్కడి కేసులన్నీ ఎత్తివేయాలని కోరుతున్నాము. పోలీసు కాల్పుల్లో రైతులకు ఏ మాత్రం గాయాలు తగల్లేదని చెప్పారు. 5 రౌండ్లు మాత్రమే కాల్చారు అన్నారు. అసలక్కడ 22 రౌండ్ల కాల్పులు జరిగాయి. నల్గురు రైతులకు గాయాలు తగిలాయి. ఇప్పుడు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న రామచంద్రారెడ్డి అనే రైతుకి చేతిమీద బులెట్ దూసుకుపోయింది నేనూ, అధికారులు, స్థానిక ఆర్ డి ఓ పోలీస్ స్టేషన్ కెళ్లి చూశాము. రైతాంగానికి బులెట్ దెబ్బలు తగిలాయి. ఇటువంటి పరిస్థితులు పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతూ ఈ ఆందోళన జరిగిన సందర్భంలో పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా కొంచెం సంయమనంతో వ్యవహరించాలని హోమ్ మినిస్టర్ ఆదేశాలు జారీ చేయాలి. పెట్టిన కేసులు ఎత్తివేయడానికి ముందుకు రావాలి. దీనికి స్పష్టమైన హామీ సభలో ఇవ్వాలని కోరుతూ దన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, సిద్దిపేట కాల్పుల్లో జరిగిన విషయం తెలుసుకొని నేను అక్కడకు వెళ్లాను. మంత్రిగారు ఇచ్చిన వివరణలో చెప్పినట్లు 7వ తేదీ నుండి 12వ తేదీ వరకూ రాలేదు. అక్కడ బ్రేకర్ కాలిపోయింది ఈ విషయం అంగీకరించారు. మేము అక్కడకు వెళ్లినప్పుడు చెప్పిన విషయం ఏమంటే, 132 కె.వి. సబ్‌స్టేషన్ ఉంది. ఇతర చోట్ల కరెంట్ ఫీడర్ కాలిపోయినా, ఏది కాలిపోయినా రైతులకు చెప్పేవారు వరుసగా 5 రోజులపాటు కరెంటు లేకపోతే, అసలు రైతులకు కరెంటు ఎప్పుడు పోతుంది, ఎప్పుడు వస్తుంది అని చెప్పే దిక్కులేదు. మామూలుగా 13 గంటలు ఇచ్చేచోట్ల కరపత్రాలు ఇచ్చి ఉదయం ఇన్ని గంటలనుండి ఇంత వరకూ, సాయంత్రం ఇన్ని గంటలు

నుండి ఇన్ని గంటలవరకూ అని చెప్పేవారు దిక్కు లేదు. అక్కడ 200 అడుగుల నుండి 250 అడుగల లోతువరకూ నీరు ఉంటుంది. స్ప్రింగ్స్ మలమల మాడిపోవడం కాకుండా పశువులకు కూడా నీళ్లు తోడాలంటే దిక్కు లేదు. వరుసగా 3 సంవత్సరాలు కరువు వచ్చిన ప్రాంతం కరెంటు ఉంటునేతప్ప పశువులకు, మనుషులకు నీళ్లు కల్పించే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిలో ఏ రైతుకు ఆ రైతు అడుగుదామని రోజూ రావడం రోజూ పోవడమే. సరిగ్గా ఆ నాటి సందర్భంలో వరుసగా రైతులు వచ్చారు. మొదట కొంత సర్ది చెప్పారు. పోలీసులూ సర్ది చెప్పారు, అధికారులూ సర్ది చెప్పారు కానీ సాయంత్రం వచ్చినవారికి మాత్రం పొద్దాకా వచ్చేవారికి ఏమీ చెప్పాము అన్నారు. ఆ రోజు సెకెండ్ సాటర్‌డే కాబట్టి ఆఫీసు మూసుకుంటున్నామని బాధ్యతారహితంగా సమాధానం చెప్పిన తర్వాత మాటామాటా పెరిగి రైతుల మధ్య తగాదాజరిగింది. తరువాత ఈ సందర్భంగా రెచ్చిపోయిన రైతులు వారొకటి, వీరొకటి అని గలాబా జరిగింది. ఆఫీస్ ఫర్నిచర్ ధ్వంసం కాలేదుగానీ టెలిఫోన్ ప్లగ్, సాకెట్ పీకివేశారు. కొన్ని కాగితాలు తగలబెట్టిన మాట నిజం. తరువాత పోలీసులు వచ్చి ముందు లాఠీఛార్జి చేసిన మాటా నిజం. తరువాత రెచ్చిపోయిన జనం రాళ్ళువిసిరిన మాటా నిజం. 21 రౌండ్లు కాల్పులు జరిగాయి. పోలీసులు కొంచెం జాగ్రత్తగా 21 రౌండ్లు కాల్పులు జరిపితే పరిమితంగానే దెబ్బలు తగిలాయని అంటే, అసలు కొంచెం జాగ్రత్తగా వ్యవహరించారు కానీ ఇంకా కొంచెం ఓపికతో వ్యవహరించినట్లయితే కాల్పుల వరకూ పోయేది కాదు. మేముహాస్పిటల్‌కి వెళ్ళి చూశాము. ఎంత మంది చేరారని, క్రింది అధికారులు లేరూ, రైతులు లేరు కేసులు పెడ్తారనే పేరుతో కొంత మంది వెళ్లారు. నలుగురికి తుపాకి గాయాలు తగిలాయి. కొంత మందికి రాళ్ల దెబ్బలు తగిలాయి. మొత్తం 21 మందిదాకా అక్కడ గాయపడ్డారు. మంత్రిగారు ఇచ్చిన వివరంలో ఎవరికీ గాయము తగల్లేదన్నారు. నేను స్వయంగా చూశాను. పోలీస్ స్టేషన్‌కి వెళ్లాను. సబ్ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణతో మాట్లాడాను. మొదట మేము సర్దిచెప్పాము. ఆ తరువాత వచ్చినవారు రెచ్చిపోయారు. తరువాత లాఠీఛార్జి చేశాము ఆ తరువాత కాల్పులు జరిగాయన వారన్నారు. కానీ ఎవరికీ తుపాకి దెబ్బ తగల్లేదనే మాట సరయింది కాదు. అసలు 200 అడుగుల లోతునుండి మంచినీరు తీసుకొని త్రాగడానికి వీలు లేని దశ, కనీసం కరపత్రాలు లేని దశ, ఇంతకన్నా అధ్వాన్న పరిస్థితి ఏమంటే, ఆర్.వై.బి. అనే మూడు వైర్లు ఉంటాయి. ఫస్ట్ ఫస్ట్, సెంకడ్ ఫేస్, తర్డ్ ఫేస్, వాటిని ఒకదానికి కలపబోయి, ఇంకొకటి కలిపితే రైతులు కళ్ళవెంట నీళ్ళు పెట్టుకుని ఆ విధంగా జరిగిందని చెప్పారు. అప్పుడు అక్కడ మోటార్స్ నడుస్తున్నా, నీళ్లు రావు, దానిని సరిచేయడం వారి బాధ్యతకానీ మీరే సరిచేసుకోండని బాధ్యతారహితంగా జవాబు చెబితే క్రింది అధికారులపై ఏ రకమయిన చర్యలు తీసుకుంటున్నారు. అక్కడ బ్రేకర్ ఉంది. కానీ బ్రేకర్‌ని ఉపయోగించడానికి కంట్రాక్టర్ పేరుతో బిగించలేదు. కంట్రాక్టర్ లేకపోతే పైరులు మాడిపోతూంటే మనుషులకు త్రాగడానికి నీరులేకుండా ఉన్నప్పుడు ప్రత్యేకించి కూలీలనుపెట్టించి చేస్తే దానికి ఎవరు అడ్డు వచ్చారు? అవినీతి అనేది పెద్ద ఎత్తున చోటుచేసుకుంటోంది. ఈ రైతులు వారిని అడిగితే నిర్లక్ష్యమయిన సమాధానం చెప్పడమేకాకుండా బాధ్యతారహితంగా వ్యవహరించడం, కరెంటు ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు పోతుందో చెప్పలేనిపరిస్థితి ఏర్పడినదృష్ట్యా కడుపు మండి రైతులు వచ్చి అడిగినా సరయిన సమాధానం చెప్పలేదు.

డిత్వడి అనే గ్రామానికి 20 కి.మీ. దూరంలో నేను ఆగాను. ఈ కాల్పులు జరిగిన రోజున అక్కడ ఒక వెయ్యి మంది పోగై రాస్తారోకో చేశారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వచ్చారు. జనానికి ఇబ్బంది కలుగుతుందివద్దని బ్రతిమాలారు. మాకు సమాధానం చెప్పేవారు దిక్కులేరు. మేము చేసేది ఈ రకంగాయినా ప్రభుత్వం దృష్టికి వస్తుంది వారంతా అన్నారు. అక్కడ కాల్పులు జరిగిన విషయం తెల్సిందా అని అతనికి ప్రశ్నిస్తే, ఆయన తెలియదన్నారు. దొమ్మాడ, నిగదొడ్డి, నంగునూరు, దౌలతాబాద్, కొండపాక మండలాలలో దాదాపు 50 గ్రామాలలో అధికారుల నిర్లక్ష్యంవల్ల, ఉదాహరణకి తిమ్మారెడ్డి పల్లి ఊళ్లో 14 మీటర్లు కాలిపోయింది. అంకెరెడ్డి పల్లిలో 15 మీటర్లు కాలిపోయింది. నెల రోజుల వరకూ కరెంటు రానీ గ్రామాలు ఉన్నాయి. అనేక ఉదహరణలు ఉన్నాయి, కావాలంటే ఇస్తాను. గ్రామాలకు వెళ్లి వచ్చాను. ప్రభుత్వానికి ముందుచూపులేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఈ తప్పుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. అసలు ఈ సంవత్సరం కరెంటు కోత లేదు, తర్వాత 18 గంటలు ఆ తరువాత 13 గంటలు కరెంటు అని చెప్పడం జరిగింది. ఎందుకని ఇలా చెప్పారు? భౌతిక పరిస్థితులవల్ల కరెంటు కోత ఏర్పడినా ఏమీ చేయలేరు. కానీ పరిస్థితిని అంచనావేసి ఐ.డి. క్రాప్ తీసుకోండి, మాగాణి వద్దుఅని చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదాలని అడుగుతున్నాను. అలా చెప్పకుండా ఉన్నందువల్లనే 3 సంవత్సరాల నుండి అక్కడ కరువు ఏర్పడి ఉంది.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- వారి మాగాణి తీసుకొంటే ఎకరానికి రెండున్నర వేల 12.10
రూపాయలు ఖర్చుపెట్టి వేసుకొంటే పైరు మల మల మాడిపోతూ ఉంటే రైతుల పరిస్థితి ఏ మ. రకంగా ఉంటుంది, అందుచేత మనవి చేసేది ఏమంటే ప్రభుత్వం ప్రత్యేకించి హోం డిపార్ట్‌మెంటు వారికి రిక్వెస్టు చేస్తున్నాను మీరు వారిపైన ఎన్ని సెక్షన్స్ పెట్టి నిందించారో ఆయన చదివి వినిపించారు నేను అది పున: చరణ చేయను, రైతులపై ఈ విధమైన కేసులు పెట్టడం అన్యాయం. ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరించి కరెంటు అధికారులపై చర్యలు తీసుకోవాలి. విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి ఇక్కడ అన్నారు నేను చెప్పిన ప్రతి ఒక్క మాట నిజం, ఎంత విధ్వంశం అయినదో కళ్లారా నేను చూశాను, అక్కడ ఎ.డి.తో మాట్లాడాను డి.ఇ.తో. మాట్లాడాను ఈయనను వారు దెబ్బలు కొట్టిన మాట నిజము పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్‌కి దెబ్బలు తగిలిన మాట నిజము, ఒక హోం గార్డ్ ముక్కుపై దెబ్బతగిలినది, రైతులకు తగల లేదన్నది నిజం కాదు, అసలు ఏ పరిస్థితులు కాల్పులకు దారి తీసాయో మీకందరకు తెలుసు, ప్రభుత్వం ఏమో ముందు చూపు లేకుండా దూరాలోచన లేకుండా దాని వైఖరి స్పష్ట పరచనందువల్ల పైర్లు మల మాడిపోతుంటే ఆ పరిస్థితులే దారితీశాయి. దానిని సానుభూతితో అర్థము చేసుకొని కేసులు ఎత్తి వేయాలని మనవి చేస్తున్నాను. వారి పైర్లు వాడిపోయాయి కాబట్టి వారికి నష్టపరిహారము ఇవ్వ వలసినదిగా మనవి చేస్తున్నాను. ఇందుకు బాధ్యులైన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి, దీనికి పాసిటివుగా హోం శాఖ మంత్రి విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి స్పందించాలని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(2) సిద్దిపేటలో రైతులపై పోలీసు కాల్పులను గూర్చి, నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో పోలీసు స్టేషనులో రైతులను నిర్బంధించుటను గూర్చి

శ్రీ సి హెచ్ విఠల్ రెడ్డి.– గౌరవ నీయులైన విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి ముఖ్య మంత్రి గారు రైతులకు ఎడ తెగకుండా, అంతరాయం కల్గకుండా 13 గంటలు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తామని శాసన సభలోనూ, ప్రజలకు బహిరంగ సభలలోనూ, ప్రకటించారు. దీనిని అమలు చేయల్సిన అవసరం విద్యుచ్ఛక్తి శాఖ అధికారులపై ఉంది వారు ధిక్కరిస్తున్నారా? లేదా? మరి వారు ధిక్కరిస్తూ ఉంటె వారికి వ్యతిరేకంగా మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు మీ యొక్క స్టేట్‌మెంటుకి విలువ ఉందా? లేదా? మీ స్టేటుమెంటు ప్రకారం రైతులు ఆందోళన చేసే హక్కు రైతులకు ఉంది, ఎందుకంటే మీరు ప్రేరేపించుతున్నారు, గౌరవ నీయులైన ముఖ్యమంత్రి గారు మన విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి రైతులను ప్రేరేపిస్తున్నారు. కాబట్టి రైతులపైన శిక్ష పడకూడదు వాస్తవంగా ఎవరు బాధ్యత వహిస్తారో వారికే శిక్ష పడాలనేది నా అభిప్రాయం ఎందుకంటే జిల్లా ఒక సిద్ధిపేటే కాదు, రాష్ట్ర మంతటిలో మరి ఎక్కడ 13 గంటలు కరెంటు ఇస్తున్నారో మంత్రిగారు చెప్పగల్గుతారా? చెప్పగల్గలేరు కనీసం వారి నియోజక వర్గంలో గాని ఇస్తున్నారా? ఒక కమిటీ వేయండి పోయి పరిశీలన చేద్దాం కాబట్టి ఎక్కడ ప్రస్తుతం లేదు మీకు సాధ్యం కాదు, ఎందుకంటె 4,200 మేగావాట్లు తక్కువ ఉంది, మీరు ఎట్లా ఇస్తారు ఏ విధంగా చెపుతారు ఎందుకు రైతులను మోసము చేస్తారు దృష్టిపెట్టాల్సి ఈ డిమాండ్ వచ్చి ఉంటే ఎండకట్టే పాడిన దురదృష్టం రావడం లేదు నేను మీకు [illegible] చెప్పవలసుకొన్నాను, సుమారు జిల్లాలో 60, 70 వేల ఎకరాలు [illegible] ఉంటే [illegible] ధ్వంసం అయినాయి రైతులు నికృష్టపు జీవితాలు గడపవలసిన [illegible] ఏర్పడింది రైతులు అనివార్య పరిస్థితులలో ఆందోళన దిగవలసి వస్తోంది మీరు [illegible] రైతులు [illegible] విధమైన తప్పులేదు రైతులకు సర్వ అధికారాలు ఉన్నాయి, [illegible] నేను [illegible] సిద్ధిపేట అంతా నరాక్షస వైఖరి అవలంభించారు, మీరు [illegible] 1994 న [illegible]పూర్ స్టేషన్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా [illegible] ఉంది [illegible] నిర్బంధించడానికి [illegible] చేయలేదు అట పోయిన 7 [illegible] స్టేషన్ కి క్రియర్ వేయడానికి కనెక్షన్ చేశారు అది [illegible] రెండూ పోయినాయి ఏమి పరిస్థితి [illegible], ఎవరిది తప్పండి, [illegible] ఏమి [illegible] ఏమి చేస్తున్నారు? [illegible] ఏమి [illegible] ఏమి [illegible] కాబట్టి నేను చెప్పేదేమంటే నిర్లక్ష్యం [illegible] రైతులు 12 [illegible]నాడు [illegible] ఆ ప్రాంతం అంతా [illegible]కారం [illegible]పోయింది, [illegible] [illegible]పోతున్నాయి రైతులను ఏమి [illegible] లేదే, [illegible] అధికారం లేదే ప్రజలు [illegible] ఉండదు అయినా వారు వెళ్ళి [illegible] సమాధానం చెప్పాలి రైతుల [illegible] అట [illegible] సమాధానం ఇస్తే మరి ఏమి [illegible] నేను [illegible]

ఇప్పుడు మంత్రిగారి దగ్గరకు పోయి నేను ఏమైనా ప్రశ్న వేసిన ఆందోళన చెందుతూ ఉంటే ఆయన సమాధానం ఓపికతో చెపితే నేను కన్విన్స్ ఔతాను, ఇద్దరం కన్విన్స్ అవుతాము అట్లా కాకుండా నీమాట వినను నేను చేసే పని చేస్తానంటే నాకు ఉద్రేకం రాదా అండీ, మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఉండీ ఎక్కువ సమయం నేను మాట్లాడుతూ ఉండి మీరు కూర్చోమంటే నేను కూర్చోకపోతే మీకు ఉద్రేకం రాదా అండీ. మీరు అర్థము చేసుకోవాల్సిన అవసరం ఉంది, కాబట్టి నేను డిపార్టుమెంటు యొక్క అధికారుల యొక్క అమర్యాద వల్లనే ఉద్రేకాలకు దారి తీసాయి, రైతులు ఉద్రేక పడవలసి వచ్చింది. అందుకని నేను మీతో మనవి చేస్తున్నాను ఒక ట్రాన్స్‌ఫారం కాలిపోతే రైతులకు బాధ ఉంటుంది. ఆ కాలిపోయిన ట్రాన్స్‌ఫారంని దింపడానికి అక్కడ ఎ.ఇ. గార్కి లంచాలు ఇవ్వాలి అది కాలిపోయి ఎనిమిది రోజులైనా దింపరా? డబ్బులు ఇవ్వాలా? వారు తీసుకువెళ్ళి రిపేర్ చేయడానికి, వైండింగ్ చేయడానికి డబ్బులు ఇవ్వాలా, మళ్ళీ దానిని తీసుకువెళ్ళి ఇన్‌స్టాల్ చేయాలంటే కూడా డబ్బులు ఇవ్వాలా, ఏమిటండి, అన్ని విషయాల బాధకు గురౌతుంటే మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారండీ. మన రాష్ట్రంలో ఈ కాలిపోయిన ట్రాన్స్‌ఫారం గురించి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

పంటలు ధ్వంసం అయిపోతున్నాయి, కనీసం మంత్రిగారు ఒక టూర్ అయినా చేసినప్పుడు అక్కడి పరిస్థితులు మీకు స్పష్టముగా అర్థమయ్యేవి. రైతులను తమరే ప్రేరేపించింది, కాబట్టి అసలు మీరు తిరగరు, రైతుల సమస్యలు తెలుసుకోరు. అసలు ప్రయత్నం కూడా చేయరు. మా ఎం.ఎల్.ఏ. లు వెళితే విఠల్ రెడ్డి గారు అడిగినా నేను పోయి అడిగినా మిగతా సభ్యులంతా పోయి అడిగినా వారు (రైతులు) అడిగే ప్రశ్న ఒకటే గవర్నమెంటు 13 గంటలు కరెంటు ఇస్తుంది అంటున్నారు మీరు (ఎం.ఎల్.ఎ) లు ఏమి చేస్తున్నారు ఎందుకు మీరు ఇప్పించరు. అలా వారు విఠల్‌రెడ్డి దిష్టి బొమ్మ తగుల 12·20
బెట్టారు మన శ్రీమతి గీతారెడ్డి గార్ దిష్టిబొమ్మ కూడా తూఫ్రాన్ లో తగులబెట్టడానికి మ.
ప్రయత్నం చేశారు. ఇప్పుడు తగలబెట్టండి. తరువాత చూద్దాం అన్నారు. ఎం.ఎల్.ఏల దృష్టిబొమ్మలు తగలబెడుతున్నారు. నా మనవి ఏమంటే ఇప్పుడు సగం పంట అయిపోయింది. ఇంకా సగం వుంది. కనీసం ఆ సగాన్నయినా కాపాడే పరిస్థితిని కల్పించి రైతులు సర్వనాశనం కాకుండా చూడండి. అలాకాపాడాలంటే సబ్‌స్టేషన్స్, 3 వున్న చోట్ల 5, 5 వున్న చోట 8 పెట్టండి. విరివిగా ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లై చేయండి. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రిపేరు చేయించండి. రైతులను కాపాడండి. అంతే గానీ వారిని అణచడానికి ప్రయత్నించవద్దు. హోం మినిస్టరు గారు అన్నీ తెలిసిన వారు. ఆయన రైతుగా వుండి ఈ స్థితికి వచ్చారు. మరి రైతుల పట్ల సానుభూతి చూపాలి. అక్కడ సెక్షన్స్ పెడితే *** అయినారు. అయితే యిక్కడ 307 సెక్షను పెట్టడం జరిగింది. హత్యా ప్రయత్నం చేసినా, హత్యచేసినా 307 వ సెక్షను పెడతారు. అలాంటిది *** చేశారండీ, *** అప్పుడు 307 సెక్షను పెట్టారు.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఏమైనా వుంటే డెప్యూటీ స్పీకర్ చెపుతారు. మీరు చెప్పండి రైతులు పారిపోయిన వారిపైన, 307 సెక్షను పెట్టారు, ఫైరింగు చేశారు. లాఠీ చార్జ్‌చేశారు. మీరిన్ని చేసినా వారిదగ్గర ఆయుధాలు లేవు, మీరు లాఠీచార్జ్‌చేసినా, ఫైరింగ్ చేసినా, ఎదుర్కొనేందుకు చాతకాక వారు పారిపోతుంటే రైతులపై మీరు 307 పెడతారా? రైతు ఉద్యమాన్ని అణచాలని, నిరంకుశత్వాన్ని చూపెతున్నట్లుగా స్పష్టం అవుతోంది. కోర్టులు, న్యాయసంస్థలు వున్నాయి. పారిపోతున్నవారిని పట్టుకుని జైల్లో పెడుతున్నారు. దెబ్బలు తగిలిన వారిని వెంబడించి, అరెస్టు చేసి జైల్లో పెడుతున్నారు. ఇది న్యాయమా? విద్యుచ్ఛక్తి లేక, పంటలు పండక నీటి సరఫరాకోసం రైతు ఉద్యమం నడుపుతువుంటే వారిని అణచడానికి వారిపై కేసులు బుక్ చేస్తున్నారు. అలాంటివన్నీ గమనించి రైతులకు తగు సదుపాయాలు కలిగిస్తూ, ఆదేశాలను యివ్వాలనీ, వారిపై పెట్టిన కేసులను విరమించుకునేలా చేసి వారిని రక్షించాలనీ, రైతులకు అవసరమయ్యే విద్యుత్తును సరఫరాచేయాలనీ కోరుతూ విద్యుచ్ఛక్తి మినిష్టరుగారూ, హోం మినిష్టరుగారూ ఈ విషయంలో తగుచర్యలు వెంటనే చేపడతారన్న సంపూర్ణ విశ్వాసంతో నేను ముగిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పారిపోయారు అని వుంటే బాగుండేది. ఆమాటలు రికార్డులో నుంచి తొలగిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సి. ముత్యం రెడ్డి:– మాకు 304 మాట్లాడే హక్కులేదా? దాని క్రింద 4.3.1994 నాడు జరిగిన సంఘటన దృష్ట్యా నా ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ విషయమై గౌరవనీయ హోంమంత్రిగారు ఆలపాటి ధర్మారావు ఆలోచించి సమస్య పరిష్కారం చేసి, రైతులపట్ల సానుభూతితో వ్యవహరించి, వారిని రక్షించాలని కోరుతున్నాను. కరెంటు విషయంలో వరంగల్‌లో పంటలకు సరఫరా చేయడంలో విఫలం అయినా, విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు 13 గంటలు రైతులకు కరెంటు యివ్వడానికి నిర్విరామంగా కృషిచేశారన్నారు కానీ వీరికి 4, 5 గంటలకన్నా ఎక్కువ కరెంటు సరఫరా కాక రైతులు చాలాయిబ్బందులు పడుతున్నారు. కల్లబొల్లి మాటలు చెప్పడం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు, ఒక్కటి కూడా యివ్వడంలేదు. రైతులు వచ్చి తమ బాధ చెప్పుకుంటే దొమ్మాట, సిద్ధిపేట రైతులు అడిగితే అక్కడ డి.ఇ.బ్రేకర్స్ లో ఓల్టేజీ మూలంగా కాలిపోయాయని చెప్పారు. అయితే పంటలు పాడైనాయన్న బాధతో వున్న రైతులు, అక్కడి డి.యి మీద చేయిచేసుకోవడం తప్పే అయినా ఇలా వారిపై 307 సెక్షను విధించారు. 6 ట్రాన్స్‌ఫార్మర్స్, 220 సబ్‌స్టేషన్స్ వున్నాయి. ఇక్కడ రైతుల పరిస్థితులను గమనించి వారి బాధనర్థం చేసుకుని మినిష్టరుగారు రైతులకు కరెంటు, విద్యుచ్ఛక్తి యిచ్చి పంటలను కాపాడే

ప్రయత్నం చేయాలి. మా డివిజన్‌లో అనాధరైజ్డ్ కనక్షన్సుకు 3 కోట్ల రూపాయలు 12.30
వసూలు చేశారు. ఒక్కొక భావికి 7 వేల రూపాయలు వసూలు చేశారు. 40 వేలరూపాయలు మ.
పెట్టుబడి పెట్టుకొన్నారు. ప్రభుత్వం ఏమి చేసింది రైతుకు మా ప్రభుత్వం, కోట్ల ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పి ఏమి చేసినారు. పొలాల్లో పంటలుపెట్టి పండించడానికి పెట్టుబడి పెట్టి 75 శాతం సర్వనాశనమైన పొలాలు ఎండిపోతున్నాయి. రైతు వేదన వినేది ఎవరు? 3 హెచ్‌పిని 5 హెచ్‌పిలుగా మార్చి 7 వేల రూపాయలు కలక్షన్‌చేసి 40 వేల రూపాయలు పెట్టి బోరు వేసికొని త్రాగేందుకు నీరు లేదు వాళ్ల భార్యాబిడ్డలను కాపాడుకోవాలంటే ఎట్లా బ్రతకాలి? పశువులు ఎట్లా బ్రతకాలి? కరెంటు అడిగితే రైతులను కాల్చివేస్తారు. రోలింగు ట్రాన్సుఫారములు 7, 10 రోజులకు తయారు కావు అనే ఉద్దేశ్యంతో రైతులకు కరెంటు లేకుండా వాళ్ల దగ్గర డబ్బు కట్టించుకొంటున్నారు. నానియోజక వర్గంలో 1992–93, 1993–94 1100, 1200 కనక్షన్‌లు ఇచ్చినారు. ఒక్క అగ్రికల్చర్ కనక్షన్ కూడా ఇవ్వలేదు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటేనే కదా? 13 గంటలు కరెంటు ఇస్తామన్నారు. శ్రీ ఆలపాటి ధర్మారావుగారిని రైతుల మీద పూర్తిగా కేసులు ఎత్తివేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రమాకాంత్:– అధ్యక్షా! రైతుల మీద పోలీసు చర్య అమానుషం. ఎందుకంటే వాస్తవానికి హోంమంత్రిగారి జవాబు అక్కడ భీమ్‌గడ్ సబ్ స్టేషను కానియండి సిరికొండ సబ్ స్టేషన్ కానీయండి అరాచకం, కల్లోలం సృష్టించినటువంటి సందర్భంలో ఒక సబ్–ఇన్‌స్పెక్టరు అమానుషంగా ప్రవర్తించి రైతుల మీద 147, 427, 186 సెక్షన్‌ల క్రింద కేసులు పెట్టి వారిని నిర్బంధించడం జరిగింది. అక్కడ జరిగినటువంటి సంఘటన భీమ్‌గల్ రైతులకు కరెంటు సరఫరాలేని అటువంటి పరిస్థితులలో అక్కడ ఉన్నటువంటి రైతులకు వారికి ఉన్నటువంటి పంటలు సన్‌ఫ్లవర్ కానీయండి, వరి కానీయండి, కాపాడుకోడానికి సిరికొండ రైతులు సబ్–స్టేషన్‌కు రావడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి శ్రీ పరుసురామ్, ఎ.ఇ.ఇ. పైన ఉన్నటువంటి విద్యుత్‌ను ఆపివేయడం జరిగింది. ఆ ఎ.ఇ.ఇ. కూడా రైతుల వెంబడే భీమ్‌గల్ సబ్ స్టేషనుకు రావడం జరిగింది. భీమ్‌గల్ సబ్ స్టేషన్‌లో ఉన్నటువంటి లైన్‌మెన్‌ను అడిగినపుడు సిరికొండకు అక్కడ ప్రాంతానికి ఫీడను కట్ చేసి వీరికి కావలసిన లైను ఇవ్వడం జరిగింది. భీమ్‌గల్ పోలీసు స్టేషన్‌లో శ్రీ సత్యనారాయణ అనే సబ్ ఇన్‌స్పెక్టరు ఉన్నారు. ఆరోజు రాత్రి ఆయన ఇంట్లో పడుకొన్నారు. సిరికొండ ఏరియా రైతులు ఫేజ్ ఇవ్వడం భీమ్‌గల్ హెడ్‌క్వార్టరులో కరెంటు పోవడం జరిగింది. దాని నుంచి ఇంట్లో ఫ్యాను ఆగిపోవడం, నా నిద్రచెడిపోయిందనే కోపంతో పోలీసు స్టేషన్‌కు వచ్చి అక్కడ నుంచి సబ్ స్టేషన్‌కు ఫోను చేయడం జరిగింది. లైన్‌మెన్ మాట్లాడుతూ అయ్యా రైతులు ఇక్కడకు వచ్చి మమ్ముల్ను వారికి కరెంటు ఇవ్వమంటే వారికి కరెంటు ఇవ్వడం జరిగింది. మీకు ఆపివేయడం జరిగింది అన్నప్పుడు అక్కడ ఉన్న రైతులకు ఫోను ఇవ్వడం జరిగింది. సబ్–ఇన్‌స్పెక్టరు దురదృష్టకరంగా వారు వారికి మించినటువంటి ఆందోళనతో అక్కడ మాట్లాడడం రైతులను బెదిరించడం

జరిగింది. ఆ బెదిరింపులు కారణంగానే రైతుల మీద కోపంతో పోలీసు స్టేషన్ నుంచి సబ్ స్టేషన్‌కు వచ్చి అక్కడ ఉన్నటువంటి రైతులను నిర్బంధంగా తీసుకొని వెళ్లి వాళ్లను రాత్రి అంతా కూడా వారికి వాతలు వచ్చేటట్లు కొట్టడం జరిగింది. 12 గంటల పాటు వారిని నిర్బంధంలో ఉంచి వాతలు తేలేవరకు వారిని కొట్టి కసితీర్చుకొన్నాడు. సబ్ ఇన్స్పెక్టరు కొందరపాటు చర్య వల్ల వారిని నిర్బంధించి మూడు సెక్షన్ల క్రింద కేసులు పెట్టడం జరిగింది. ఆపోహోపోపో తెచ్చుకొని పంటలుకాపాడుకోవాలనే రైతులకు కరెంటు ఇక్కడ ప్రకటించిన విధంగా 13 గంటలు పాటు ఇవ్వకుండా 4 గంటలపాటు కూడా ఇవ్వకుండా దాని వలన రైతులు పంటలు కోల్పోతున్నారు. అప్పుడు తీసుకొచ్చిన వారు పంటని ఈ రోజు పొందలేని పరిస్థితులలో జిల్లాలో అంతా రైతులు తీవ్రత అనేది కనిపిస్తుంది. మంత్రిగారిని అడిగినా ఎం.ఎల్.ఎని అడిగిన ప్రయోజనం లేని విధంగా ఉంది. కామారెడ్డిలో శ్రీ శంకర్ గారిని అక్కడ ఇంటితో ఉన్నప్పుడు కూడా అక్కడ వీరాని నిర్బంధించి రైతులు గేరావు చేయడం జరిగింది. రైతులు తిరిగి ఎంత సబ్ స్టేషన్‌లో 15 రోజుల్లో అక్కడ బ్రేక్‌డౌన్ చెడిపోయినా బ్రేక్ చేయకుండా విద్యుత్ సరఫరా చేయలేని పరిస్థితులలో విద్యుత్ బోర్డు ఉంది. ఈ చర్యలు పర్యవసానంగా ఘెరావులు జరుగుతున్నాయి. 20 వతేదీన ప్లానింగు బోర్డు మీటింగు అని సర్క్యులర్ కూడా ఇష్యూచేసినారు. రైతులు అక్కడికి వచ్చే మంత్రులను, ఎం.ఎల్.ఎ.లను అధికారులను గేరావు చేస్తారని వాయిదా వేసుకొన్నారు. రైతుల మీద బనాయించిన కేసులు ఉపసంహరించుకోవాలి. 13 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా! 304 నోటీసు మీద గౌరవనీయులైన 5 గురు సభ్యులు మాట్లాడినారు. శ్రీ కె. చంద్రశేఖరరావు, శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, శ్రీ సి. ముత్యరెడ్డి, శ్రీ కె. రమాకాంత్. ఈ నోటీసు రెండు అంశాలను ఒకటిగా జతపరచడం కొంచెము ఇబ్బందిగానే ఉంది. తమరు ఎడ్మిట్ చేశారు కాబట్టి ఈ రెండు అంశాలకు సమాధానం తయారుచేశామని అనుకోండి.

Mainly Police lathicharge and Police Firing కు సంబంధించినది "To raise the matter regarding police firing on farmers at Siddipet on 12-3-1994 also to raise regarding illegal confinement of farmers at Bheemgal Police Station of Nizamabad district". కరెంటుకు సంబంధించినది కూడా ఇన్‌వాల్వ అయినది కాబట్టి ఆ సబ్జెక్టు కూడా సాధ్యమైనంత వరకు సమాధానం చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తాను.

Sir, The farmers, aggrieved over alleged withering of crops due to low voltage and irregular power supply had attacked the employees of APSEB besides setting fire to the

records and damaging the furniture of the Sub-station at Siddipet on March 12, 1994, leading to opening of fire by police in the air. None was injured in the police firing.

At Siddipet there is a 132 KV. Sub-station and being the last one to receive the power in this line after Ramagundam, Malyapalli, Sircilla and Husnabad of Karimnagar District, low voltage is experienced there now and then. From Siddipet 132 KV Sub-station power supply is extended to eleven 33 KV Sub-stations at Rampur, Duddeda, Dommata, Thukkapur, Mirdoddi, Doulathabad, Chittapur, Dubbak, Medipalli, Raghavapur and Peddakodem. On the night of 07.03.1994 there was a breakdown at Rampur Sub-station and hence the Rampur line was tagged on to Dommata 33 KV feeder. Due to this additional burden, the voltage on this line dropped further. On 11.03.1994 at about 6 PM the Dommata feeder also broke down and proper supply was restored only at 5 AM on 12.03.1994. Due to this the farmers of Doulatabad, Mirdoddi, Dubbak and Nagunur Mandals became agitated. Unauthorised tapping of power by the farmers to agricultural pump sets has further aggravated the problem in the area.

At about 10 AM on 12.03.1994, about 250 farmers belonging to Mirdoddi Mandal went to the Sub-station at Siddipet for questioning the officials of the Sub-station regarding the low voltage problem. The Sub-inspector of police I Town Police Station and the officials of APSEB who were on duty pacified the agitating farmers and sent them away. Around noon the police men in the picket left the sub-station for having lunch. But at about 1.15 PM about 500 farmers belonging to Nagunur, Dubbaka, Mirdoddi and Doulatabad Mandals led by Sarpanch of Katha Village of Nangunur Mandal went to the Sub-station by lorries and damaged the furniture, telephone instruments, etc., of the Sub-station. They also rushed to the office of Divisional Engineer and man handled Sri Laxma Reddy, the Divisional Engineer and also dragged him to the

Sub-station. Sri Mohd. Afzal Pasha, Assistant Engineer and Sudarshan, Accoutant also sustained injuries at the hands of agitators. Further the agitators set fire to some of the records including the ledgers, bills, etc., in the Divisional Engineer's Office.

The SDPO Siddipet and his staff who rushed to the Sub-station on learning the incident came under a heavy attack with stones by the irate farmers. The Police made cane cahrge to disperse the mob, but it had no effect and the mob continued to hurl stones at the police leading to injuries to one Sub-inspector, one Police Constable and two Home Guards. As the situation was going out of control and as the last resort Deputy Superintendent of Police, Siddipet ordered opening of fire into the air. After the police fired 5 rounds into the air, the mob started dispersing. The entire mob dispersed by about 2.45 PM. Nobody was injured in the police firing.

A case in Crime No: 28/94 under section 147, 148, 332, 337, 452 r/w. 149 IPC and Section 3 & 4 of Prevention of Damage to Public Property Act was registered at Siddipet I Town Police Station. On 13.03.1994 two of the main accused viz., Mahipal Reddy, Sarpanch, Katha Village of Nangunur Mandal and Rama Chandra Reddy of Katha Village were arrested and sent for remand. Both the persons sustained simple injuries during the lathi charge. The situation at Siddipet is peaceful. The Collector, Medak visited the place and ordered Magisterial Enquiry.

In the light of the above incident and keeping in view the protest programmes undertaken by farmers else where in the State, the Honourable Chief Minister has reviewed the

problem of low voltage and supply of power for agricultural operations and necessary instructions have been issued to the APSEB and other related Departments to attend to the problem on a war footing.

ASSAULT ON FARMERS AT BHEEMGAL, NIZAMABAD DISTRICT

At about 2300 hours on 12.03.1994 night farmers of Sirikonda Village numbering 12 leg by Lambadri went in a jeep to the electricity Sub-station at Sirikonda and demanded restoration of power supply. Sri K. Parasuram, A.E.E. who was on duty explained his inability to restore power supply as there was no supply of electricity from Bheemgal 132/33 KV. Later, the farmers proceeded in the same jeep to Bheemgal Sub-station, forcing the A.E.E. to accompany them. After entering the Sub-station at Bheemgal the farmers threatened the line man on duty and disconnected the power supply of Bheemgal and restored the power to Sirikonda. on learning the information Sub-Inspector of Police, Bheemgal Sri M. Satyanarayana rushed to the Sub-station where the farmer misbehaved with the Sub-inspector of police.

A case in Crime No: 10/94 under section 147, 427, 186 IPC of Bheemgal Police Station was registered and all the 12 persons were arrested and brought to the police station at about 0100 hours on 13.03.1994. They were released on bail at 1000 hours on 13.03.1994. As such it is not true to say that the farmers were illegally confined at Bheemgal Police Station of Nizamabad District. ఇద్దరిని అరెస్టుచేసి మెజిస్ట్రేట్ దగ్గర

2·40 మ·

హాజరు పెట్టారు. వారిద్దరిని బెయిలుమీద రిలీజు చేయడం జరిగింది. అధ్యక్షా, ఇప్పుడు ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ఒకప్రక్కన వర్షాలు లేకుండా ఉండటం, ఇంకొక ప్రక్కన ఎలక్ట్రిసిటీ సప్లయి బ్రేక్ డౌన్సు వస్తూ, రైతాంగానికి అవసరమైన మేరకు అందకపోవడం, అదే సమయంలో రైతులు ప్రభుత్వంయొక్క ఉద్దేశాన్ని కాని లేక ఆఫీసర్సుయొక్క చర్యలను కాని అపార్థం చేసుకొని వారికి నష్టం కలుగుతుందనే భావంతో ఆందోళనకు దిగడం, అది పోలీసు ఫైరింగుదాకా వెళ్లడం, పోలీసు లాఠీఛార్జివరకు

వెళ్ళడం చాలా చాలా దురదృష్టకరం. ఇది కావాలని కాని మంచిది అని కాని మేము అనుకోవడం లేదు. ఈ పరిస్థితిని చక్కబెట్టుకొనడానికి ముందు ఎలక్ట్రిసిటీ సప్లయి విషయంలో వీలైనంతవరకు వార్ ఫుటింగు మీద సకల ప్రయత్నాలు చేస్తూ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దీనికి ఎక్కడైనా ఆఫీసర్ల అలసత్వం కాని దురుద్దేశం కాని ఉండి సహకరించకపోతే ఆ ఆఫీసర్లను సరైన పద్ధతిలో మనం సెట్‌రైట్ చేసి వారి మీద చర్య తీసుకోవడమో లేకపోతే వారిని తప్పించి ఇంకొకరిని వేసుకోవడమో చేసుకోవాలి. ఈ ఉన్నటువంటి పరిస్థితులకు ఆందోళన కార్యక్రమంగా, ఆందోళన రూపంలో పోతే ఉన్న పరిస్థితికి మనం మరింత నష్టం చేసుకున్న వారం అవుతాము. పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించి ఈ ఇన్సిడెంటు జరిగిన తరువాత స్పెసిఫిక్‌గా ఇనస్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది ఎలక్ట్రిసిటీ - రైతులకు సంబంధించిన విషయాలలో They must act with utmost restraint and tact as far as possible - అని చెప్పి పోలీసులకు ఇనస్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. ఇక్కడ రిజిస్టరు చేసిన కేసుల గురించి శ్రీ విఠల్ రెడ్డిగారు చెప్పారు. ఆయన తెలుగుదేశం 7 సంవత్సరాలలో కరెక్టుగా నేర్చుకున్నాడు. 307 రైతుల మీద వేయడం బాధాకరమైన విషయమే. ఆ 307 తీసివేస్తాము. అది కాకుండా కేసులు చాలా లిబరల్‌గా డీల్ చేయించి రైతులకు సహాయ పడడానికి చూస్తాము. రైతులలో దురుద్దేశంతో వచ్చింది కాదు కాని ఆవేదన, ఆవేశం కట్టలు తెగింది. ఆవేదన, ఆవేశం కట్టలు తెగితే వారికీ నష్టమే, ప్రభుత్వానికీ నష్టమే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకూ నష్టమే. అది గమనించి పరిధులలో అట్టిపెట్టుకోవాలి ఇటువంటి సమయంలో. ఒకవైపున రాజకీయ నాయకులు, పార్టీలు, ఇంకొకవైపున రైతాంగం, ఇంకొక వైపున ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు - అందరూ కూడా పరస్పరం సహకరించి ఒకరికి ఒకరు సప్లిమెంటు చేసుకుంటూ ఉన్న పరిస్థితిని అధిగమించడానికి మాగ్జిమం ఎక్స్టెంటు ఉపయోగించుకొనడానికి ప్రయత్నం చేయాలి. దానికి తోడ్పడమని మేము మా పోలీసు ఆఫీసర్లకు ఇనస్ట్రక్షన్సు ఇస్తాము. ఆందోళనకు పురికొల్పవద్దని చెబుతాము. ప్రభుత్వం దగ్గర ఎలక్ట్రిసిటీ ఉండి దాచుకొనడం కాదు, అమ్ముకొనడం కాదు ఇది. ప్రభుత్వం ఆఫీసర్లను అలసత్వంతో వ్యవహరించమని చెప్పదు. మాకు చెడ్డ పేరు వస్తుందయ్యా, మీరు రాత్రింబవళ్ళు కష్టపడి మాగ్జిమం ఎక్స్టెంటు సప్లయి చేయండని అధికారులకు చెప్పడం జరుగుతున్నది. జనరేషను కూడా అలాగే చేయడం జరుగుతున్నది. టెక్నికల్ యాస్పెక్టుల - మధ్య మధ్య అనుకోకుండా బ్రేక్‌డౌన్సు వస్తూ ఉంటాయి. బ్రేక్ డౌన్సు వచ్చినప్పుడు ఏదో ఎవరిదో తప్పు అని అనుకుంటే ఎలాగ? అది మెకానికల్, టెక్నికల్ యాస్పెక్టు. అనివార్యమైనటువంటిది. మన చేతులలో ఉన్నటువంటిది కాదు. కొంచెము ఓర్పుతో, నేర్పుతో పరిష్కారం చేసుకోవాలి. శ్రీ విఠల్‌రెడ్డిగారు - మమ్మలను అయితే ఆందోళన చేయకపోతే ఏమి చేయమంటారని నిలదీస్తున్నాడు. శ్రీ విఠల్‌రెడ్డిగారికి మతం మీద నమ్మకం లేదు, ఖర్మ సిద్ధాంతం మీద నమ్మకం లేదు. కాని వైదిక సిద్ధాంతం - ఖర్మ సిద్ధాంతం మీద నమ్మకం ఉంది. గత 7 ఏళ్ళు చేసిన పాపం ఇప్పుడు

మనం అనుభవిస్తున్నాము. ఖర్మ సిద్ధాంతంలో పాపం యొక్క ఫలితం అనుభవించాలి. ఎప్పటిది అప్పుడు అనుభవానికి రాదు. నిదానంగా వస్తుంది ఖర్మ సిద్ధాంతం ప్రకారం. ఆ 7 ఏళ్ళ జనరేషను లేకపోవడంతో ఈ 4 సంవత్సరాల నుంచి ఎంత జనరేషను చేసినా కూడా సరిపోయినంత మేరకు అందించలేకపోతున్నాము.

(ఇంటరప్షన్స్)

సరిపోయేంత మేరకు అందించాలనే ఆసక్తితోనే ప్రభుత్వముంది. నాలుగు సంవత్సరాల 2.50
నుండి చాలా వరకు స్టెపప్ చేశాము. మొత్తం మీద పరస్పర అన్ని వర్గాల యొక్క సహ మ.
కారముతో దౌర్జన్యాలు, అరాచకాల కార్యక్రమాలకు అస్కారం లేకుండా, మా పోలీసు ఆఫీసర్లను కొట్టినా బాధపడడం లేదు. ఎలెక్ట్రిసిటీ ప్రాపర్టీ డామేజి చేసినా బాధపడడం లేదు ఎలెక్ట్రిసిటీ ఆఫీసర్లను కొట్టినా బాధపడడం లేదు. ఎందుకంటే రైతాంగము యొక్క ఆవేదన మాకు తెలుసు. ఇట్లాంటివి పునరావృత్తము కాకుండా రైతాంగము యొక్క బాధలను ఆందోళనను, ఆవేదనను అర్థము చేసుకొని, లిబరల్‌గా వ్యవహరిస్తున్నాము. మరల ఆందోళనకు దించితే, రైతులను మరింత నష్టపరచిన వారవుతారు. సమన్వయంతో పరస్పర సహకారం లభించేట్లుగా చూడవలసిందిగా గౌరవసభ్యులకు రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు చాలా ఓపికగా సమాధానము చెప్పారు. గత ఏడు సంవత్సరాల పాపం వారిది వుందని అంటే, మీది ఎంతని అనవలసి వస్తుంది. మీ ఉత్పత్తి ఏమిటని అంటున్నాను? మీరు అదనంగా ఒక కిలోవాట్ విద్యుచ్ఛక్తి కూడా ఉత్పత్తి చేయలేదు. 200 మెగావాట్స్ ఉత్పత్తి చేస్తే విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయింది. పాల్వంచలో 210 మెగావాట్స్, విద్యుచ్ఛక్తి నిలిచిపోతే మధ్య మధ్యలో సప్లయి చేస్తామని చెప్పారు. మీ ఫాల్ట్ ఎంత? కాల్పుల వల్ల రైతులు గాయ పడలేదని అనడం అవాస్తవము. మేము స్వయంగా వెళ్ళి చూచాము. అక్కడే బ్రేకర్ వుండి చెడిపోయింది. ఒక రోజు విద్యుచ్ఛక్తి పోయిందని అన్నారు. పైగా సి.ఇ. ఫోన్ చేసి, మాట్లాడారు. మీ దగ్గర బ్రేకర్ వున్నప్పుడు కంట్రాక్టర్ల కోసము చూడడం ఏమిటి. బాధ్యతారహితంగా వ్యవహరించినటువంటి విద్యుచ్ఛక్తి అధికారులపైన ఏమి చర్యలు తీసు కొన్నారు? 307 సెక్షన్ ఒకటి ఎత్తివేయడం కాదు. ఆ పరిస్థితులు ఎందుకు దారితీశాయో మీరు అక్కడ చూచి వుంటే, మీరూ అదే పరిస్థితిలో వుండేవారు. అక్కడ రైతులకు సమాధానము చెప్పేవారే లేరు. రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయవలెనని, మేము చెప్పిన లోపాలు ఏవయితే వున్నాయో, కరపత్రాలు వేసి ఇన్ని గంటల నుండి ఇన్ని గంటల వరకు కరెంటు ఇస్తామని కనీసము చెప్పే బాధ్యత లేదా? అక్కడ బ్రేకర్ వుండి కూడా కంట్రాక్టరు మీద మోజు ఏమి? పశువులకు, మనుషులకు త్రాగటానికి నీరులేక నాలుగు

రోజులలో రెండు గంటలు కూడా పని చేయలేదు. హోం మినిస్టరుగారు సానుభూతితో పరి శీలన చేసి, రైతాంగాము మీదున్న కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బాధ్యులైన అధికారులపైన మీరు చర్యలు తీసుకోవలెనని నష్టపరిహారము కట్టించాలని కోరుతున్నాను.

శ్రీ కె. గంగాధర్:- అధ్యక్షా ఇది జరగడానికి కారణము పవర్ సప్లయి సరిగ్గా లేక పోవడం, మా దగ్గర నిజామాబాదులో ఎస్.ఇ. స్వయంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. నిజామాబాదు యూనిట్‌కు ట్రబుల్ రావడానికి కారణం కరెంటు లేకపోవడం. ముఖ్య మంత్రిగారు 18 గంటలు, మంత్రిగారు 13 గంటలు ఇస్తామని అన్నారు. ఈ సభలో 304 క్రింద చర్చ జరిగింది. 13 గంటలు ఇస్తామన్న తరువాత, ఈ పరిస్థితి ఏర్పడింది. రైతులు ఆందోళన చేస్తే, వాళ్ళను పట్టుకొని, 307 సెక్షన్ పెట్టి, వాళ్ళను హింసించి నారు. కేసులన్నీ వాళ్ళపై వున్నవి ఉపసంహరించుకోవలెనని కోరుతున్నాను. భీమగల్లులో ఎస్.ఐ.ని. పిలిపించి అర్ధరాత్రి వాళ్ళను పట్టుకొని లాఠీచార్జి చేయించారు భీంగల్ ఎస్.ఐ.ని. సస్పెండ్ చేయాలి. నిజామాబాదు జిల్లాలో అందుకని లక్ష వ్యవసాయదారులకు కనెక్షన్స్ వుంటే దానికి 5 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ బదులు, 3,500 ట్రాన్స్‌ఫార్మర్స్ వున్నాయి. మిగతా వాటిని యుద్ధ ప్రాతిపదికపై చేయవలెనని కోరుతున్నాను. నారాయణ ఖేడ్ సభ్ స్టేషన్ 132 మూసి వేశారు. ఇంతవరకు చార్జి చేయలేదు. వెంటనే చార్జి చేయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- పెద్దలు ధర్మారావుగార్కి ముందే విజ్ఞప్తి చేశాను. ఈ రాష్ట్రములో ఒక కలం పోటుతో విజయవాడకు సంబంధించి 24 కేసులను రద్దు చేశాము. ప్రభుత్వము పట్టింపుకు పోకుండా వుండడం, రైతుల ఆందోళన తీవ్రతరం కాకపోవడం మంచిదే. ఎవరు కూడా అది కోరుకోరు. తీవ్రతరం కాకుండా, మీరు చేసిన సూచనను మేము కూడా పాటించి, హృదయపూర్వకంగా మా సహకారము ఇస్తామని మనవిచేస్తున్నాను రైతులకు కూడా చెబుతాము. పట్టింపుకు పోకుండా, ప్రభుత్వము -మొత్తం కేసులను ఎత్తివేయాలని, ఇందుకు హోం మినిష్టరుగారు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరు తున్నాను.

శ్రీ ఏ. ధర్మారావు:- 304 సెక్షన్ వుండదు. 307 సెక్షన్ వుండదు. మిగతా కేసులు కూడా కన్సిడర్ చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్సిడర్ చేస్తామని అన్నారు. The House is adjourned to meet again on Monday the 21st March at 8.30 a.m.

(The House then adjourned at 2.55 p.m.)